RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 21, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, శనివారం - 26 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

పహల్గామ్ లో సైనికులను ఎందుకు

## మోహరించలేదన్న విపక్షాలు...

కేంద్ర ప్రభుత్వ సమాధానం ఇదే!



2

పహల్గామ్ ఉగ్రదాడిపై కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం. రక్షణ, హోం మంత్రుల ఆధ్వర్యంలో భేటీ... దాడి జరిగిన బైసరన్‌లో భద్రత లేకపోవడంపై ప్రతిపక్షాల ప్రశ్నలు

## రేవంత్‌రెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట



2

- రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా
- నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని ఆయన పిటిషన్ దాఖలు

## ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత



2

- బెంగళూరులో తన నివాసంలో తుదిశ్వాస విడిచిన కస్తూరి రంగన్
- 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు

సావార్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు..

# సుప్రీంకోర్టు సీరియస్

- సావార్కర్ బ్రిటీషర్ల దగ్గర పెన్షన్ తీసుకున్నట్లు రాహుల్ ఆరోపించారు
- స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కార్‌పై రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది
- ఈ కేసులో జస్టిస్ దీపాంకర్ దత్తా, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ

చేసిన వ్యాఖ్యలను కోర్టు




న్యూఢిల్లీ : వినాయక్ దామోదర్ సావార్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఆయన చేసిన వ్యాఖ్యలను కోర్టు తప్పుపట్టింది. సావార్కర్ బ్రిటీషర్ల దగ్గర పెన్షన్ తీసుకున్నట్లు రాహుల్ ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధుడైన మిగతా.. 2లో

# భారత్ × పాకిస్థాన్...

## ఎవరి బలం ఎంత?

- పహల్గామ్ దాడితో భారత్, పాక్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి
- గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు
- ఆయుధ సంపత్తిలో పాక్ పై భారత్ దే పైచేయి




ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి నిలిచింది. 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను, వారి మూలాలను నిర్మూలించేందుకు భారత్ సైనిక చర్యకు దిగే అవకాశాలు కూడా ఉన్నాయి అనే వాదనలు వినిపిస్తున్నాయి.

మిగతా.. 2లో

కమ్ముకొస్తున్న యుద్ధ మేఘాలు...

# పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి...

- ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు ప్రణాళికలు
- ప్రధాని మోదీ మాటిచ్చారు..
- సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు
- అటారీ-వాఘా బోర్డర్ మూసివేత
- పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన, వెనక ఉండి సహకారం అందించిన అందర్నీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు



ఢిల్లీ: జమ్ము కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన తర్వాత భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఉగ్రదాడిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన, వెనక ఉండి సహకారం అందించిన అందర్నీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని.. ఉగ్రవాదులను మట్టిలో కలిపే సమయం ఆసన్నమైందని హెచ్చరికలు జారీ చేశారు.

ఈసారి అంతకుమించి..

దాయాది దేశం భారత్ పై దశాబ్దాలుగా యుద్ధకాండ కొనసాగిస్తూనే ఉంది. ఎన్నో ఏళ్ల నుంచి సరిహద్దుల గుండా అక్రమంగా చొరబడి కాల్పులకు పాల్పడుతూనే ఉన్నారు తీవ్రవాదులు. నిత్యం జమ్ముకాశ్మీర్ లో ఏదో ఒక అలజడి రేకెత్తుతూనే ఉంది. అయినా భారత ప్రభుత్వం మిగతా.. 2లో



2

అమెరికా కోసమే మూడు దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని చేస్తున్నామని చెప్పి...

నాలుక కరుచుకున్న పాకిస్థాన్ మంత్రి

## ఉగ్రవాదులకు మద్దతునివ్వడంపై పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా సంచలన వ్యాఖ్యలు

అమెరికా, పశ్చిమ దేశాలు, బ్రిటన్ కోసం ఇలాంటి పనులు చేశామని వ్యాఖ్య

48 గంటల్లో

# దేశాన్ని వీడాలి




- పాక్ జాతీయుల వీసా సస్పెన్షన్లు: సీఎంలతో మాట్లాడిన అమిత్‌షా..!
- భారత్‌లోని పాక్ జాతీయులను స్వదేశానికి పంపేందుకు కేంద్రం చకచక చర్యలు
- పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలి
- భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ

ఢిల్లీ: ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. మిగతా.. 2లో



2

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చలు ప్రారంభం

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు ప్రారంభం
- ట్రంప్ నుంచి సుంకాలపై కీలక వ్యాఖ్యలు
- భారత్ కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని వెల్లడి
- ఈ ఒప్పందం అమలవ్వడం వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి కొత్త దారులు తెరుచుకుంటాయి

పహల్గాం ఘటన..

# కేంద్ర నిర్ణయానికి మద్దతిస్తాం

- ప్రధాని మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో భేటీ
- మే 2న అమరావతి పునఃప్రారంభ పనులకు ప్రధానిని సీఎం చంద్రబాబు ఆహ్వానం
- రూ. లక్ష కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు మోదీతో శంకుస్థాపన చేయించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం



దిల్లీ: ప్రధాని మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ.. కేంద్ర నిర్ణయానికి రాష్ట్రం మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం మే 2న అమరావతి పునఃప్రారంభ పనులకు ప్రధానిని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. సుమారు రూ. లక్ష కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులకు మోదీతో శంకుస్థాపన చేయించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రోడ్‌మ్యాప్ తయారు చేసింది. వెలగపూడి సచివాలయం వెనక అమరావతి పునఃప్రారంభ పనులకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 5 లక్షల మంది సభకు వస్తారని అంచనా వేస్తున్నారు. అదే రోజు రోడ్‌షో కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో దాదాపు 30 వేల మంది పాల్గొంటారని అంచనా. రూ.లక్ష కోట్ల పనుల ప్రారంభ సూచికగా ప్రధాని మోదీ.. పైలాన్‌ను ఆవిష్కరించ నున్నారు. ప్రధానితో భేటీ సమయంలో అమరావతి, ఏపీకి సంబంధించిన వివిధ అంశాలపై సీఎం చర్చించినట్లు తెలుస్తోంది.

పిఠాపురంలో 100 పడకల

## ఆసుపత్రికి శంకుస్థాపన




- సొంత నియోజక వర్గంపై పవన్ కల్యాణ్ దృష్టి
- 30 పడకల ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్
- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తామన్న పవన్

పిఠాపురం: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. మిగతా.. 2లో

## అమెరికా కోసమే మూడు దశాబ్దాలుగా ఈ దరిద్రపు పని చేస్తున్నామని చెప్పి... నాలుక కరుచుకున్న పాకిస్థాన్ మంత్రి

పాకిస్థాన్ : పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఉగ్రదాడులకు అమెరికాను లింక్ పెట్టి ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఉగ్రవాద సంస్థలకు నిధులు సమకూర్చడం, మద్దతు ఇవ్వడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందా? అనే ప్రశ్నకు సమాధానంగా.. అమెరికా, పశ్చిమ దేశాల కోసం తాము 'డర్టీ వర్క్' (మురికి పని) చేశామంటూ అందరూ షాక్ కు గురయ్యే సమాధానం ఇచ్చారు.. బ్రిటన్‌కు చెందిన స్కై న్యూస్ ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత మూడు దశాబ్దాలుగా అమెరికా, పశ్చిమ దేశాలు, బ్రిటన్ కోసం పాకిస్థాన్ ఈ 'డర్టీ వర్క్' చేస్తూ వస్తోందని ఆసిఫ్ అన్నారు. ఇది తాము చేసిన పెద్ద 'తప్పిదం' అని, దానివల్ల పాకిస్థాన్ తీవ్రంగా నష్టపోయిందని ఆయన పేర్కొన్నారు. సోవియట్-ఆఫ్ఘన్ యుద్ధం సమయంలో, అలాగే 9/11 దాడుల తర్వాత అమెరికా నేతృత్వంలోని తాలిబన్ వ్యతిరేక యుద్ధంలో పశ్చిమ దేశాలతో చేరకుండా ఉండి ఉంటే పాకిస్థాన్ చరిత్ర ఎంతో గొప్పగా ఉండేదని అభిప్రాయపడ్డారు. కశ్మీర్‌లోని పహల్గామ్ విహారయాత్రకు వెళ్లిన 28 మంది అమాయక పౌరులను ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన నేపథ్యంలో పాక్ మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అమెరికా, పశ్చిమ దేశాల కోసం ఉగ్రవాదులకు మద్దతిచ్చామని ఆయన చెప్పడం గమనార్హం. అయితే ఆ వెంటనే ఆయన తన వ్యాఖ్యలను సరిదిద్దుకునే ప్రయత్నం చేశారు. ఏదో పొరపాటున ఈ మాటలు వచ్చాయని చెప్పారు.

### పహల్గామ్ లో సైనికులను ఎందుకు
## మోహరించలేదన్న విపక్షాలు...
### కేంద్ర ప్రభుత్వ సమాధానం ఇదే!

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య ప్రశ్నలు, సమాధానాల పర్వం నడిచింది. పాకిస్థాన్‌పై ప్రతీకార చర్యలను ప్రకటించిన మరుసటి రోజే, నిన్న సాయంత్రం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా ల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో పహల్గామ్ ఉగ్రదాడి, ముఖ్యంగా దాడి జరిగిన ప్రదేశంలో భద్రతా లోపాలపై ప్రతిపక్షాలు కేంద్రాన్ని నిలదీశాయి. దాడి జరిగిన బైసరన్ ప్రాంతంలో భద్రతా దళాలను ఎందుకు మోహరించలేదన్నది ప్రతిపక్షాల ప్రధాన ప్రశ్నగా నిలిచింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ అంశాన్ని అధికారికంగా లేవనెత్తగా, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ సహా పలువురు నేతలు ఆయన వాదనకు మద్దతు పలికారు. ఉగ్రదాడికి ముందు ఆ నిర్దిష్ట ప్రదేశంలో భద్రతా సిబ్బంది లేకపోవడానికి గల కారణాలపై వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు లేవనెత్తిన సందేహాలకు కేంద్ర ప్రభుత్వం తనదైన శైలిలో వివరణ ఇచ్చింది. సాధారణంగా ప్రతి సంవత్సరం జూన్‌లో ప్రారంభమయ్యే అమర్‌నాథ్ యాత్రకు ముందుగానే బైసరన్ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేస్తామని ప్రభుత్వం తెలిపింది. అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే యాత్రికులు మార్గమధ్యంలో బైసరన్‌లో విశ్రాంతి తీసుకుంటారని, ఆ సమయంలో యాత్రికుల భద్రత కోసం ఆ మార్గాన్ని అధికారికంగా తెరిచి, భద్రతా దళాలను మోహరిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. యాత్ర ప్రారంభానికి ముందే దాడి జరగడం, ఆ సమయంలో అక్కడ భద్రత లేకపోవడంపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా ప్రభుత్వం సమాధానమిచ్చింది.

### ఎన్‌డీఎస్‌ఏ నివేదిక..
### రైతులకు భారాస నేతలు క్షమాపణ చెప్పాలి
### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్‌ఏ) నివేదిక సమర్పించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తోన్న 'భారత్ సమ్మిట్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై మాట్లాడారు. ఈ నివేదిక చూసిన తర్వాతైనా భారాస నేతలు సిగ్గు పడాలని అన్నారు. కాళేశ్వరం నిర్మాణం చేసినవారు, చేయించిన వారు రైతులకు ద్రోహం చేశారని చెప్పారు. రైతులకు భారాస నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. "కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి భారాస నేతలు రూ.లక్షల కోట్ల ప్రాజెక్టు కట్టారు. వారే డిజైన్ చేశారు.. వారే కట్టారు. ఇప్పుడు మేడిగడ్డ, సుందిళ్ల నిరుపయోకరంగా మారాయి. అబద్ధాలు, తప్పులపై బతకాలని భారాస అనుకుంటోంది. అది కుదరదు. ఎన్‌డీఎస్‌ఏని రేవంత్‌రెడ్డినో.. నేనో వేసింది కాదు.. దేశంలో అత్యుత్తమ నిపుణులు ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. ఈ నివేదికపై అధ్యయనం చేస్తాం. వచ్చే క్యాబినెట్ భేటీలో దీనిపై చర్చించి చర్యలు తీసుకుంటాం"అని మంత్రి తెలిపారు.

## రేవంత్‌రెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ ప్రసంగాలకు పరువు నష్టం ఉండదని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు పలు సుప్రీంకోర్టు తీర్పులను రేవంత్‌రెడ్డి పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది కొత్తగూడెం సభలో జరిగిన బహిరంగ సభలో నిరాధార ఆరోపణలు చేశారని రేవంత్ రెడ్డిపై భాజపా క్రిమినల్ పిటిషన్ దాఖలు చేసింది. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ఆయన ఆరోపించారని అందులో పేర్కొంది. దీంతో భాజపా పరువుకు నష్టం కలిగిందని పిటిషనర్ కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటికే దీనిపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. రేవంత్‌రెడ్డి ప్రసంగించిన ఆడియో, వీడియో సాక్ష్యాలను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. కాసం వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని ప్రజాప్రతినిధుల కోర్టు నమోదు చేసింది. ఈక్రమంలో ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

రేవంత్‌రెడ్డికి హైకోర్టులో స్వల్ప ఊరట

నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి మినహాయింపు ఇస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. అయితే, ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న కేసుపై మాత్రం స్టేకు నిరాకరించింది.

### ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత

బెంగళూరు: ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) కన్నుమూశారు. ఆయన బెంగళూరులో తన నివాసంలో ఈరోజు ఉదయం తుదిశ్వాస విడిచారు. కస్తూరి రంగన్ గతంలో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) ఛాన్సలర్‌గా బాధ్యతలు నిర్వహించారు. అలాగే కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కూడా పని చేశారు. అంతేగాక 1994 నుంచి 2003 వరకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఛైర్మన్‌గా ఆయన కీలక పాత్ర పోషించారు. అనంతరం 2003 నుంచి 2009 వరకు ఆయన రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అలాగే మోదీ ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదాను తయారు చేసిన కమిటీకి కస్తూరి రంగన్ అధ్యక్షత వహించారు. 2004 నుంచి 2009 మధ్యకాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ కు డైరెక్టర్‌గా ఆయన పనిచేశారు. ఈ సంస్థ ద్వారా దేశం యొక్క శాస్త్రీయ, సాంకేతిక అభివృద్ధికి కస్తూరి రంగన్ తోడ్పాటు అందించారు.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పంద చర్చలు ప్రారంభం



వాషింగ్టన్, : భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. వాషింగ్టన్‌లో జరిగిన ఈ చర్చల్లో భారత్ తరఫున వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలోని బృందం పాల్గొంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని వెల్లడించారు.ఓవల్ ఆఫీసులో జరిపిన మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ, 'భారత్ కొన్ని రకాల వస్తువులపై టారిఫ్ తగ్గించనుందని తెలుసుకున్నా. ఇది మంచి సూచన' అని పేర్కొన్నారు. అయితే, ఏ ఉత్పత్తులపై ఈ తగ్గింపు అమలవుతుందనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు.ఈ చర్చలు ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కింద జరుగుతున్నాయి. ఈ ఒప్పందం అమలవ్వడం వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్యానికి కొత్త దారులు తెరుచుకుంటాయని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అమెరికా ఉత్పత్తులకు భారత్‌లో కొత్త మార్కెట్లు లభించనున్నాయని అమెరికా అధికారికంగా పేర్కొంది.

టారిఫ్ తగ్గింపు దిశగా భారత్-అమెరికా చర్చలు ప్రారంభం

ఇందులో భాగంగా, అమెరికా కూడా కొన్ని టారిఫ్ మరియు టారిఫేతర అడ్డంకులను తగ్గించేందుకు సిద్ధంగా ఉందని యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఒప్పందానికి సంబంధించిన షరతులపై ఇరు దేశాల మధ్య స్పష్టత వచ్చిందని సమాచారం.టారిఫ్ తగ్గింపు అంశం ప్రత్యేకంగా మూడు రోజులపాటు చర్చకు కేంద్రబిందువుగా మారింది. అమెరికా ఇటీవల 90 రోజులపాటు టారిఫ్ అమలును నిలిపివేసిన నేపథ్యంలో ఈ చర్చలకు ప్రాధాన్యత మరింత పెరిగింది.ఈ ఒప్పందం రైతులు, చిన్న మధ్య తరహా పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులకు కొత్త అవకాశాలు కలిగించే అవకాశం ఉందని ఇరు దేశాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.గత నెలలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో భాగంగా ట్రంప్‌తో వాణిజ్య చర్చలకు సంబంధించిన కీలక అడుగులు వేయడం, పరస్పర ప్రయోజనాల దృష్ట్యా ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని అంగీకారం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరచనుంది.

# కమ్ముకొస్తున్న యుద్ధ మేఘాలు..
# పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి..

మొదటి పేజి తరువాయి

అయినా భారత ప్రభుత్వం ఎప్పుడూ పాకిస్థాన్ పై కఠినంగా వ్యవహరించలేదు. భారత్ పై పాకిస్థాన్ దాడులు జరిపిన ప్రతిసారీ ఇరువర్గాల మధ్య దౌత్య పరమైన చర్చలతోనే ముగించింది. కానీ పచ్చని, ఆహ్లాదకరమైన పహల్గాం బైసరన్ వ్యాలీలో నెత్తుటి మరకలు చూసిన ప్రధాని మోదీ ప్రభుత్వం ఈసారి కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకుంది. అటు పాకిస్థాన్ ను దెబ్బకు దెబ్బ తీయాలని సోషల్ మీడియా శివాలెత్తుతోంది. దీంతో మోదీ సర్కార్.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎప్పుడూ తీసుకోని సంచలన నిర్ణయాలను తీసుకున్నారు.

ప్రధాని మోదీ మాటిచ్చారు..

పహల్గాం ఉగ్రదాడి అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. "మేము ప్రతి ఉగ్రవాదిని గుర్తిస్తాం. వెంబడిస్తాం. వారిని మట్టిలో కలిపేస్తాం. వాళ్లకు సహకరించిన, ప్రోత్సహించిన వారినీ వదిలిపెట్టం" అని ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ను అష్ట దిగ్బంధనంలోకి నెట్టి ఉక్కిరిబిక్కిరి చేయాలని భారత ప్రభుత్వం భావించింది. ఈ మేరకు 7 సంచలన నిర్ణయాలు తీసుకుంది.

సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు

భారత్- పాకిస్థాన్ మధ్య ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం రద్దు చేసింది. నీటిని తక్షణమే నిలిపి వేస్తున్నట్లు ప్రకటించింది. 1960 లో ఇండస్ వాటర్ ట్రీటీ ద్వారా భారత్, పాకిస్థాన్ ల మధ్య ఈ ఒప్పందం ఏర్పడింది. సింధూ నదీ జలాలు ఈ ఒప్పందం ఆధారంగా ఇరు దేశాలు పంచుకుంటాయి.

అధికారులు తగ్గింపు..




పాకిస్థాన్ కు చెందిన ముగ్గురు సీనియర్ మిలిటరీ అధికారులను భారత్ వెనక్కు పంపించింది. ఇరు దేశాల్లో ఉన్న ఎంబసీలోని సిబ్బందిని 45శాతం తగ్గించింది. అంటే వీరి సంఖ్యను 45 నుంచి 30 కి తగ్గించింది. ఈ మేరకు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ కు గట్టిగా బుద్ధి చెప్పింది పాకిస్థాన్.

సార్క్ దేశాల వీసా రద్దు

ఇరు దేశాల మధ్య ఉన్న సార్క్ దేశాల వీసాను రద్దు చేసింది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీ పౌరులు 48 గంటల్లోగా దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశించింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశానికి చెందిన పౌరులకు భారత్ లో చోటు లేదని బలంగా చాటి చెప్పింది.

అటారీ-వాఘా బోర్డర్ మూసివేత

పాకిస్థాన్ పై చర్యల్లో భాగంగా పంజాబ్‌లోని అటారీ- వాఘా సరిహద్దును మూసివేస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. భారత్ లో శాంతి నెలకొల్పేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

పాకిస్థాన్ ప్రజలకు నో ఎంట్రీ

పాకిస్థానీ ప్రజలకు వీసాలు రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక పాకిస్థాన్ ప్రజలకు వీసాలు జారీ చేసేది లేదని స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన వీసాలనూ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. టెర్రరిజం, టూరిజం ఒకే చోట ఉండలేవని ఈ నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అంతేకాక ఇరు దేశాల మధ్య ఏటా జరిగే బోర్డర్ రిట్రీట్ వేడుకనూ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది భారత్ ప్రభుత్వం.

ఎక్సర్ సైజ్ ఆక్రమన్..

భారత్, పాక్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకొస్తున్న నేపథ్యంలో గురువారం రాత్రి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆక్రమన్ ఎక్సర్ సైజ్ నిర్వహించింది. ఐఎన్ఎస్ విక్రాంత్ సముద్రంలో గస్తీ కాస్తోంది. యుద్ధానికి భారత్ సిద్ధమే అని ఈ ఎక్సర్ సైజ్ చాటుతోంది.

అల్తాఫ్ లల్లీ ఖతం..

మరోవైపు పహల్గాం ఉగ్రదాడితో అప్రమత్తమైన భద్రతాబలగాలు జమ్మూకాశ్మీర్‌లో సాగిస్తున్న ఉగ్రవేటలో కీలక విజయం సాధించాయి. తాజాగా లష్కరే తోయిబా టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. అలాగే ఉగ్రవాదుల ఆచూకీ ఇచ్చిన వారికి రూ. 20 లక్షలు బహుమతిగా ఇస్తామని భారత ప్రభుత్వం ప్రకటించింది. పహల్గాం ఉగ్రదాడిపై ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రపంచ దేశాలు స్వాగతిస్తున్నాయి. గతంలా కాకుండా దాడి జరిగిన వెంటనే ఉగ్రవాదులను హంతమొందించే తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఇది న్యూ ఇండియా.. ఇలాగే బదులిస్తాం అని చెబుతున్నట్లుగా భావించవచ్చు.

## 48 గంటల్లో
# దేశాన్ని వీడాలి

మొదటి పేజి తరువాయి




ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. మెడికల్ వీసాలు పొందిన వారికి మాత్రం ఏప్రిల్ 29వ తేదీ వరకు అవకాశం ఉంది. ఇక పాక్ నుంచి కొత్త దరఖాస్తుదారులకు వీసా సర్వీసులను తక్షణమే నిలిపివేశామని విదేశాంగ శాఖ పేర్కొంది. దీంతోపాటు పాక్‌లో ఉన్న భారత జాతీయులు తిరిగి వచ్చేయాలని అడ్వైజరీ జారీ చేసింది. అదే సమయంలో ఇక్కడ పాక్ జాతీయులు గడువు ముగిసేలోపు దేశం విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించింది. పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది అమాయకుల ప్రాణాలు తీయడంతో భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో పాక్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ నిర్ణయించింది. దీంతో సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు.. పాక్ జాతీయులు భారత్‌ను వీడాలని నిర్ణయం తీసుకుంది.

## పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి




ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం" అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### సావార్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు..
## సుప్రీంకోర్టు సీరియస్

మొదటి పేజి తరువాయి



స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కార్‌పై రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. ఈ కేసులో జస్టిస్ దీపాంకర్ దత్తా, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. మరోసారి రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలే చేస్తే.. ఆయనపై సుమోటో కేసు నమోదు చేసి చర్యలు తీసుకోనున్నట్లు కోర్టు పేర్కొంది. అయితే గతంలో మెజిస్ట్రేట్ కోర్టు ఈ కేసులో సమన్లు జారీ చేసింది. ఆ సమన్లపై సుప్రీం స్టే ఇచ్చింది. సమన్లపై స్టే ఇస్తూ కోర్టు కొన్ని కీలక అభిప్రాయాలు వ్యక్తం చేసింది. రాహుల్ గాంధీ నానమ్మ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ.. సావార్కర్‌ను పొగుడుతూ లేఖ రాసినట్లు కోర్టు గుర్తు చేసింది. యువర్ ఫెయిత్‌ఫుల్ సర్వెంట్ అన్న పదాన్ని మహాత్మా గాంధీ వాడారని, ఫ్రీడం ఫైటర్‌ను నానమ్మ మెచ్చుకున్న సంగతి ఆయనకు తెలుసా అని కోర్టు ప్రశ్న వేసింది. ఫ్రీడం ఫైటర్ల గురించి బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయరాదు అని సుప్రీం రాహుల్‌కి వార్నింగ్ ఇచ్చింది. చరిత్ర తెలియకుండా, ఖగోళ పరిస్థితులు తెలియకుండా.. ఫ్రీడం ఫైటర్లపై వ్యాఖ్యలు చేయడం సరికాదు అని కోర్టు పేర్కొన్నది. రాహుల్ గాంధీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.

### బాడీకామ్ లు ధరించి నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులు

ఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడికి సంబంధించిన ఒళ్లు గగుర్పొడిచే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దారుణ మారణకాండను ఉగ్రవాదులు తమ బాడీక్యామ్‌లలో రికార్డు చేశారని ప్రాణాలతో బయటపడిన వారు చెబుతున్నారు. బాధితులు తమ భయానక అనుభవాలను పంచుకుంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఫ్లోరిడాకు చెందిన టెక్కీ బిటన్ అధికారి (40) భార్య సోహిని (37), తన భర్త మరణం నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు. జరిగిన ఘోరాన్ని వివరిస్తూ ఆమె తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "ఆ భయానక క్షణాలను నా జ్ఞాపకాల నుంచి చెరిపేసుకోలేకపోతున్నాను. నా భర్తను కాల్చి చంపిన ఉగ్రవాది నుదుటికి ఓ వీడియో కెమెరా కట్టుకుని ఉన్నాడు. అంటే వారు ఆ దారుణాలను రికార్డు చేస్తున్నారు లేదా ఎవరికో లైవ్ స్ట్రీమింగ్ చేసి ఉండొచ్చు" అని ఆమె తెలిపారు. బిటన్‌ను తుపాకీతో బెదిరించి మతం చెప్పమని అడిగారని, అతను మౌనంగా ఉండటంతో మొదటి కల్మా చదవమని ఆదేశించారని సోహిని చెప్పారు. తాను హిందువునని, కల్మా చదవడం రాదని బిటన్ చెప్పడంతోనే ఉగ్రవాదులు అతన్ని కాల్చి చంపారని ఆమె కన్నీటితో వివరించారు. బైసరన్ వ్యాలీలో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకుంటూ సోహిని, "మేమంతా లోయలో ఆనందంగా గడుపుతున్నాం. ఇంతలో కొందరు వ్యక్తులు మా వద్దకు వచ్చి ప్రశ్నలు అడగడం మొదలుపెట్టారు. ఉన్నట్టుండి తుపాకీ కాల్పుల శబ్దం వినిపించింది. అందరం భయంతో కిందకు వంగిపోయాం. ఉగ్రవాదులు మా దగ్గరకు వచ్చి మా గుర్తింపు వివరాలు అడిగారు. ఓ వృద్ధుడు మౌనంగా ఉండిపోయాడు. అతన్ని తలపై కాల్చి చంపారు" అని తెలిపారు. "మేం బతికి బయటపడ్డామని అనుకుంటున్న సమయంలోనే నా భర్తను కాల్చారు. అతను నేలపై కుప్పకూలిపోయాడు. మొదట స్పృహ తప్పి పడిపోయాడని, బ్రతికించవచ్చని అనుకున్నాను" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడి నుంచి ప్రాణాలతో బయటపడిన 10 ఏళ్ల నక్ష్ కూడా ఉగ్రవాదులు తమ దాడులను బాడీక్యామ్‌లతో రికార్డు చేశారని వెల్లడించాడు. నక్ష్ తండ్రి, ముంబైలోని ఎస్‌బిఐ కాందీవలీ బ్రాంచ్‌లో బ్యాంకర్‌గా పనిచేస్తున్న శైలేష్ కలాథియా ఈ దాడిలో మరణించిన 26 మందిలో ఒకరు. నక్ష్, అతని సోదరి నీతి, తల్లి శీతల్ ఈ మారణహోమం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఆ భయానక క్షణాలను గుర్తుచేసుకుంటూ నక్ష్, "మేం ఆకలితో ఉండటంతో తినడానికి వెళ్లాం. ఉన్నట్టుండి కాల్పుల మోత వినిపించింది, అందరూ ప్రాణభయంతో పరుగులు తీశారు. ఉగ్రవాదులు కెమెరాలు అమర్చిన టోపీలు ధరించి ఉన్నారు" అని చెప్పాడు.

# భారత్ × పాకిస్థాన్... ఎవరి బలం ఎంత?

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో... ప్రపంచ దేశాల సైనిక శక్తిని అంచనా వేసే గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదిక, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల మధ్య సైనిక సామర్థ్యంలో ఉన్న వ్యత్యాసాలను స్పష్టంగా వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ సైనిక శక్తి ర్యాంకింగ్స్‌లో భారత్ నాలుగో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ పన్నెండో స్థానంలో నిలిచింది. ఇరు దేశాల మధ్య మానవ వనరులు, వైమానిక, భూతల, నౌకాదళ బలాల్లో గణనీయమైన తేడాలు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్ 2025 నివేదిక ప్రకారం, భారత్ పవర్ ఇండెక్స్ స్కోరు 0.1184 కాగా, పాకిస్థాన్ స్కోరు 0.2513గా నమోదైంది. తక్కువ స్కోరు అధిక సైనిక సామర్థ్యాన్ని సూచిస్తుంది.

మానవ వనరులు

సైనిక సిబ్బంది విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. సుమారు 140 కోట్ల జనాభా కలిగిన భారత్‌లో 14,55,550 మంది క్రియాశీలక సైనికులు ఉండగా, 11,55,000 మంది రిజర్వ్ సిబ్బంది, 25,27,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నాయి. మరోవైపు, దాదాపు 25 కోట్ల జనాభా కలిగిన పాకిస్థాన్‌లో 6,54,000 మంది క్రియాశీలక సైనికులు, 5,50,000 మంది రిజర్వ్ సిబ్బంది, 5,00,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

వైమానిక దళ బలాబలాలు

వైమానిక శక్తిలోనూ భారత్ గణనీయమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. భారత్ వద్ద మొత్తం 2,229 విమానాలు ఉండగా, పాకిస్థాన్ వద్ద 1,399 విమానాలు ఉన్నాయి. కీలకమైన యుద్ధ విమానాల సంఖ్యలో భారత్ (513)... పాకిస్థాన్ (328) కంటే ముందుంది. అలాగే, భారత్ వద్ద 80 ఎటాక్ హెలికాప్టర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద 57 ఉన్నాయని నివేదిక తెలిపింది.

భూతల సైనిక శక్తి




భూతల దళాల సామర్థ్యాన్ని పరిశీలిస్తే, భారత్ వద్ద 4,201 యుద్ధ ట్యాంకులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 2,627 ట్యాంకులు ఉన్నాయి. ఆర్మర్డ్ వాహనాల సంఖ్యలో భారత్ (1,48,594)... పాకిస్థాన్ (17,516) కన్నా చాలా ముందుంది. అయితే, మొబైల్ రాకెట్ వ్యవస్థల విషయంలో పాకిస్థాన్ (600)... భారత్ (264) కంటే ఎక్కువ సంఖ్యను కలిగి ఉన్నట్లు గణాంకాలు చూపుతున్నాయి.

నౌకాదళ సామర్థ్యం

నౌకాదళ బలం విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది. భారత్ వద్ద మొత్తం 293 నౌకాదళ ఆస్తులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 121 ఉన్నాయి. ముఖ్యంగా, భారత్ రెండు విమాన వాహక నౌకలను కలిగి ఉండగా, పాకిస్థాన్ వద్ద ఒక్కటి కూడా లేదు. జలాంతర్గాముల సంఖ్యలో భారత్ (18) పాకిస్థాన్ (8) కన్నా ముందుంది. అలాగే, భారత్ వద్ద 13 డిస్ట్రాయర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద అవి లేవని నివేదిక వెల్లడించింది.

రక్షణ బడ్జెట్ వ్యత్యాసం

రక్షణ రంగంపై చేసే ఖర్చులో ఇరు దేశాల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. భారత్ వార్షిక రక్షణ బడ్జెట్ సుమారు 75 బిలియన్ డాలర్లు కాగా, పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 7.64 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ గణాంకాలు సైనిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో వనరుల లభ్యతలో ఉన్న తేడాను సూచిస్తున్నాయి.

# పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను ఏరి వేసేందుకు భారత సిద్ధం

## పామూరు లో భారీ నిరసన ప్రదర్శన, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన ఆర్యవైశ్యులు

## పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసిన ఆర్యవైశ్యులు




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): సైనిక దుస్తుల్లో వచ్చి ముస్లింల కాదా అని నిర్ధారించుకొని, పర్యాటకుల్ని కాల్చి చంపి నరమేధం సృష్టించిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల చర్యలను



ఖండిస్తున్నట్లు పామూరు పట్టణ ఆర్యవైశ్యులు అన్నారు. హత్యాకాండ కు పాల్పడడం ఉగ్రవాదుల పిరికిపంద చర్యకు నిదర్శనమని వారు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం వద్ద నుంచి ఆర్య వైశ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం పట్టణంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయమని వారన్నారు. భారతదేశం మొత్తం కుల మతాలకతీతంగా పాక్ చర్యలను, ఉగ్రవాద కార్యకలాపాలను వ్యతిరేకించాలని వారన్నారు. ఇలాంటి సమయంలో




సైనికులకు దేశానికి బాసటగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కోట నరసింహారావు, డివి మనోహర్, పాబోలు శివ, తడికిమళ్ళ సుబ్బారావు, యేల్చూరి బాలకొండల రావు, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, దర్శి మస్తాన్ రావు, తడికిమల్ల హరి, ఈనాడు గోపాల్, కారంశెట్టి నారాయణ, మంచి కంటి మధుసూదన్ రావు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, యాదాల నవీన్, నారాయణ సాయి కుమార్, ఏల్చూరి రవి, మొగుళ్లూరి మధు, మొగుళ్ళురి సుబ్రహ్మణ్యం, పర కోటి చంద్ర, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు

# నేడు కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**(నేటి శుభోదయ):** 25 ఏప్రిల్ పల్నాడు జిల్లా నరసరావుపేట : జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పల్నాడు: ప్రతి నెలా నాలుగో శనివారం ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేకంగా నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను యథావిధిగా రేపు (ఏప్రిల్ 26, శనివారం) ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీలు, ఎస్టీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ప్రజలకు మెరుగైన జీవన ఉపాధి కల్పించాలి: కలెక్టర్

**(నేటి శుభోదయ):** 25 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి: మెరుగైన జీవనోపాధి కోసం ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు.





కారంపూడిలో పట్టణంలో జరిగే ఉపాధి హామీ పనులను, పశువులకు ద్రాహాన్ని తీర్చేందుకు నిర్మించిన తొట్లను పరిశీలించారు. ఉపాధి పని కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు సదుపాయాలు మండల అధికారులు కల్పించాలని సూచించారు. ఎండలు దృశ్య పనిచేసే కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అధికారులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను ఉరితీయాలి



అమనగల్లు(నేటి శుభోదయ): జమ్ముకశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడి 26 మంది పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులను ఉరితీయాలని కోరుతూ శుక్రవారం జామియా మజీద్,ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు.నమాజు అనంతరం పట్టణంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.హిందుస్థాన్ జిందాబాద్.. పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఉగ్రవాదులను ఉరితీయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జామియా మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ మాసూమ్,అబ్దుల్ ఖలీల్,సయ్యద్ ఖలీల్, జహంగీర్, నయుం, జబ్బార్,ఎంఏరహీం,ఎంఏ కలీం,అలీమ్,కలీం,అల్తాఫ్,మజీద్ ఖురేషి,అజ్జు,చాంద్, అహ్మద్,జహంగీర్ పాషా,ఇస్మాయిల్,ఆరిఫ్,అసద్,అమీర్ పాషా,రావూఫ్,షాబు,తదితరులు ఉన్నారు.

# యశోద హాస్పిటల్ లో అరుదైన వైద్య చికిత్స




ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం నగరంలో గల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ డాక్టర్ విశ్వేశ్వరరావు, బాల సుబ్రహ్మణ్యం ట ఎండీ , డిఎన్ బి , డిఎం పల్మోనాలజీ – గోల్డ్ మెడల్ , ఫెలోషిప్ ఇన్ స్లీప్ మెడిసిన్ గోల్డ్ మెడలిస్ట్ , ఫెలోషిప్ ఇన్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ మలేషియా ఈ పాల్గొన్ని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో సీనియర్ కన్సలెంట్ పరివాలిస్ట్ గా ఉన్నారని ఖమ్మం నుండి మూడు నెలల క్రితం వెంకట రాములు అనే పేషంట్ కడుపులో బాగా రక్తం వచ్చి సీరియస్ కండిషన్ లో రావడం జరిగిందని వెంటనే ప్రోపోస్కోప్ టెస్టింగ్ చేసామని ఇది చాలా అడ్వాన్స్ వ్యాలీబుల్ . ఈ ప్రోపోస్కోప్ టెస్టింగ్ కడుపులో ఎక్కువగా ఎక్కడ నుండి రక్తం వస్తుందో ఆ స్పాట్ ని ఐడెంటి చేస్తుంది . అలా గుర్తించడం వల్ల రక్తం ఎక్కువ రాకుండా కంట్రోల్ చేయవచ్చు . ఇది చాలా అడ్వాన్స్ . కంట్రోల్ చేసిన తర్వాతకి రక్త పరీక్షలు చెయ్యగా ఆటో యూమీ నుండి రక్తం వచ్చిందని తెలిసింది . కోటిలో ఒకరికి అలా వస్తదని అన్నారు . దీనిని శరీరం ఐడెంటి చేయలేదు . చాలామంది దగ్గు వచ్చినప్పుడు నోట్లో నుండి రక్తం వస్తే అది క్యాన్సర్ , లంగ్స్ ప్రాబ్లం , టీబి అని అనుకుంటారు . కానీ ఇది అలాంటిది కాదు . సహజంగా మెజార్టీ పేషంట్ ఆక్షన్ శాతం తగ్గి మెంతిలేటర్ పై ఉంటాడు . ప్రజెంట్ మా దగ్గరకు వచ్చిన పేషెంటు కు రక్తం రావడం తగ్గిందని కండిషన్ బాగానే ఉందని అబ్జర్వేషన్ లో ఉంచామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ కార్పొరేట్ రిలేషన్షిప్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీధర్ రావు , మేనేజ్మెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు .

# కేసీఆర్ ది ఆశయశుద్ధి, చిత్తశుద్ధి

- గాంధేయ మార్గంతోనే రాష్ట్రం సాకారం
- కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు
- ఆదివారం వరంగల్ లో జరుగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలి : బిఆర్ ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతమధుసూదన్
- ధాన్యం కొనుగోళ్లలో రాజకీయం : సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర
- బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి : పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ

ఖమ్మం,**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయశుద్ధితో, చిత్తశుద్ధితో గాంధేయమార్గంలో ఉద్యమం చేసి రాష్ట్ర ఏర్పాటును సాకారం చేశారని, 24 ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కున్నారని ఖమ్మం





జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పేర్కొన్నారు . ఈనెల 27 న ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలి రావాలని సూచించారు. శుక్రవారం ఖమ్మం నగరంలో గల బిఆర్ ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, కొండబాల కోటేశ్వరరావు, డాక్టర్ బానోత్ చంద్రావతి, డిసిసిబి మాజీ ఛైర్మన్ కురాకుల నాగభూషణం లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. తొలుత జమ్మూ కాశ్మీర్లోని పహెల్గాంలో ఉగ్రదాడిలో మరణించిన వారి కోసం మౌనం పాటించారు. తెలంగాణ బిడ్డల ఆకాంక్షలు నెరవేర్చేందుకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనే లక్ష్యంగా కేసీఆర్ చూపిన పఠిమ మరువరానిదని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీని స్థాపించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా, తెలంగాణ ఉద్యమానికి వేదికగా నిలిచిన వరంగల్ జిల్లాలో ఆదివారం రజతోత్సవ సభ జరుగుతుందని వెల్లడించారు. 24 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అనేక ఎత్తుపల్లాలను చూసిందని, గుప్పెడు మంది ఉద్యమ కారులతో ముందుకు సాగిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగిందని చెప్పారు. చిత్తశుద్ధి, ఆశయశుద్ధితో గాంధేయ మార్గంలో కేసీఆర్ ముందుకు సాగారని, రాష్ట్రం సిద్ధించాక భారత దేశంలోనే గొప్ప రాష్ట్రంగా మలచాలని కేసీఆర్ భావించి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు.

### మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్

పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అనేక పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని, 16 నెలల పాలనలోనే కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పనిచేస్తుందని ప్రజలు ఇప్పుడు గుర్తుకు తెచ్చుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగాలంటే కేసీఆర్ రావాలే అని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఆదివారం వరంగల్ జిల్లా లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ దిశానిర్దేశం చేయబోతున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తాము వస్తామని ముందుకు వస్తున్నారని, ఎండల నేపథ్యంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ యువతకు మాత్రమే రావడానికి అవకాశమిస్తున్నామని చెప్పారు. జిల్లాకు 30 వేలు రావాలని తమకు పైనుంచి ఆదేశాలు వస్తే ఇప్పటికే 40 వేల మంది బహిరంగ సభకు రావడానికి సిద్ధమయ్యారని తెలిపారు.

### ధాన్యం కొనుగోళ్లలో రాజకీయాలు : సండ్ర వెంకటవీరయ్య

ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్లినా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్తాలు ఇందిరమ్మ కమిటీలకు అప్పగించారని, ధాన్యం కొనుగోళ్లలో కూడా రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు నడుపుతున్నారని, తప్పుడు పద్ధతుల్లో రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లపై శ్రద్ధ వహించాలని సూచించారు. అధికార యంత్రాంగం వెంటనే




అప్రమత్తమై ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం వరంగల్ లో జరుగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా నుంచి భారీ ఎత్తున ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వర రావు, డాక్టర్ బానోత్ చంద్రావతి, మాజీ డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ ఖమ్మం రూరల్ జడ్పీటీసీ వర ప్రసాద్, కార్పొరేటర్ ఖమ్మం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, సీనియర్ నాయకులు , ఉద్యమ కారులు ఉప్పల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, సీనియర్ నాయకులు, అడ్వకేట్ బిచ్చాల తిరుమలరావు, ఉద్యమకారులు లింగనబోయిన సతీష్, నాయకులు మంచా నాయక్, బానోత్ రవి, జమీల్ షేక్, ఉపేందర్ రెడ్డి, ముత్యాల వెంకటప్పారావు, సద్దాం షేక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వ్యాక్సినేషన్ వారోత్సవం 2025 (ఏప్రిల్ 24-30)

## క్యాన్సర్ నివారణలో వాక్సిన్ల పాత్ర కీలకం

## తల్లిదండ్రులను హెచ్పీవి మరియు హెపటైటిస్ బి వ్యాక్సిన్లతో యువతీ, యువకులను రక్షించాలని కోరుతున్న కేర్ హాస్పిటల్స్

## సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి

హైదరాబాద్, ఏప్రిల్ 25, 2025**(నేటి శుభోదయ):** "క్యాన్సర్" అనే పదం అనగానే మనసులో భయం కలిగిస్తుంది. ఇది ఈ రోజుల్లో భారత్‌లో మరింత మందిని ప్రభావితం చేస్తోంది, కేవలం అనారోగ్యకరమైన అలవాట్ల వల్ల కాకుండా అవగాహన లేకపోవడం మరియు ఆలస్యం అయ్యే నిర్ధారణ కారణంగా కూడా. 2022లో భారత్‌లో 14.6 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. 2025 నాటికి ఈ సంఖ్య 15.7 లక్షలకు చేరుకుంటుందని అంచనా. మహిళలలో, సర్వికల్ క్యాన్సర్ మరియు బ్రెస్ట్ క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తాయి. దురదృష్టవశాత్తు, చాలా మంది ఈ రోగం చివరి దశలో ఉన్నప్పుడు మాత్రమే డాక్టర్లను కలుస్తారు, ఇది చికిత్సను కష్టతరం చేస్తుంది. కానీ మంచి విషయం ఏమిటంటే, కొన్ని రకాల క్యాన్సర్లను వ్యాక్సిన్ల ద్వారా నివారించవచ్చు. ఈ ఏడాది ప్రపంచ వ్యాక్సినేషన్ వారం (ఏప్రిల్ 24-30) "హ్యూమన్‌లీ పాసిబుల్: ప్రొటెక్టింగ్ ఫ్యూచర్ జనరేషన్స్" అనే థీమ్‌తో జరుపుకుంటున్నది. ఇది వ్యాక్సిన్లు ఎలా ప్రజలను తీవ్రమైన వ్యాధుల నుండి, వాటిలో కొన్ని క్యాన్సర్ల నుండి రక్షించగలవో తెలియజేస్తోంది. కేర్ హాస్పిటల్స్, సర్వికల్ మరియు




కాలేయ క్యాన్సర్లను నివారించడానికి వ్యాక్సిన్ల ప్రాముఖ్యతను గుర్తు చేస్తోంది. భారత ప్రభుత్వం ఇప్పటికే హెచ్పీవి వ్యాక్సిన్‌ను తన యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో చేర్చింది. ఈ వ్యాక్సిన్, యువతులకు హెచ్పీవి (హ్యూమన్ పాపిలోమా వైరస్) నుండి రక్షణ ఇస్తుంది, ఇది ప్రధానంగా సర్వికల్ క్యాన్సర్‌కు కారణం అవుతుంది.




అలాగే, హెపటైటిస్ బి వ్యాక్సిన్ కాలేయ క్యాన్సర్‌ను నివారించడానికి సహాయపడుతుంది, ఇది దీర్ఘకాలిక కాలేయ సంక్రమణలను నివారిస్తుంది. హై-టెక్ సిటీ లోని కేర్ హాస్పిటల్స్, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సతీష్ పవార్ మాట్లాడుతూ, "వ్యాక్సిన్లు క్యాన్సర్‌ను దాదాపుగా నివారించగలవు. హెచ్పీవి మరియు హెపటైటిస్ బి వ్యాక్సిన్లు మనకు రాబోయే సంవత్సరాల్లో క్యాన్సర్‌ను తగ్గించేందుకు ఒక నిజమైన అవకాశం ఇస్తాయి. ఈ వ్యాక్సిన్లు తగిన సమయానికి పిల్లలకు మరియు యువతులకు ఇవ్వడం ఎంతో కీలకమైనది" అని అన్నారు. హై-టెక్ సిటీ లోని కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రభా అగర్వాల్‌లి, మాట్లాడుతూ, "హెచ్పీవి వ్యాక్సిన్ సర్వికల్ క్యాన్సర్ ను సమర్థవంతంగా నివారించవచ్చు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గ్రహించి, తమ కుమార్తెలను సిఫారసు చేసిన వయస్సులో వ్యాక్సిన్ ఇప్పించుకోవడంపై దృష్టి పెట్టాలి. 26 సంవత్సరాల వయస్సు దాటిన యువతీ యువకులు కూడా ఈ వ్యాక్సిన్ ద్వారా లాభపడవచ్చు. ఇది వారి దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడడానికి ఒక అత్యంత సమర్థవంతమైన మార్గం." అని తెలిపారు. హెచ్పీవి వ్యాక్సిన్ 9 నుండి 14 సంవత్సరాల వయస్సు మధ్య అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుంది, కానీ 26 సంవత్సరాల యువతులకు కూడా దీన్ని ఇవ్వవచ్చు. ఇది సర్వికల్ క్యాన్సర్ కేసులను 90% కన్నా ఎక్కువను నివారించగలదు. హెపటైటిస్ బి వ్యాక్సిన్, సాధారణంగా జన్మ సమయంలో మరియు చిన్న వయస్సులో ఇచ్చే వాక్సిన్. ఇది జీవితాంతం కాలేయ సంక్రమణల నుండి రక్షణ కలిగించి, కాలేయ క్యాన్సర్‌పై ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. అయితే, అబ్బాయిలకు కూడా హెచ్పీవి వ్యాక్సిన్ ఇవ్వడం అవసరం, ఎందుకంటే వారు హెచ్పీవి వ్యాధులను ఇతరులకు వైట్=వ్యాప్తి చేసే అవకాశం కలిగి ఉంటారు. అబ్బాయిలకు వ్యాక్సిన్ చేయడం వారి ఆరోగ్యాన్ని రక్షించడమే కాదు, సమాజం మొత్తం యొక్క రక్షణను బలోపేతం చేస్తుంది. కేర్ హాస్పిటల్స్ తల్లిదండ్రులను తమ కుమార్తెలు మరియు కుమారులకు హెచ్పీవి వ్యాక్సిన్ ఇవ్వమని, ప్రతి ఒక్కరూ హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ షెడ్యూల్ పూర్తి చేయాలనేది కోరుతోంది. ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సిన్ల ప్రయోజనాలు, రక్షణ శక్తిని మరియు జీవితాన్ని కాపాడే సామర్థ్యాన్ని విస్తృతంగా అవగాహన కలిగించాలని కోరుతోంది. భారతదేశం క్యాన్సర్ రహిత భవిష్యత్తు వైపు అడుగులు వేయడంలో, ప్రజల పాత్ర చాలా ముఖ్యమైనది. ప్రపంచ వ్యాక్సినేషన్ వారోత్సవం 2025 మనకు ఇదే స్ఫూర్తిని కలిగిస్తుంది. క్యాన్సర్ నివారణ సాధ్యమేమరియు అది ఒక సులభమైన వ్యాక్సిన్‌తో మొదలవుతుంది.

# వరంగల్ సభకు కడ్తాల్ నుండి కదం తొక్కిన గిరిజన మహిళలు

## సభకు భారీగా తరలి రావాలని ఇంటి ఇంటికి తిరిగి బొట్టు పెట్టి ఆహ్వానించిన మహిళలు

కడ్తాల్(నేటి శుభోదయ): ఈనెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించబోతున్న బీఆర్ఎస్ 25వ రజతోత్సవ సభకు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి,లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ గిరిజన మహిళలు కదం తొక్కారు.కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో పోచమ్మ గడ్డ గ్రామపంచాయతీ నుండి ఇంటింటికి తిరిగి గడపగడపకు బొట్టు పెట్టి ప్రతీ మహిళ సభకు హాజరుకావాలని ఆహ్వానించారు.వరంగల్ సభకు కల్వకుర్తి నియోజకవర్గంలోని 212 తాండాల నుండి ప్రతీ గిరిజన సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ప్రతిజ్ఞ చేశారు.మళ్లీ కెసిఆర్ ను సీఎం చేసేంతవరకు తమ పట్టును విడబోమని గుర్తు చేశారు.తెలంగాణ రాకముందు



తాండలకు గుర్తింపు ఉండేది కాదని,కనీసం గుక్కెడు మంచినీళ్లు తాగుదామన్నా కూడా దొరకని పరిస్థితి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు.కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గిరిజనులకు ప్రత్యేక గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి,మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి మంచినీరు అందించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని అన్నారు.అంతేకాకుండా ఆరు శాతం ఉన్న రిజర్వేషన్లను 10% పెంచి అన్ని రకాలుగా ప్రోత్సహించిన కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని సూచించారు.దానితోపాటు తమ ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా చేసిన ఘనుడు కెసిఆర్ అని సూచించారు.ప్రస్తుత కాంగ్రెస్ పాలన చూస్తుంటే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ ప్రజలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నామో రేవంత్ సర్కార్ మళ్లీ ఇప్పుడు ఆ పరిస్థితులను పునరావృతం చేస్తుందని సూచించారు.అడుగులో అడుగేస్తూ అందరిని కలుపుకుంటూ కదం కదం తొక్కి తెలంగాణ రాష్ట్ర ప్రధాత ప్రియతమ నాయకుడు కెసిఆర్ ని మళ్లీ సీఎం చేసేంతవరకు అలుపెరగని పోరాటం చేస్తామని సూచించారు.

## 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు

### ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం,(నేటి శుభోదయ): ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్ లో సెక్షన్ 163 బి.ఎన్. ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు. ఏప్రిల్ 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉగ్రవాదుల మారణ కాండనుంచి కాపాడాలి




విజయవాడ ఏప్రిల్ 25 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): కాశ్మీర్ లో ఉగ్రవాదుల మారణకాండను మతసామరస్యాన్ని కాపాడాలని కోరుతూ విజయవాడలో సిపిఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. విజయవాడ లెనిన్ సెంటర్ లో జరిగిన ఈ ర్యాలీలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి. కాశీనాథ్, కే. శ్రీదేవి తదితరులు మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన ఉగ్రవాదానికి మతం లేదు, మారణ హోమమే ఉగ్రవాద స్వరూపం దాల్చి అమాయక ప్రజలను బలికొంటున్న ఉగ్రవాదాన్ని అంతమొందించాలన్నారు. టూరిస్టులపై మారణకాండను నివారించడంలో కేంద్ర పాలకుల వైఫల్యం, నిఘా వర్గాల లోపం కొట్టొచ్చినట్టు కనపడుతుందన్నారు. ఉగ్రవాదుల నుండి సామాన్యులను రక్షించటంలో మతాలకతీతంగా కాశ్మీర్ ప్రజలు చూపించిన తెగువ అభినందనీయమన్నారు. మారణకాండను వినియోగించుకుని రాజకీయంగా లబ్ధి పొందాలనే శక్తుల కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. ప్రజా ఉద్యమాలను అణిచివేయటంపై పాలకులు దృష్టి తప్ప, ఉగ్రవాదాన్ని అణిచివేయటంపై శ్రద్ధ లేదన్నారు. ఉగ్రవాదానికి మతం రంగు పులిమి, మతోన్మాదాన్ని రెచ్చగొట్టే కుట్రలను తిప్పి కొట్టాలని, మతసామరస్యం, పరమత సహనమే దేశానికి రక్ష అన్నారు. వేలాదిమంది టూరిస్టులు వస్తున్నా , వారికి భద్రత కల్పించడంలో జరిగిన వైఫల్యానికి కేంద్ర పాలకులు సమాధానం చెప్పాలన్నారు దేశ ప్రజలందరూ మతాలు, కులాలు, పార్టీలకతీతంగా ఉగ్రవాదాన్ని, మతోన్మాదాన్ని ఎదుర్కోవాలి, శాంతిని, సామరస్యాన్ని కాపాడాలని కోరారు. ఈ ర్యాలీలో సిపిఎం నేతలు బోయి సత్యబాబు, బి. రమణ రావు,పి.కృష్ణ, కే దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయి



ఖమ్మం, (నేటి శుభోదయ): శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి సాధారణ తనిఖీలలో భాగంగా డీప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ. డాక్టర్ సైదులు, పిఓ ( ఎన్ విబిడిసిపి) డాక్టర్ వెంకట రమణ తో కలసి సురక్ష ఆసుపత్రి ని సందర్శించి తనిఖీలు చేశారు. తొలుత ఓ.పి., ఐ.పి. రిజిసర్లు చెక్ చేసి ఫీజులు ఎంత వసూలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం





అపరేషన్ థియేటర్, వార్డులను పరిశీలించారు. రోగులకు అందించిన సేవలను అడిగి తెలుసుకొన్నారు. ఆసుపత్రి కి అన్ని అనుమతులను పరిశీలించి స్టాఫ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆఫీస్ కు తెలియచేయాలని ఆదేశించారు. జిల్లా లో అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ లేకుండా నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరల వస్తానని అప్పటివరకు అన్ని విభాగాలు, రిజిస్టర్లు, ల్యాబ్, పద్దతి ప్రకారం ఉంచాలని లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని చెప్పారు.అన్ని వివరాలతో నోటీసు పంపుతామని రెండు రోజులలో వివరణ ఇచ్చి సరి చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐటి మంత్రి సోదరుడు శ్రీను బాబు





మంథని, ఏప్రిల్-25 (నేటి శుభోదయ దినపత్రిక): మంథని నియోజకవర్గం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మల్హర్ రావు మండలం కొండంపేట గ్రామంలో శుక్రవారం (పాక్స్) పిఎసిఎస్ అధ్వర్యంలో ప్రారంభించిన వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీను బాబు. ఆయన మాట్లాడుతు.... రైతుల సంక్షేమమే ధ్యేయంగా,రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. వరి దాన్యం విక్రయించే రైతులందరికి కనీస మద్దతు ధరతో వరి దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ఘనంగా ఆరోహన్ 2025 టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు

ఖమ్మం, (నేటి శుభోదయ): ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఆరోహన్ 2025 పేరుతో టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను జె.యన్.టి.యు. రిటైర్డ్ ప్రొఫెసర్ కె.యమ్. లక్షణరావు, టెక్స్ స్కై సి.ఈ. ఒ. బత్తినేని స్వాతి, టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య, కళాశాల చైర్మన్ గుండాల కృష్ణలతో కలసి జ్యోతి ప్రజ్జలన కావించి ప్రారంబించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్షణరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కృతిమ మేధస్సు అన్ని రంగాలలో చొచ్చుకు పోతుందని కావున ఏ.ఐ.పై విద్యార్థులకు పూర్తి అవగాహన








అవసరం అని దానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు ఏ.ఐ. ఆధారితముగా మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు వారి సొందమవుతుందని తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు నూతన అవకాశాల కల్పనలో భాగంగా ఇన్ ఫోసిస్, ఐ.బి.యమ్. టాస్క్, ఐ.సి.టి. అకాడమి, మాంగో డిబి, హనీవెల్ తదితర ప్రముఖ కంపెనీలతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించటం కోసం ఇటివంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బత్తినేని స్వాతి మాట్లాడుతూ తాను యస్.బి.ఐ.టి కళాశాల పూర్వ విద్యార్థిని అని ఇప్పుడు ఈ కార్యక్రమానికి అతిధిగా రావడం ఆనందంగా ఉందన్నారు. యస్.బి.ఐ.టి విద్యార్థులు కమ్యూనికేషన్, సాంకేతిక




విషయాలలో చాలా నైపుణ్యం కలవారని అన్నారు. టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య మాట్లాడుతూ యస్.బి.ఐ.టి విద్యార్థులు ఎక్కువ మంది నూతన సాంకేతిక ఆవిష్కరణలలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉన్నారని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో పాటుగా ప్రముఖ బహుళజాతి కంపెనీలలో ఉన్నత స్థానాలే లక్ష్యంగా శ్రమిస్తున్నారని వారికి తగిన సహాయ సహకారాలు అందించడానికి టి.పి.ఒ. సెల్ ఎల్లపుడు సిద్ధంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను అంది పుచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్




కుమార్ మాట్లాడుతూ ఆరోహన్-2025 లో పలు సాంకేతిక పోటీలైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్, స్లైడ్ డిక్, కోడ్ స్ప్రింట్, సర్క్యుటిక్స్, క్విజ్తో పాటు నాన్ టెక్నికల్ పోటీలైన ట్రెజర్ హంట్, స్నాప్ సాట్ సాగా, ఫ్రైమ్ ఫ్లెక్స్ మొదలగు వాటిలో ఖమ్మం జిల్లాలోనే ఇతర కళాశాలల నుండి 69 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. చివరగా ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమెంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన

### వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

### వైరా మండల కేంద్రంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే

ఖమ్మం,(నేటి శుభోదయ): భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం వైరా మండల కేంద్రంలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే







మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహా రావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ





సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా




మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల తహసీల్దార్ కే.వి. శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సరస్వతి, వ్యవసాయ శాఖ అధికారిణి కరుణ శ్రీ, మునిసిపల్ కమీషనర్ వేణు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితో పాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , ఏప్రిల్ 25,( నేటి శుభోదయ): వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం చంద్రుగొండ పర్యటనలో భాగంగా స్థానికంగా ఉపాధి హామీ పథకం లో రైతు చేపల మడుగు తిరుపతి వ్యవసాయ క్షేత్రంలో 20/20 విస్తీర్ణంలో సుమారు రెండు లక్షల 25 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఫామ్ పౌండ్ నిర్మాణాలు కచ్చితంగా చేపట్టాలని దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ ఫామ్ పాండ్ లద్వారా చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర పంటగా చేపల పెంపకం, మునగ, అజోల్ల వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. అనంతరం కలెక్టర్ చేపలమడుగు నాగేంద్ర బాబు అనే రైతు ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరంలో సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి మునగ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు రైతుని అభినందించారు . ఈ సందర్భంగా కలెక్టర్ రైతుకు మునగ సాగు లో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పద్ధతులు గురించి వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరం పొలంలో 1000 మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. మునగ మొక్కలు నిటారుగా పెరగడం ద్వారా గాలి దుమ్ము వంటి సమయాల్లో మొక్కలు విరిగిపోయే అవకాశం ఉందని కాబట్టి చిన్న ముక్కలుగా ఉన్నప్పుడే తలవిరుపు చేపట్టాలని రైతుకు సూచించారు. మునగ సాగు వలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా లాభాలు ఆర్జించవచ్చని రైతులకు తెలిపారు.మునగ సాగు చాలా లాభసాటి మరియు పర్యావరణ అనుకూలమైన పంట అని అన్నారు.మునగ ఆకులు, కాయలు, విత్తనాలు, పూలు మరియు వేర్లు అన్నింటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ఇది చిన్న, సన్నకారు రైతులందరికీ ఒక మంచి ఆదాయ మార్గం, ఎందుకంటే దీనికి తక్కువ నీరు మరియు కూలీల అవసరం ఉంటుందని, అంతేకాకుండా, ఎరువులు, పురుగు మందులు కూడా ఎక్కువగా వాడాల్సిన అవసరం ఉండదు. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకుంటారు కాబట్టి , కాయలను సులభంగా, తకువ కాలంలోనే స్థానిక మార్కెట్లకు తరలించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చంద్రుగొండ తాసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులకు 25వేలు వేతనం ప్రకటించడం హర్షనీయం

విజయవాడ ఏప్రిల్ 25 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలోని కేశఖండనశాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కునాయిబ్రాహ్మణులు కృతజ్ఞతలు తెలిపారు.దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 25 వేల రూపాయల కనీస వేతనాలు అమలు చేసి జి. ఓ.నెంబర్ 130 ఇచ్చినందుకు గౌరవప్రదంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. తదనంతరం చంద్రబాబు బ్యానర్ కు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, ఆంధ్రప్రదేశ్ దేవాలయాల నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం




అధ్యక్షుడు జిడుగు అశోక్ కుమార్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు సురవరపు నాగరాజు, లంక రత్న రావు , మద్దిరాల గంగాధర్ , నిడమానూరి రమేష్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర సీనియర్ నాయకులుదాలిపర్తిధనవంత్రి,ఉప్పుడిరాము , ఆకునూరు సుబ్బారావు, రీమ్మనపూడిబ్రహ్మేశ్వరరావు, గుంటుపల్లి ఉమామహేశ్వరరావు , కానుమోలు సురేష్ , తరిగొప్పల హుస్సేన్ , ఈదర త్రినాథ్ , అలాగే దుర్గగుడి కేశఖండన శాల సంఘ నాయకులు ఇంటూరి శ్రీనివాసరావు, వేల్పూరు శ్రీనివాసరావు, పమ్మి నరేష్, పమ్మి నాగేశ్వరావు, పిఠాపురపు ఉమాశంకర్, భట్టిప్రోలు అమర్నాథ్ , మరగంటి రవి, పమ్మి అప్పారావు , ఇంటూరి బలరాం,%%. కృష్ణ , కైతే పల్లి వెంకట శ్రీనివాసరావు , కొడాలి తిరుపతి స్వామి , మరియు దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణ సోదరులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పాలాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నయా ఫాసిస్టు విధానాలపై పోరాటం

బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే విద్యార్థి నేతలపై వేటు

హిందూ, హిందుస్థానీ అంటూ పాఠ్యపుస్తకాలలో మార్పు

ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వీపీ సాను

జనం కోసం ప్రాణమిచ్చేవాడే నిజమైన హీరో :

సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి

ఖమ్మంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు

ఖమ్మం నగర వీధుల్లో ర్యాలీగా కదం తొక్కిన విద్యార్థులు




ఖమ్మం,(నేటి శుభోదయ): నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను తెలిపారు. హిందూ హిందుస్తానీ అంటూ కేంద్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో మార్పులు తీసుకొస్తుందని అన్నారు. బీజేపీ, మోడీకి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్




చేస్తుందన్నారు. వేలాది మంది కోసం పోరాడేవాడే నిజమైన హీరో అని సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి అన్నారు. ఖమ్మంలో మూడు రోజులపాటు కొనసాగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్. మూర్తి అధ్యక్షతన శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీనికి ముందు కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వీపీ సాను మాట్లాడారు. కాశ్మీర్లో పర్యాటకులపై దాడికి భద్రత వైఫల్యమే కారణమని పేర్కొన్నారు. పార్లమెంటు మొదలు పుల్వామా వరకు అనేక చోట్ల ఉగ్రదాడులు జరుగుతున్నాయని, ప్రధానిగా మోడీ, హోం మినిస్టర్ గా అమిత్ షాకు కొనసాగే అర్హత లేదన్నారు. పెహల్ గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చారంటే ఇది పూర్తిగా భద్రత వైఫల్యమేనన్నారు. నరేంద్ర మోడీ, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడారని యూనివర్సిటీ విద్యార్థి నేతలపై వేటు వేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ హెచ్ సీయూ భూముల కాజేస్తున్నారన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై దేశద్రోహం కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. టీఐఎస్ఎస్ రీసెర్చ్ స్కాలర్ రాందాస్ పై రెండేళ్ల వేటు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. నయా ఉదారవాద విధానాలు పెట్రేగుతున్నాయని చెప్పారు. కశ్మీరీ ప్రజలపై ఆర్ఎస్ఎస్, హిందుత్వ మతోన్మాద శక్తులు దాడి చేస్తున్నాయన్నారు. ఫాసిస్టు, మతోన్మాద విధానాలను రూపుమాపాలని కోరారు.



## పోరాటాలకు ఏకైక మార్గం చైతన్యం : మాదాల రవి




పోరాటాలకు చైతన్యం ఏకైక మార్గమని సినీ నటుడు, నిర్మాత డాక్టర్ మాదాల రవి అన్నారు. అభ్యుదయ శక్తులు ఐక్యం కావాలని, వామపక్షాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాల ఖిల్లా ఖమ్మం జిల్లాకు రెడ్ సెల్యూట్ అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. చదువు ఎందుకు? చదువు ఎందుకు?? చదువు ఎందుకురా..??? నలుగురిలో దీపమై నిలిచేందుకు రా..! అంటూ ఉర్రూతలూగించారు. వేలాది మంది కోసం ప్రాణమిచ్చే వాడు నిజమైన హీరో దాస్య శృంఖలాల నుంచి దేశానికి విముక్తి కల్పించిన భగత్ సింగ్, ప్రపంచ విప్లవాన్ని ముందుకు నడిపిన చే గువారా బడుగు జీవుల కోసం పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన హీరోలని వ్యాఖ్యానించారు. ఒక్క రూపాయి కూడా పంచకుండా ఎంపీ, ఎమ్మెల్యేలు ఎప్పుడు ఎన్నికవుతారో ఆరోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టని పేర్కొన్నారు. కళ కళ కోసం కాదు కాసుల కోసం కాదు. సమాజ చైతన్యం కోసమని 'ఎర్రమల్లెలు' పూయించిన మాదాల రంగారావు ప్రజానాట్యమండలి నుంచి వచ్చిన వారేనని చెప్పేందుకు గర్వపడుతున్నానని అన్నారు. ప్రజా కళాకారుడు సమాజానికి పట్టిన జబ్బును వదలగొట్టాలి అని పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో గరికపాటి రామ్మోహన్ రావు నిర్మించిన పుట్టిల్లు సినిమా ఈ కోవలోనిది అని చెప్పారు. భగత్ సింగ్ లాంటి మహోన్నత వ్యక్తులు ఇంట్లో పుట్టొద్దనే సమాజ ధోరణిలో ఎస్ఎఫ్ఐ మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. శ్రమజీవుల రక్తం నుంచి ఎర్ర జెండా పుట్టింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని స్పష్టం చేశారు. ఏ వ్యవస్థ మారాలన్నా సాంస్కృతిక విప్లవం రావాలని పిలుపునిచ్చారు.




## ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: టి నాగరాజు

విద్యా రంగంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర




కార్యదర్శి టి. నాగరాజు అన్నారు. విశ్వవిద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్రంలో 1800 పాఠశాలలు ఏకో ఉపాధ్యాయులతో కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 4 వేల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆరేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ చేయాలన్నారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు కాకుండా అడ్డుకోవాలన్నారు. కొత్త నిర్ణయాలతో పోరాటాలకు వెళ్లాలని ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ ఐవీ రమణారావు, రిసెప్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు రవిమారుత్ సూచించారు. అధ్యయనం కొరవడితే తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతుందని హెచ్చరించారు. అధ్యయనం లేకుంటే సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టలేమని అన్నారు. ఈ బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్, విద్యావేత్తలు మువ్వా శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, తుడుం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వీధుల్లో కదంతొక్కుతూ ర్యాలీ

ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఖమ్మం నగర వీధుల్లో విద్యార్థులు కదం తొక్కుతూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్ మీదుగా మహాసభల ప్రాంగణం భక్త రామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జెండాలు, భగత్ సింగ్, చే గువారా ప్లకార్డులు, కోలాటం, డప్పు నృత్యాలు, కోయ కళాకారుల రేల నృత్యాలతో ఆద్యంతం ఆకట్టుకునేలా ప్రదర్శన సాగింది. బహిరంగ సభ అనంతరం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు భోజనాలు వడ్డించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి జెండా ఆవిష్కరించటంతో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

## ట్రైబల్స్ హక్కుల కోసం పోరాడుదాం మరి మాకు కంచ సంపదని మనం కాపాడుకుందాం

కార్పోరేట్,పాలక శక్తుల దాడులను తిప్పికొడదాం.

ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో ప్రదర్శన-సదస్సు-భద్రాచలం.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, ఏప్రిల్ 25,( నేటి శుభోదయ):అఖిల భారత ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో అభ్యుదయ గిరిజన సంఘం భవన్ లో జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మోకాళ్ళ రమేష్ అధ్యక్షత వహించారు. ఏఐటిఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం ప్రధాన వక్తగా మాట్లాడాడు. రాజ్యాంగంలో-చట్టాలలో గిరిజనులకు ఉన్న హక్కుల అమలు కోసం మరిన్ని హక్కులు, సౌకర్యాలను సాధించుటకు ట్రైబల్స్ అందరినీ ఐక్యం చేసి వాటి అమలు చేయించుటకు ఏఐటిఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. గిరిజన సమూహాల మధ్య ఉన్న తేడాలు లేదా విభేదాలను మిత్ర వైరుధ్యంగానే భావిస్తున్నాం. హిందుత్వ




వాదులు, కార్పొరేట్ కంపెనీ యజమానులతో కుమ్మకు అయ్యి అడవిలోని ఖనిజాలం తో పాటు ఇతర సంపదలను దోచుకుపోతున్నారు. ఎదురు తిరిగితే "కగార్"పేరుతో ఆడ, మగ తేడా లేకుండా పోచపోతలకు దిగుతున్నారు. ఈ దుర్మార్గాలను నిలవరించాలి అంటే ట్రైబల్స్ అందరూ ఐక్యమై గిరిజన ఉద్యమాలను నిర్మించాలని అందకు ఏఐటిఎఫ్ బాధ్యతే తీసుకుంటుందని సత్యం తెలిపారు. ఏఐటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ 2022 అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. గత ప్రభుత్వాలు చేసిన చట్టాలను రద్దు పరచి-కార్పొరేటర్లకు దోచిపెట్టడమే బిజెపి కర్తవ్యం గా ఎంచుకున్నదని 2022 నియమాలను రద్దు చేయకపోతే బిజెపి తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. గిరిజన సంక్షేమ పరిషత్ ( జి ఎస్ పీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ముర్ర వీరభద్రం మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని తెగలను ఓట్ల కోసం ఎస్టి జాబితాలో చేర్చారని వారిని ఈ జాబితాల నుండి తొలగించాలని తెలిపారు. ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకులు జి.సక్రు మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య ఉన్న మిత్ర వైరుధ్యాలను పరిష్కరించుకుంటూ నే, గిరిజన తెగలకు శత్రువులైన కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయుడు వేట్ల శాంతన్ కుమార్ రెడ్డి, ఏఐటిఎఫ్ రాష్ట్ర నాయకుడు మోకాళ్ళ మురళీకృష్ణ,ఈసం కృష్ణ,ఏఐటిఎఫ్ జిల్లా నాయకులు బుద్రా తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన: గోదావరి బ్రిడ్జ్ అయ్యప్ప టెంపుల్, బస్టాండు, అంబేద్కర్ సెంటర్ మీదుగా గిరిజన సంఘం భవనం వరకు జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు చింత ఉదయ్ చింత రజిత జిల్లా నాయకులు కుంజ భూద్ర, సున్నం భూలక్ష్మి, పెంటన్న ఈసం కృష్ణ, చంద్రకళ, కొట్టెం రాధ, సురేష్...... నాయకత్వం వహించారు.

# రాజకీయాల్లోకి బాలయోగి...!

త్వరలోనే ప్రధాన పార్టీలోకి.

పార్టీ పెద్దల సమక్షంలో చేరిక.

విద్యావేత్తగా, జర్నలిస్టుగా సుదీర్ఘ అనుభవం.

30 ఏళ్ల పాటు క్రీడా సేవలు.

జిల్లాలో పెద్ద ఎత్తున పరిచయాలు.

బాలయోగి చేరిక పార్టీకి మేలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం , ఏప్రిల్ 25,( నేటి శుభోదయ): విద్యావేత్తగా, జర్నలిస్టుగా, క్రీడ నిర్వాహకుడిగా సుదీర్ఘ అనుభవం కలిగిన భద్రాచలంకు చెందిన తోటమల్ల బాలయోగి రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు వినికిడి. భద్రాచలాని కి చెందిన పార్టీకి చెందిన సీనియర్ నేత ఆశీస్సులతో త్వరలోనే ఓ ప్రధాన పార్టీలో చేరేందు కు సమాలోచనలు జరుపుతున్నట్లు తెలిసింది. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలతో ఆయనకు సంబంధాలు ఉన్నాయి. చక్కని పరిచయాలు కలిగిన బాలయోగి చేరికతో ఆ పార్టీ మరింత బలోపేతం కావడం ఖాయంగా స్పష్టమవుతోంది. పార్టీ పెద్దల సమక్షంలోనే బాలయోగి పార్టీలో చేరనున్నట్లు ప్రచారంలో ఉంది.

## బాలయోగి రాజకీయ రంగ ప్రవేశం :

భద్రాచలం పట్టణానికి చెందిన తోటమల్ల బాలయోగి జిల్లా వాసులకు సుపరిచితులు. లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా దాదాపు పాతికేళ్ల పాటు పని చేశారు. ఇతని వద్ద చదువుకున్న విద్యార్థిని,విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉన్నారు. పలు ప్రధాన దినపత్రికల్లో పాత్రికేయునిగా కూడా సుదీర్ఘ కాలం పాటు పనిచేయడంతో జిల్లా వ్యాప్తంగా బాలయోగికి చక్కని పరిచయాలు ఉన్నాయి. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. మరోవైపు మన్యంలో మూడు దశాబ్దాల పాటు క్రీడా ప్రగతికి కూడా బాలయోగి పాటుపడ్డారు.నెహ్రూ కప్ క్రికెట్ వ్యవస్థాపకునిగా 1994 నుంచి భద్రాచలం పట్టణంలో నెహ్రూ కప్ క్రికెట్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీల నిర్వహణ ద్వారా వేలాదిమంది యువతి, యువకులు క్రికెట్ లో నైపుణ్యం సాధించేందుకు దోహదపడ్డారు. ఆచార్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ఇవ్వడం, విద్యలో ప్రతిభ చాటుతున్న పిల్లలకు ప్రోత్సాహకాలు అందించి తనదైన శైలిలో సేవ చేస్తున్నారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ కళాశాల విద్యా ప్రగతికి పాటుపడుతున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా బాలయోగి చురుకుగా పాల్గొన్నారు.ఆయన పాటల రచయిత. గాయకుడు కూడా. ఏజెన్సీలో అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం ప్రదర్శనలు కూడా ఇచ్చిన కళాకారులు కూడా. పలు లఘు చిత్రాల్లో కూడా నటించారు.

## ప్రాథమిక విద్య నుంచే విద్యార్థి సంఘం నేతగా ...

తోటమళ్ళ బాలయోగి ప్రాథమిక విద్యాభ్యాసం ఆలుబాక వెంకటాపురం మండలంలో సాగింది. 6 నుంచి 10 వరకు భద్రాచలం కొర్రాజుల గుట్ట స్కూల్లో చదువుకున్నారు. ఇంటర్, డిగ్రీ భద్రాచలం ప్రభుత్వ కళాశాలలో చదువుకున్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో చదువుకున్నారు. డిగ్రీ,పీజీలో బాలయోగి చదువులో ప్రథమ శ్రేణిలో నిలిచి బంగారు పతకం స్వీకరించారు. ఇప్పటికీ బాలయోగిని గోల్డ్ మెడలిస్టు బాలయోగి అని పిలుస్తుండటం గమనార్హం. పాఠశాల స్థాయినుంచే బాలయోగి విద్యార్థి సంఘం నేతగా ఎదిగారు. కొర్రాజుల గుట్ట స్కూల్ ఎన్నికల్లో స్కూల్ లీడర్ గా గెలిచి చిన్నప్పుడే తన ప్రతిభా పాటవాలు చాటారు. 1990లో కల్చరల్ సెక్రటరీగా, 1991లో జనరల్ సెక్రెటరీగా 1992 లో భద్రాచలం కొర్రాజుల గుట్ట స్కూల్లో ఎస్.పి.ఎల్ గా బ్యాలెట్ ఎన్నికల్లో గెలుపొందారు. ఇంటర్, డిగ్రీలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో కీలక నేతగా పనిచేశారు. 2013 స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం జడ్పిటిసి స్థానం ఎస్సీ జనరల్ కి రిజర్వుడు కాగా బాలయోగి టిడిపి నుంచి టికెట్ ఆశించి నామినేషన్ వేసి బీఫామ్ రాకపోవటంతో ఆ ఎన్నిక నుంచి వైదొలిగారు.

## చర్ల నుంచి లెక్చరర్ గా ప్రస్థానం ...

తన 23వ ఏటనే చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర కాంట్రాక్టు లెక్చరర్ గా జాయిన్ అయి 10 ఏళ్లపాటు సేవలు అక్కడ సేవలందించారు. చర్ల కళాశాల విద్యా ప్రగతికి ఎంతగానో పాటు పడ్డారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు సంవత్సరాల పాటు హిస్టరీ గెస్ట్ లెక్చరర్ గా సేవలు అందించారు.మదర్ తెరిసా డిగ్రీ కళాశాలలో ఏడేళ్ల పాటు హిస్టరీ లెక్చరర్ గా, మూడేళ్ల పాటు ప్రిన్సిపాల్ గా పని చేశారు. ప్రస్తుతం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో నాలుగేళ్ల నుంచి చరిత్ర అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్నారు. భద్రాచలం గురుకుల కళాశాల ప్రగతికి తనదైన శైలిలో పాటుపడ్డారు. బాలయోగి నాన్న తోటమల్ల వెంకట మాస్టర్ రిటైర్డ్ ప్రభుత్వ హెడ్మాస్టర్. భద్రాచల నియోజకవర్గంలోని భద్రాచలం, చర్ల, వెంకటాపురం, వాజేడు తదితర మండలాల్లో టీచరుగా పని చేశారు. ఏజెన్సీ ప్రజలతో వారి నాన్నకు చక్కని సంబంధాలు కలిగి ఉన్నాయి. పెద్ద సోదరుడు తోటమల్ల రమేష్ బాబు పాత్రికేయుగా పనిచేయడంతో తనకు కూడా పెద్ద ఎత్తున ఏజెన్సీ ప్రజలతో పరిచయాలు కలిగి ఉన్నాయి. మరో సోదరుడు తోటమల్ల సురేష్ బాబు ప్రభుత్వ టీచర్. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో తనకు కూడా చక్కని పరిచయాలు ఉన్నాయి. ఉపాధ్యాయ యూనియన్ లో కీలక పాత్ర పోషిస్తున్నారు. బాలయోగి సతీమణి శాంతి ప్రియ ఇంగ్లీష్ అధ్యాపకురాలుగా భద్రాచలం గిరిజన గురుకులంలో ఐదేళ్లుగా పనిచేస్తున్నారు

# భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం

- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

ఏన్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే

ఖమ్మం, ఏన్కూరు, **(నేటి శుభోదయ):** భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తయారు చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మ వారి కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి భూమి హక్కుల చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు కట్టబెట్టింది అని, వాటిని భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. తహసిల్దార్




కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని, విఆర్ఓ వ్యవస్థ, అనుభవదారు కాలం మళ్ళీ వస్తుందని, భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు పరిగణలోకి తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. రైతాంగ భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని, హక్కుల రికార్డుల వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కరపత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ ఏ.డి. కరుణ శ్రీ, ప్యాక్స్ చైర్మన్ శెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ఏన్కూరు మండల తహసీల్దార్ సి.హెచ్. శేషగిరి రావు, ఎంపీడీఓ రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహా రావు, ఎంపీఓ జీవీఎస్. నారాయణ, పంచాయతీ సెక్రటరీలు, ఏ.ఈ.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## 'స్ఫూర్తి' సేవలు ప్రశంసనీయం : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### నిరుపేద విద్యార్థి తల్లిదండ్రులకు ఉన్నత విద్యాభ్యాసం కోసం చెక్ అందిస్తున్న జిల్లా కలెక్టర్



ఖమ్మం,(నేటి శుభోదయ): విద్యారంగంలో 'స్ఫూర్తి ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



జిల్లాలోని కామేపల్లికి చెందిన పేద విద్యార్థి తేజవత్ శ్రీనివాస్, కాన్పూర్ ఐఐటి లో విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందగా, ఆర్థిక పరిస్థితి కారణంగా ఆ కోర్సు చదివే అవకాశం లేకుండా పోవడంతో, అతని తల్లిదండ్రులు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కృతి కార్యక్రమానికి వెళ్లి అధికారులకు తన ఆవేదన తెలిపారు. ఆవేదన విన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సదరు విద్యార్థికి ఆర్థిక సాయం విషయమై జిల్లా విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్ కు బాధ్యతను అప్పగించారు. విద్యాశాఖ సీఎంఓ సూచన మేరకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు సదరు విద్యార్థికి ఐఐటి చదువు పూర్తయ్యేంతవరకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తామని ముందుకు వచ్చారు. దీంతో స్ఫూర్తి ఫౌండేషన్ అధికార ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ తరపున తొలివిడతగా రూ. 50 వేల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు.



ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ చైర్మన్ శ్రీవ్యాల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తున్న సహకారాన్ని, సేవలను లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను ఇతర సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వపరంగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నిరుపేద విద్యార్థికి సకాలంలో సాయం అందేలా కృషిచేసిన విద్యాంజలి జిల్లా నోడల్ అధికారి అయిన జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎమ్ఓ) యలగందుల రాజశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, బైర్ల వెంకటేశ్వర్లు, శిరసాని ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి నిరసన వ్యక్తం చేసిన జగ్గంపేట ముస్లిం సోదరులు



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఏప్రిల్ 25( నేటి శుభోదయ): పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా కాకినాడ జిల్లా జగ్గంపేటలోని సున్ని జామియా మసీద్ లో శుక్రవారం మధ్యాహ్నం నల్ల రిబ్బన్లు, జండాలతో ముస్లింలు సోదరులు నిరసన వ్యక్తం చేశారు.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ గఫూర్ ఆధ్వర్యంలో కాశ్మీర్ లో టూరిస్ట్ భారతీయులను కాల్చి చంపిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్ ఏ గఫూర్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం లక్ష్కరయ్య తోయబా, మిల్టెంట్లు,పాకిస్తాన్ తీవ్రవాదులు భారతీయ విహారయాత్రికులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు తీసిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన భారతీయులందరికీ కుల, మతాలకు అతీతంగా భారతీయులుగా ప్రగాఢ సంతాపం, సానుభూతిని వ్యక్తం చేశారు. పాకిస్తాన్ తీవ్రవాదులు చేసిన ఈ యొక్క దాడిని ఇండియన్ ముస్లింలుగా మేమంతా ఖండిస్తున్నామన్నారు. పాకిస్తానీ మీద పోరాడడానికి ఇండియన్ ముస్లిం గా మేమంతా సిద్ధంగా ఉన్నామన్నారు.. ప్రతి కుటుంబం నుంచి ఒక ముస్లిం కుర్రవాడిని ఇచ్చి పాకిస్తానీలను మట్టు పెట్టడానికి, పాకిస్తాన్లో చొరబడడానికి సిద్ధంగా ఉన్నామని జగ్గంపేట ముస్లిం సోదరుల తరపున తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు పట్ల ఎంత కఠినంగా వ్యవహరించినా ముస్లీం సమాజమంతా వెనుకుంటుందని వెల్లడి.. ఈ కార్యక్రమంలో సున్ని జామియా మస్జిద్ కమిటి అధ్యక్షులు షేక్ ఆరిఫ్, ఉపాధ్యక్షులు డాక్టర్ బాషా,సెక్రటరీ షేక్ రెహమాన్,జాయింట్ సెక్రటరీ యమ్.డి.ఇబ్రహీం,ట్రెజరర్ షేక్ మొహీద్దీన్,సభ్యులు షేక్ వలీ,యమ్.డి. ఖాజా,షేక్ ఖాజు మోహీద్దీన్,షేక్ దాదా,యమ్.డి. ఖలీల్,షేక్ అలీషా,షేక్ నన్ను,షేక్ మీరాషా తదితరులు పాల్గొన్నారు..

## క్రీడా వికాస కేంద్రం(ఇండోర్ స్టేడియం) ను పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 25(నేటి శుభోదయ): క్రీడలు ద్వారా మానసిక ఉల్లాసం, శరీర ధ్రాడత్వం తో పాటు భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు కూడా సాధించవచ్చని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ రెండు కోట్ల రూపాయలతో గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టి 80% పనులు పూర్తి చేస్తే గత వైసిపి ప్రభుత్వం చేతకానితనంతో నిర్లక్ష్యంగా వదిలేసిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు.




శుక్రవారం మధ్యాహ్నం గోకవరం రోడ్ లోని క్రీడా వికాస కేంద్రంను ఆయన పరిశించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులను స్పోర్ట్స్ డిపార్ట్మెంట్, జిల్లా క్రీడా వికాస కేంద్రం వారిని కూడా ఈ స్టేడియం యొక్క స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ కు సాప్ డిపార్ట్మెంట్ వారు వివరాలు తెలియజేస్తూ 40 లక్షల రూపాయలతో పై రూఫ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫ్లోరింగు, పెయింటింగు, టైల్స్, కిటికీలు, డోర్లు, బోరు, సెప్టిక్ ట్యాంకో నిర్మాణం చేశామని ఇంకో 60 లక్షలు ఉంటే కాంపౌండ్ వాల్, గేట్, వుడ్ వర్క్ పూర్తి చేసి ప్రారంభోత్సవం తీసుకువచ్చని అన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జగ్గంపేట ప్రాంత క్రీడాకారులందరికి ఇండోర్ స్టేడియం ఉపయోగపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని 80 శాతం పనులు పూర్తయ్యాక ప్రభుత్వం మారడం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడంతో మళ్లీ కూటమి ప్రభుత్వం రావడం మిగిలి ఉన్న పనులన్నీ పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, కోర్పు సాయి తేజ, మండపాక అప్పన్న దొర, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, యల్లమిల్లి మాజీ సర్పంచ్ బూర ప్రసాద్, మారిశెట్టి రాధా, నలమాటిఆనంద్, రాయి సాయి, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రణరంగంగా మారిన బీజాపూర్ ప్రాంతం

### వడదెబ్బకు గురైన సుమారు 40 మంది భద్రత జవాన్లు
### 96 గంటలుగా సాగుతున్న బుల్లెట్ల మోత
### హెలికాప్టర్ నుండి బాంబు పేలుళ్లు
### తప్పించుకున్న హిడ్మా

ఖమ్మం, చింతూరు, (నేటి శుభోదయ): చతిస్గడ్ రాష్ట్రంలోని దట్టమైన అడవుల్లో గత నాలుగు రోజులుగా కోటిపల్లి, కోరేం గట్టు గుట్టల్లో మావో యిస్టులకు, భద్రతా బలగాల మధ్య హోరా హోరి కాల్పులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వారి వద్ద వున్న ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులను మట్టు పెట్టటానికి భద్రతబలగాలు నెలపై నుండి కాల్పులు ఆకాశం నుండి బాంబులు వేస్తూ భద్రతా బలగాలు ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టు అగ్రనేత హిడ్మా తప్పించుకున్నట్లు తెలిసింది. మావోయిస్టుల స్థావరాలను ఎలా ధ్వంసం చేసింది వీడియోలో కూడా భద్రత బుర్రలు బయటపెట్టాయని సమాచారం. వేసవి కాలం అవడంతో వేడి గాలులకు కొంతమంది తట్టుకోలేకపోయారని, సెర్చింగ్ ఆపరేషన్ లో పాల్గొన్న భద్రత బలగాలలో సుమారు 40 మంది డిహైడ్రేషన్కు గురయ్యారని వారిని హెలికాప్టర్ ద్వారా వెంకటాపురం తరలించినట్లు సమాచారం. మిగతావారు సెర్చ్ ఆపరేషన్ లో కొనసాగుతున్నట్లు తెలిసింది. భద్రాచలం ఏరియా ఆసుపత్రిని పరిశీలించిన సిఆర్పిఎఫ్ ఉన్నతాధికారులు. తెలంగాణ- చతిస్గడ్ రాష్ట్రాల మధ్య గల కొండల్లో గత నాలుగు రోజులుగా మావోయిస్టుల ఏరివేతకు ఆపరేషన్ కగార్ పేరుతో అడవిని అంత జల్లెడ పడుతుంది.


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
उत्तर–पश्चिम सब जोनल ब्यूरो
प्रेस वक्तव्य
25 अप्रैल, 2025

बीजापुर – तेलंगाना सीमा पर जारी 'घेराव–उन्मूलन सैनिक अभियान' को तुरंत रोकना चाहिए!
शांति वार्ता के लिए आगे आना चाहिए!!

सभी लोग चाहते हैं समस्या का समाधान शांति वार्ता के जरिए हो. शांति वार्ता के लिए हमारी पार्टी हमेशा तैयार है. हमारी पार्टी के केंद्रीय कमेटी ने भी शांति वार्ता को लेकर पत्र जारी किये थे. विश्वास का कमी को दूर करने के लिए हमारे तरफ से लगातार प्रयास जारी है. लेकिन सरकार का मंशा अलग दिख रहा है. शांति वार्ता के जरिए समस्या हल होने का संभावना रहने के बावजूद, सरकार दमन व हिंसा का प्रयोग से समस्या का समाधान के लिए प्रयास कर रहा है. इसी का नतीजा है बीजापुर–तेलंगाना सीमा पर एक बड़ा सैन्य अभियान को लांच किया गया. इस अभियान को तुरंत रोकना चाहिए, बलों को वापस लेना चाहिए.

हम सरकार से अनुरोध कर रहे हैं कि वार्ता के जरिए समस्या का समाधान का रास्ता अपनाये, अनुकूल माहौल बनावे. इस रास्ते से सकारात्मक नतीजा निकलेंगे. बंदूक के बल पर समस्या का समाधान के लिए सरकार द्वारा अमल किये जा रहे कगार सैनिक अभियान को एक महीने के लिए स्थगित करें. हमारे यह अपील पर सरकार की सकारात्मक प्रतिक्रिया का उम्मिद के साथ हम प्रतीक्षा करेंगे.

प्रभारी
रूपेश
उत्तर–पश्चिम सब जोनल ब्यूरो
भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)

భారీ ఎత్తున సైనిక చర్య చేపట్టినందువల్ల జవాన్లకు గాయాలైన, వడదెబ్బ తగిలిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి తమ సిబ్బందికి వైద్య సేవలు అందించడానికి సరిపోతుందా లేదా అని తెలుసుకోవడానికి శుక్రవారం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించారు. ఇది ఇలా ఉండగా మంత్రి కేదార్ కశ్యప్ 2026 మార్చ్ కి మావోయిజం అంతమవుతుందని అన్నారు. ఈ ఆపరేషన్ చారిత్రాత్మకం అని అభివర్ణిస్తూ, చత్తీస్గడ్ ఇప్పుడు నక్సలైజం రహిత రాష్ట్రంగా అభివృద్ధి చెందుతుందని, మండుతున్న వేడిలో తమ ప్రాణాలను పణంగా పెట్టే జవాన్లకు నా వందనం అని తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి.

### ఆపరేషన్ ఆపండి బాబోయ్ అంటున్న మావోయిస్టులు

౧- ఆపరేషన్ ఆపాలంటూ : మావోయిస్టులు శుక్రవారం సాయంత్రం నార్త్ వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేష్ పేరుతో ఒక ప్రకటన విడుదల చేశారు. బీజాపూర్ తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న ముట్టడి నిర్మూలన సైనిక చర్య తక్షణమే నిలిపివేయాలని కోరారు. శాంతి చర్చలకు ముందుకు రావాలని, చర్చల ద్వారా సమస్యను పరిష్కారం కావాలని, అందరూ కోరుకుంటున్నారని, దా పార్టీ శాంతి ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని తెలిపారు. కేంద్ర కమిటీ కూడా లేఖలు విడుదల చేసినట్లు తెలిపారు. విశ్వాసరాహిత్యాన్ని తొలగించేందుకు తమ వైపు నుంచి నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అయితే ప్రభుత్వ ఉద్దేశం వేరేలా ఉందని, శాంతి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే అవకాశం ఉన్నప్పటికీ, అణచివేత హింసకాండ ద్వారా సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అని ఆరోపించారు దీని ఫలితంగా బీజాపూర్- తెలంగాణ సరిహద్దుల్లో భారీ సైనిక ఆపరేషన్ ప్రారంభమైందన్నారు. ఈ ప్రచారాన్ని వెంటనే ఆపాలని, బలగాలను ఉపసంహరించుకోవాలని, అనుకూల వాతా వరణం, కల్పించాలని, ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు. తుపాకితో సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న కగార్ సైనిక్ ప్రచారాన్ని ఒక నెలపాటు వాయిదా వేయాలని తన విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూల స్పందన కోసం ఎదురుచూస్తున్నట్లు రూపేష్ ప్రకటనలో తెలిపారు. చత్తీస్గడ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి మరి.

## యు కొత్తపల్లి లో టీటీడీ కళ్యాణ మండపం కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట, యు కొత్తపల్లి ఏప్రిల్ 25 (నేటి శుభోదయ): పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండల హెడ్ క్వార్టర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, టీటీడీ పాలక మండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మంగళ వాయిద్యాలతో, వేద పండితుల మంత్రోచ్చారణతో ఘనంగా స్వాగతం పలికి అనంతరం భూమి పూజ చేసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్య పంతం నానాజీ, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మ రెడ్డి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా (జనరల్ సెక్రెటరీ) కేతు మాల్యాద్రి రెడ్డి నియామకం

### కేతును అభినందించిన వైసిపి శ్రేణులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా (జాయింట్ సెక్రెటరీ) కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు కేతు మాల్యాద్రి రెడ్డి ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కేతు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి వైయస్ జగన్మోహన్ రెడ్డి సముచిత స్థానం కల్పిస్తాడని ఆయన అన్నారు. భవిష్యత్తు ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో విజయ డంకా మోగించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి కి వైసీపీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్

### జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 25 (నేటి శుభోదయ): ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రజా దర్బార్



నిర్వహించినట్లుజగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూ ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ద్వారా అందించే రుణాలపై అవగాహన కార్యక్రమం



పులిచెర్ల,ఏప్రిల్ 25 ,(నేటి శుభోదయ):- పులిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు ఆడిటర్ హరికృష్ణ ఆధ్వర్యంలో రైతులకు పి ఎ సి ఎస్ ద్వారా అందించే రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సేవలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉంటున్నాయని అన్నారు. సొసైటీలో లభించే రుణాలు,రైతులకు అందించే సేవలు, రుణాల కోసం కావలసిన పత్రాల గురించి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాణి, సీఈవో సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ వెంకటరమణ,ఏవో హరిప్రసాద్,రైతు సేవా కేంద్రం సిబ్బంది, సొసైటీ సిబ్బంది శేఖర్, చాన్ భాష, ఖాతాదారులు,రైతులు, కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగన్నగూడెం శివాలయానికి లక్ష రూపాయల విరాళం

### ఆళ్ల వెంకట గోపాలకృష్ణ దంపతులు



విస్సన్నపేట:(నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): సింగన్నగూడెంలోని పురాతన శివాలయం పునః నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన 'ఆళ్ళ' దంపతులు,ఈ సందర్భంగా సింగన్నగూడెం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు కృష్ణాజిల్లా బాపులపాడు మండలం,రంగన్నగూడెం శివారు సింగన్నగూడెం



గ్రామంలో 300 సంవత్సరాల క్రితం శ్రీగంగాపార్వతీ సమేత శ్రీసోమేశ్వర స్వామివార్ల దేవస్థానం(శివాలయం)ఆనాటి జమిందార్లు నిర్మించటం జరిగింది. ఈ దేవాలయం ప్రస్తుతం వీరవల్లి-వట్టిగుడిపాడు ఆర్ అండ్ బి రోడ్డు పక్కన శిధిలావస్థలో పల్లపుభూమిలో ఉన్న నేపథ్యంలో సింగన్నగూడెం గ్రామస్థులు రాజకీయాలకు అతీతంగా పునఃనిర్మాణ కమిటీని ఏర్పాటు చేసుకుని దానిని అభివృద్ధి చేయటానికి ఒక సంవత్సరం క్రితం ప్రారంభించి విశేషంగా కృషి చేస్తున్నారు. ఈరోజు ఉదయం రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు,మాజీ సర్పంచ్ మణికృష్ణ దంపతులు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకుని అనంతరం లక్ష రూపాయల విరాళాన్ని పునఃనిర్మాణ కమిటీ అధ్యక్షులు కొట్టే రాజకోటేశ్వరరావు,గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు,రంగన్నగూడెం నీటి సంఘం ఉపాధ్యక్షులు బత్తులు సాంబశివరావుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుతో మాట్లాడుతూ 300 సం.ల క్రితం నిర్మించిన ఈ శివాలయానికి అప్పటి జమిందార్లు 60 సెంట్ల స్థలాన్ని అర్చకులకు 13 యకరాల వ్యవసాయ భూమిని దానంగా ఇచ్చారని,ప్రస్తుతం ఈ దేవాలయాన్ని శ్రీశైలం దేవస్థానం స్థపతి ద్వారా పునః నిర్మాణానికి శాస్త్రోక్తంగా ప్లాను ఆమోదించి రు.54 లక్షల ఎస్టిమేట్ తో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 40 శాతం మాత్రమే నిర్మాణం పనులు పూర్తయ్యాయని ఈ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు,దాతలు చాలా వరకు సహకారం అందిస్తున్నారని,ఇంకా ఈ నిర్మాణం పూర్తవటానికి దాతలు, పారిశ్రామిక వేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు బత్తుల రామమోహనరావు,పర్వతనేని రాజబాబు,పల్లగాని వీరాంజనేయులు,కసుకుర్తి అర్జునరావు,గాలి రాకడరాజు, మరీదువెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల క్రాప్ లోన్ల కు వడ్డీ కట్టించుకుని కొత్త లోన్లు రెన్యువల్ చేయాలి: సిపిఐ నాయకులు



యాడికి ఏప్రిల్ 25 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ అనంతపురం జిల్లా యాడికి మండలంలోని రైతులు అతివృష్టి అనావృష్టి కారణాల వల్ల రైతుల పంటలు సాగుచేసి తీవ్రంగా నష్టపోయారని ఖరీఫ్ పంట రుణాలు రెన్యువల్ చేయడానికి మండలంలోని రైతులందరికీ నాలుగు శాతం వడ్డీ కి లోన్ కట్టించుకోవాలని రైతులకు క్రాఫ్ లోన్లు రెన్యువల్ చేయాలని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఎకరానికి 50,000 చేసి రైతులకు వడ్డీ కట్టించుకుని భూమి ఉన్న ఎడల క్రాఫ్ లోన్ పెంచి రైతులకు న్యాయం చేయాలని యాడికి కెనరా బ్యాంకు మేనేజర్ కు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ నాయకులతో కలిసి డిమాండ్ చేశారు. రైతులకు అగ్రికల్చర్ గోల్డ్ లోన్లు పూర్తి మొత్తం కట్టించుకోకుండా రెన్యువల్ చేయాలని బ్యాంకు రైతులకు రక్షణ కల్పించే విధంగా తోడ్పడాలని బ్యాంకు ఉన్నతాధికారులను సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి వెంకటస్వామి, చేనేత మండల సహాయ కార్యదర్శి చారు ఆంజనేయులు, సిపిఐ సీనియర్ నాయకులు పుట్లూరు నరసింహులు, వెంకటరమణ సురేష్ తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



(నేటి శుభోదయ): 25 పల్నాడు జిల్లా కారంపూడి: పల్నాడు జిల్లా, కారంపూడి మండల కేంద్రమైన బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న కోనేటి. కావ్య శ్రీ ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలలో పల్నాడు జిల్లాలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.. దీంతో కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం కారంపూడి పట్టణంలోని కావ్య శ్రీ ఇంటికి .. స్వయంగా ఆయన వెళ్లి కావ్య శ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ కావ్య శ్రీ, చదువుకి అయ్యే ఖర్చు మొత్తం.. ప్రభుత్వం బరాయిస్తుందని కలెక్టర్ కుటుంబానికి భరోసా కల్పించారు. ఇంకా ఉన్నత చదువుల్లో మంచి మంచి ఫలితాలు సాధించి .. తమ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, గురజాల ఆర్డీఓ మురళి ,మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ టు రవికుమార్, తాహసిల్దార్ వెంకటేశ్వర నాయక్, ఎంపిడిఓ గంట శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అనంత శివ , తదితర స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు .

## ఉత్తమ ఎంపీటీసీ గా అవార్డు అందుకున్న ఆకుపాటి వెంకటేష్

### ఆకుపాటిని అభినందించిన టిడిపి శ్రేణులు,మిత్రులు




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఎంపీటీసీ గా ప్రకాశం జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు, పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ఎన్నికయ్యారు. శుక్రవారం మల్లయ్యలింగం భవన్ లో జరిగిన పంచాయతీరాజ్ వేడుకల్లో




పంచాయతీ రాజ్ వ్యవస్థాపక జాతీయ ప్రధాన కార్యదర్శి వీరభద్ర చారి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీటీసీ గా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ పామూరు పట్టణంలో రెండవ ఎంపీటీసీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో సిమెంటు రోడ్ల నిర్మాణం ,మౌలిక వసతులు, మంచినీటి సమస్య లను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవార్డుకి ఎంపికైన జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంపీపీలు ,జడ్పిటిసిలు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు




## సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ గా బండారు శరత్ బాబు....!

### 27 మందితో నూతన కమిటీ ఎన్నిక......



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం , ( నేటి శుభోదయ),ఏప్రిల్ 25,: సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ గా బండారు శరత్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు స్థానిక చంద్రరావు భవనంలో గోపాలకృష్ణ నగర్ లో జరిగిన సిఐటియు 11వ మహా సభలో 27 మందితో నూతన పట్టణ కమిటీని ఎన్నుకోగా కన్వీనర్ గా బండారు శరత్ బాబును ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థి యువజన సంఘాలలో సుదీర్ఘకాలం పట్టణ డివిజన్ జిల్లా స్థాయిలలో పనిచేసిన శరత్ బాబు నీ సిఐటియు 11వ మహాసభలో సిఐటి పట్టణ కమిటీ సభ్యులుగా ఎంపీ నర్సారెడ్డి ఎర్రంశెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అంబోజిరత్నం నకిరేకంటి నాగరాజు అజయ్ కుమార్ సంద్ర భూపేంద్ర అప్పారి రాములను కోర్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోగా పట్టణ కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారం చేపట్టిన నాటినుండి ఒక్కొక్కటిగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కుల చట్టాల స్థానంలో కోడ్ లను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో కేంద్రం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్యం చేసి ఉద్యమిస్తామని అన్నారు. సంఘటిత అసంఘటిత కార్మికులను ఐక్యం చేసి పాలకుల విధానాలను ఎండకుడతామని స్పష్టం చేశారు. కార్మిక సంఘాలను ఐక్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు ఉద్యమిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేంతవరకు దశల వారి ఉద్యమాలు చేస్తామని అని సందర్భంగా స్పష్టం చేశారు. భద్రాచలంలో ఇసుక ర్యాంపు లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు పనులు దొరకక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే భద్రాచలం కేంద్రంగా ఇసుక ర్యాంపు నీ ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు కొలగని బ్రహ్మాచారి నాయకులు గడ్డం స్వామి తో పాటు 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు

## పకృతి వ్యవసాయంతో పంటలు పండిస్తున్న పాలచర్ల నాగేంద్ర చౌదరికి ఆదర్శ రైతు అవార్డు ప్రధానం



కాకినాడ జిల్లా, జగ్గంపేట ఏప్రిల్ 25(నేటి శుభోదయ): గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆదర్శ రైతుగా ప్రకటించి ఘన సన్మానం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం మార్కెటింగ్ ఎంటి అబ్బులు, జి ఉమాదేవి ఈ కార్యక్రమానికి మల్లవరం సర్పంచ్ విడుదల లక్ష్మీ అర్జునరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఇక్కడ పూర్తిగా సేంద్రీయ విధానంలోనే పంటలు సాగు చేస్తున్నానని. ఎప్పటికప్పుడు ఆధునిక విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించామన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించి పంటలను సాగు చేయడం వల్ల పెట్టుబడులు పెరగడమే కాకుండా భూమి భౌతిక పరిస్థితి దెబ్బతింటుంది అని అన్నారు. పంటలకు మేలు చేసే పలు రకాల పురుగులు, కీటకాలు నశిస్తాయి. మరోవైపు ఎరువులు, పురుగు మందులు వినియోగించి పండించిన పంటలపై.. ముఖ్యంగా కూరగాయలు, ఆకు కూరలపై వీటి అవశేషాలు వుంటాయి. వీటిని ఆహారంగా తీసుకుంటే పలురకాల దీర్ఘకాలిక వ్యాధులబారిన పడే ప్రమాదం వుందని శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా నిర్ధారించారు అని అన్నారు. దీంతో పంటల సాగులో రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు వినియోగించకూడదని సుమారు పదేళ్ల క్రితం నిర్ణయించుకున్నాను. ఇదే సమయంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రకృతి సాగును ప్రోత్సహించింది. దీంతో సేంద్రీయ వ్యవసాయంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాను. ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, కషాయాలు తయారు చేసి వినియోగిస్తున్నాను. వీటి కోసం దేశవాళీ గోవులను కొనుగోలు చేసి పోషిస్తున్నాను అని నాగేంద్ర చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ టీం సభ్యులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

### ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి

### భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

### నేలకొండపల్లి మండలం తిరుమలాపురం తండా గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన నోడల్ అధికారిణి

ఖమ్మం, నేలకొండపల్లి,(నేటి శుభోదయ): భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. గురువారం నేలకొండపల్లి మండలం తిరుమలాపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ



ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని




తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల




జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు



పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక అయిన నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులో భాగంగా అధికారులు కొంగర, అమ్మగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తిరుమలాపురం తాండ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 31, కొంగర గ్రామంలో 23, అమ్మగూడెం గ్రామ రెవెన్యూ సదస్సులో 68 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఆర్ఐలు రవి, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడి మృతులకు జగ్గంపేట లో ఘన నివాళులు అర్పించి మానవహారం నిర్వహించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్

### జగ్గంపేట నియోజకవర్గంలో మూడు రోజులపాటు సంతాప దినాలు నిర్వహించాం - తుమ్మలపల్లి రమేష్



కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 25 (నేటి శుభోదయ): జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది ప్రాణాలు కోల్పోవడం ఉగ్ర దాడిని ఖండించిమృతులకు ఘన నివాళులు అర్పించిన జగ్గంపేట నియోజవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు గత మూడు రోజుల నుంచి ఉగ్రవాది దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు సంతాపప దినాలుగా నిర్వహించి జగ్గంపేట నియోజకవర్గం లో జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ సెంటర్లో మానవహారం నిర్వహించిన జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. గత 2 రోజుల నుంచి జనసేన కన్నీటి ర్యాలీ జగ్గంపేట, కిర్లంపూడి పట్టణాలలో నిర్వహించి ఈరోజు మూడవ సంతాపదినం భారీగా జనసేన కార్యకర్తలు ల తో మానవహారం నిర్వహించి భారత్ మాతాకీ జై అంటూ, హిందువులపై ఉగ్ర దాడులు నశించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఉగ్రవాదులు దాడిలో మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారి దిశానిర్దేశం మేరకు గత మూడు రోజుల నుంచి జనసేన నిరసన ర్యాలీ చేసి మరణించిన వారికి నివాళులు అర్పించామని, ఈరోజు చివరి రోజు మానవహారం నిర్వహించామని, హిందువులపై ఉగ్రవాదు దాడి అమానుష చర్య అని, ఉగ్రవాధ దేశం పాకిస్తాన్ కి తగిన గుణపాఠం మోడీ చెప్తారని రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగంపేట నియోజకవర్గ నాలుగు మండలాల జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## ఉగ్ర దాడి అనాగరికము, హేయమైన చర్య

### షేక్ ఖాజా నాయక్ రసూల్ (పామూరు మండల కో ఆప్షన్ సభ్యులు)



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం లోని పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్ర దాడి చేసి 28 మంది మరణానికి కారకులైనరు ముష్కరులను కటినంగా శిక్షించాలని పామూరు మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్ అన్నారు. ప్రపంచ మానవాళి శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెంది నాగరిక జీవనము వైపు వహిస్తున్న సమయంలో ఇలాంటి అమానవీయ చర్యలు,తోటి మానవులను చంపడం రాక్షస చర్యగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని అన్నారు. తోటి మానవుని చంపే హక్కు మానవునికి లేదని ఇస్లాం మతం బోధిస్తున్నదని, దీనిని ఉగ్రవాద చర్యగానే చూడాలని, వారు ఏ మతమైనా శిక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి ఉగ్రవాద చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని, ఈ సమయంలో దేశ సైనికులకు అండగా నిలవాలని సూచించారు

## అంకాలమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి డాక్టర్ ఉగ్ర ను, కాకర్ల ను ఆహ్వానించిన టిడిపి నాయకులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): ఈనెల 30వ తేదీ నుంచి మే 4 వరకు జరుగు వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ను ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించిన వరికుంటపాడు మండల టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో చంద్ర మధుసూదన్ రావు, పువ్వాడి రామారావు, అడుసు మల్లి రజ్జి బాబు, ముజ్జే లక్ష్మీనారాయణ, ఆరికొండ వెంకటరత్నం, నాదెండ్ల రాజా, తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వంతో సింగరేని కాలరీస్ అధికారుల అవగాహన ఒప్పందం

### కలెక్టర్ ను కలిసిన సింగరేణి అధికారులు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 25, ( నేటి శుభోదయ): మణుగూరు సింగరేణి అధికారులు శుక్రవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని ఐడిఓసీలో కలిశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టు వాగు మరియు మెట్ల వాగు, పూడిక తీత పనులు మరియు మణుగూరు మున్సిపాలిటీ అంతా కూడా వరద ప్రభావిత ప్రాంతానికి గురి కాకుండా కట్టుదిట్టమైనటువంటి ఏర్పాట్లు చేయడానికి కలెక్టర్ ని కలిసి ప్రభుత్వంతో 83.25.లక్షలు కు గాను ఎం ఓ యు చేసుకున్నారు.సింగరేణి కాలరీస్ వలన సంస్థ చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలలో అందరికీ కూడా విద్య, వైద్య సహాయం ఉద్యోగ సౌకర్యాలు కల్పిస్తూ చెరువులు, కుంటలు, వ్యవసాయం మౌలిక వసతులు తదితర అనేక ఇటువంటి సదుపాయాలు ప్రజలకు కల్పిస్తున్నందుకు సింగరేణి అధికారులను కలెక్టర్ అభినందించారు.

## ఉగ్రవాదుల కాల్పులకు వ్యతిరేకంగా నినాదాలు

### వాకర్స్ యోగ అసోసియేషన్ తిలక్ గార్డెన్ అధ్యక్ష కార్యదర్శులు.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(నేటి శుభోదయ): భారత దేశంలో పర్యటక కేంద్రంగా ఉన్న జమ్ము కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులకు నిరసనగా నిజామాబాద్ వాకర్స్ యోగ అసోసియేషన్ ఆఫ్ తిలక్ గార్డెన్ అధ్యక్ష కార్యదర్శులు టి గంగాధర్,ఎడ్ల ధనరాజ్ లు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో ఎంతో స్వచ్ఛందంగా బతుకుతున్న ప్రజలను ఇబ్బంది పెడుతున్న తీవ్రవాద సంస్థలపై భారత దేశ పౌరులు తగిన బుద్ధి చెప్పాలని వారు అన్నారు. చేతగానితనంగా అమాయకులైన పర్యాటకులపై ఇలా దాడిలు జరపడం సరైన పద్ధతి కాదని వారన్నారు. తీవ్రవాదులు హిందువు ప్రజలను టార్గెట్ చేసుకొని ఇలా కాల్పులు జరపడం ఎంతవరకు సమంజసం అని తీవ్రవాదులు ముస్లిం అయితే అదే జమ్ము కాశ్మీర్లో నివసిస్తున్న ముస్లిం సోదరులు హిందూ పర్యాటకులను ఒక మానవ దృక్పథంతో రక్షించడం తోపాటు వారికి వారి వారి ఇళ్లలో ఆశ్రయం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని వారన్నారు. ఇతర దేశాలలో ఉన్న ముస్లిం తీవ్రవాద సంస్థలు మాత్రమే ఇలాంటి పిరికితనానికి పాల్పడతారని, మా భారతదేశంలోని ముస్లిం సోదర సోదరీమణులు అన్నదమ్ములు అక్కచెల్లెలుగా సుఖ సంతోషాలతో జీవనాన్ని కొనసాగిస్తారని వారన్నారు. అంతకుముందు జమ్ము కాశ్మీర్లో మృతి చెందిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ యోగ అసోసియేషన్ ఆఫ్ తిలక్ గార్డెన్ కోశాధికారి పెంటన్న దయానంద్ కిష్టన్న మదన్ మోతిలాల్ రమేష్ సాయన్న విజయ్ కుమార్ కుసురుస్ హందన్ భాయ్ రావుపోద్దిన్ ముంతాజ్ అఫ్టర్ విశ్వనాథ్ శంకర్ నాగోజి సుధాకర్ ఆకాష్ గంగాధర్ తో పాటు సీనియర్ సిటిజెన్లు పాల్గొన్నారు

## ఉగ్రదాడికి నిరసనగా మానవహారం



గుడివాడ ఏప్రిల్ 25 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): కశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడి ఘటనపై డిప్యూటీ సీఎం(జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టామని జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 3వ రోజు శుక్రవారం గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏలూరు రోడ్ లోని ప్రజా వేదిక వద్ద నుండి జనసేన పార్టీ కార్యాలయం వరకు జనసేన పార్టీ నాయకులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, టీడీపీ నాయకులు చెరుకూరి జగన్, వెంగండ్ల చిన్ని , ఐటీ కోఆర్డినేటర్ చింత రామకృష్ణ, గుండు వెంకట్రావు, సుంకర వెంకట్ , కోసూరి ఆంజనేయులు, పాడల పూర్ణ, షరీఫ్, సత్యనారాయణ, తోట వెంకటేష్ మరియు వీరమహిళలు సౌమ్య, భవాని, దుర్గా, శిరీష, తెలుగు మహిళ వీరమాచినేని శైలజ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం... అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

- కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుంది.. ప్రజలకు ఉపయోగపడుతుంది
- అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మా లక్ష్యం
- పిఠాపురంలో 9 నెలల్లోనే రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టాం
- పిఠాపురం ప్రజల రక్షణ మా బాధ్యత
- శాంతిభద్రతల విషయంలో రాజీ పడేదే లేదు
- పిఠాపురంలో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్

పిఠాపురం, ఏప్రియల్ 25 (నేటి శుభోదయ ప్రతినిధి) : కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతుందని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి ముందుకు సాగుతామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో



వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం పిఠాపురం ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించే పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పిఠాపురంలో 9 నెలల్లోనే రూ.100 కోట్లపైగా అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో పిఠాపురం ప్రజల కోరిక మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీని నెరవేర్చే నిమిత్తం తొమ్మిది నెలల్లోనే రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అదే విధంగా నూతనంగా రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ఆధునాతన మెషీన్లు అందుబాటులోకి తీసుకురానున్నామని, ఆసుపత్రిలో నూతనంగా డెర్మటాలజీ, ఈఎన్టీ, ఆప్తమాలజీ, రేడియాలజీ, పెథాలజీ విభాగాలు ఏర్పాటు చేసి అందుకు సంబంధించి 66 కొత్త పోస్టులు మంజూరు చేశామన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని 3 లక్షల మంది ప్రజలతోపాటు చుట్టు పక్కల ఆరు మండలాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం



అందుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మాట నిలుపుకొనే ప్రభుత్వం. గతంలో గొల్లప్రోలు సభలో ఇచ్చిన హామీ మేరకు, నేడు ఉప్పాడ కొత్తపల్లి మండలంలో సామాన్య ప్రజలు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకొనేందుకు వీలుగా రూ.2 కోట్ల అంచనా వ్యయంతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ఈ కళ్యాణ మండపం ద్వారా చుట్టు పక్కల గ్రామాలలో సుమారు పది వేల కుటుంబాలకు అతి తక్కువ రుసుముతో వివాహాది శుభకార్యాలు చేసుకునే సౌకర్యం లభిస్తుందన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేబ్రోలు గ్రామంలోని 150 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామస్వామి దేవాలయంలో హరికథలు, చిన్న చిన్న కార్యక్రమాలు చేసుకునేందుకు వీలుగా రూ.48 లక్షల అంచనా వ్యయంతో కాలక్షేప మందిరం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, దీని ద్వారా దేవాలయానికి విచ్చేసే వేలాది మంది భక్తులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. గొల్లప్రోలు మండలంలోని సుమారు 225 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతారామస్వామి దేవాలయంలో ప్రాకార మండప నిర్మాణానికి రూ.1 కోటి 32 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం. దీని ద్వారా దేవాలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు.

### ఉచిత టార్పాలిన్లతో రైతులకు అండ

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలు,



కాపు వర్గాల్లోని ఈడబ్ల్యూఎస్ వర్గాల మహిళల ఆర్థాకాభివృద్ధి కోసం ఉచిత ప్రాథమిక కుట్టు మిషన్ల శిక్షణ పథకాన్ని ప్రారంభించింది. శిక్షణకు ఎంపికైన వారికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ పథకంలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలోని 3,456 మంది మహిళలకు రూ.8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్లను ఈ రోజు పంపిణీ చేశాం. అకాల వర్షాల ప్రభావం నుంచి రైతులను ఆదుకునేందుకు, పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని చిన్న, సన్నకారు రైతుల ధాన్యాన్ని రక్షించేందుకు రూ. 26 లక్షల వ్యయంతో 2 వేల టార్పాలిన్లు రైతులకు ఉచితంగా అందజేశాం. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతుల సమయాన్ని ఖర్చులను తగ్గించే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందిస్తున్నాం. ఈ మేరకు పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని రైతులకు రోటోవేటర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు తదితర పరికరాలను పంపిణీ చేశాం. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 25 వేల ఎకరాల్లో రైతులకు మేలు చేకూరుతుంది.

### ఉపాధి పనుల ద్వారా 5 వేల మంది శ్రామికులకు ఉపాధి

పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఉపాది హామీ పథకం ద్వారా రూ.18.02 కోట్ల విలువ గల 31 కిలోమీటర్ల పొడవైన 276 సిమెంటు రోడ్లు, రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించిన 5 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లు, రూ. 8.68 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన 431 గోకులాలను నేడు ప్రారంభించాము. ఈ పనుల ద్వారా సుమారు 5000 మంది ఉపాధి శ్రామికులకు పని అందించాం. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా సుమారు 20 గ్రామాలను ప్రధాన రహదారులకు అనుసంధానం చేశాం. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటికే మంజూరైన రూ. 21.58 కోట్ల విలువైన రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేస్తాము. ఈ పనుల ద్వారా 12 గ్రామాలకు ప్రధాన రహదారుల మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సకాలంలో రాష్ట్రాలకి నిధులను సమకూర్చడం వల్ల ఇన్ని రకాల అభివృద్ధి పనులు చేయగలుగుతున్నాము.

### రైల్వే వంతెన నిర్మాణం కూడా కేంద్ర సహకారంతో త్వరలో పూర్తి చేస్తాం

పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని జగ్గయ్యచెరువు ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఆ ప్రాంతంలో మంచినీటి వెతలు తీర్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. పారిశుధ్యం, డ్రైన్లు, మురుగు నీటి నిర్వహణ పనులకు చేపట్టనున్నాము. పిఠాపురం నియోజకవర్గంలో రక్షిత త్రాగు నీటి సరఫరా, రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం, వీధి దీపాల నిర్వహణ, పార్కుల అభివృద్ధి కొరకు పిఠాపురం మున్సిపాలిటీ కి రూ.3 కోట్లు, గొల్లప్రోలు నగర పంచాయతీకి కోటి రూపాయిల నిధులు మంజూరు చేశాం. నేడు శ్రీకారం చుట్టిన రూ.100 కోట్ల విలువగల పనుల ద్వారా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని రెండు లక్షల మంది ప్రజలకు లబ్ది చేకూరుతుంది. సుమారు 25 వేల మందికి ఉపాధి లభిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం. ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వం. పిఠాపురం రైల్వే వంతెన నిర్మాణం పిఠాపురం ప్రజల చిరకాల కోరిక. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి



తీసుకువెళ్లిన వెంటనే మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తుంది. పిఠాపురం ప్రజల రక్షణ మా బాధ్యత. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీసు అధికారులకు కూటమి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది" అన్నారు.

### రూ. 8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్ల పంపిణీ

అంతకు ముందు పిఠాపురం నియోజకవర్గం స్థానిక అంబేద్కర్ భవన్ లో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ , శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన 3,456 మంది మహిళలకు రూ.8.64 కోట్లు విలువైన కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం పిఠాపురం నియోజకవర్గ



పరిధిలో 1.46 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. రైతులకు సబ్సిడీ ద్వారా పంపిణీ చేసిన యంత్రాల్లో డ్రోన్లు, పవర్ టిల్లర్లు, టార్పలిన్లు, రోటావేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు ఇందులో ఉన్నాయి.

### ఉప్పాడ కొత్తపల్లిలో టీటీడీ కళ్యాణ మండపానికి, ఆలయ పనులకు శంకుస్థాపన

పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లిలో నూతనంగా రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న టిటిడి కళ్యాణమండపానికి శుక్రవారం ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన పవన్ కళ్యాణ్ ముందుగా టిటిడి నూతన కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటు గొల్లప్రోలులో రూ.1.32 కోట్లతో నిర్మించ తలపెట్టిన శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రాకార మండపానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసి, పూజలు చేశారు. అలాగే చేబ్రోలులో శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో రూ.48 లక్షలతో రథశాల, కాలక్షేప మండప నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన గావించారు. కళ్యాణ మండపం నిర్మాణ నిమిత్తం ఎకరా స్థలాన్ని విరాళంగా అందించిన విశ్రాంత ఉద్యోగి డాక్టర్ సాంబశివరావుని పవన్ కళ్యాణ్ అభినందించి, సత్కరించారు. అందరికీ ఉపయోగపడే పని నిమిత్తం విలువైన స్థలాన్ని విరాళంగా అందించడం గొప్ప వ్యక్తిత్వమని డాక్టర్ సాంబశివరావుని ఆయనను అభినందించారు. అనంతరం అక్కడే పలు వినతులు తీసుకొని, నాయకులతో మాట్లాడారు.

### స్నేహిత్, నేహాంజనిలకు అభినందనలు



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో 94వ ర్యాంకు సాధించిన పిఠాపురం పట్టణానికి చెందిన చెక్కా స్నేహిత్, ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకుగాను 600 మార్కులు సాధించి రికార్డు సృష్టించిన కాకినాడ విద్యార్థిని యాళ్ళ నేహాంజని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వారి ఇరువురిని అభినందించారు. కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తోన్న కళ్యాణమండపము శంకుస్థాపనకు సంబంధించిన





బ్రోచర్ ను పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ, ఎమ్మెల్సీ



కర్రి పద్మశ్రీ, సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు పెండెం దొరబాబు, మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, బీజేపీ ఇంఛార్జ్ కృష్ణంరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎస్పీ జి.బిందు మాధవ్ ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రపంచ మలేరియా దినోత్సవం

**అవగాహన ర్యాలిని ప్రారంభించిన**

**జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.అన్న ప్రసన్న కుమారి**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 25 **(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా యందు ప్రపంచ మలేరియా దినోత్సవములో బాగంగా మలేరియా అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న కుమారి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు చేయడం జరిగినది. ఈ సంధర్భంగా డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి, జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ 2030 వరకు మలేరియాను నిర్మూలించడం ప్రభుత్వ లక్ష్యం, కావున వివిధ ప్రభుత్వ శాఖలను మరియు ప్రజలను భాగసౌమ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా ప్రజలలో మలేరియా వ్యాధిని ఆరికట్టుటకు, దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకేళ్తున్నామని అన్నారు. ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో డ్రైడే పాటించునట్లు చేయాలి అని అన్నారు. దోమలు గుడ్లు పెట్టకుండ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని, నీటి పాత్రలు, ట్యాంక్ లను మూసి వుంచాలి అని అన్నారు. వ్యక్తిగతంగా కూడా దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, సీసాలు, కూలర్లలలో నీరు నిల్వ వున్న దోమలు గ్రుడ్లు పెట్టును. కావున వాటిని తోలగించాలని అన్నారు. చలితో కూడిన జ్వరము వచ్చిన యెడల దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో డాక్టర్ బి. శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ వి. వాణిశ్రీ, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, ప్రోగ్రాం అధికారి, కె. ఉమామహేశ్వర్, సి.హెచ్.ఒ., కె. రమేష్, డి.పి.ఎమ్.ఒ., టి. రాజేశం, యం.పి.హెచ్.ఇ.ఒ., పి. రవీందర్, బి. అంజయ్య, సబ్ యూనిట్ అధికారులు, సి.హెచ్. శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు, రాఘవాపూర్ మరియు రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, యం.పి.హెచ్.ఎ (ఫిమేల్), (మేల్), ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.

---

## జర మా శ్రీరాంపురం కు రండి సార్

### కలెక్టర్, ఐటిడిఎ పిఓ లకు అభ్యర్థిస్తున్న గిరిజనులు

ఖమ్మం,**(నేటి శుభోదయ):** మీకు దండం పెడతాం సారు మాకు రోడ్డుతో ఇతర మౌళిక వసతుల కల్పన కు చేయూత అందించాలని అక్కడి గిరిజనులు జిల్లా స్థాయి అధికారులను వేడుకుంటున్నారు శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గిరిజనులు. వర్షాకాలం వస్తే ఎన్ని ప్రాణాలు పోతాయో అర్థం కాని పరిస్థితిలో గిరిజన బిడ్డలు బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. రోడ్డు లేక గతంలో సమయానికి వైద్యం అందక ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. మాపై దయ చూపండి అంటూ వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే... ఖమ్మం ఉమ్మడి జిల్లాలో గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు



మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీరామ్ పురం ఎస్టీ కాలనీలో నివాసముంటున్న వారికి ఎలాంటి మౌలిక సదుపాయాల కల్పన లేక ఇబ్బందులు పడుతున్నారు. మీకు దండం పెడతాం సారు మాకు రోడ్డు వేయండి అంటూ రెండు చేతులు జోడించి చిన్నపిల్లలు మొదలుకొని పండు ముసలి వరకు వేడుకుంటున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని స్థితి నేలకొంది.



శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గిరిజనులకు వసతులు కల్పనలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కాని ప్రశ్న. వర్షాకాలం వస్తే ఎన్ని ప్రాణాలు పోతాయో అర్థం కాని పరిస్థితిలో గిరిజన బిడ్డలు ఉన్నారంటే అతిశయోక్తి కాదు మరి. ఆనాయకుడు వస్తే చేస్తాడు ఈ నాయకుడు వస్తే చేస్తాడు అని ఓట్లు వేసాం ఇంతవరకు మా గ్రామానికి ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు. కనీసం మట్టి రోడ్డు అయినా పోయమని వేడుకుంటున్న ఇంతవరకు ఏ అధికారి గాని ఏ నాయకుడు కానీ మా గ్రామం వైపు కన్నెత్తి చూడలేదు. కరెంటు లేదు, మంచినీళ్ల కనెక్షన్లు లేవు, మా కాలనీలో చిన్న పిల్లలు సుమారు 60 నుంచి 70 మంది ఉన్నారు. వారికి స్కూల్ లేదు, సరైన రోడ్డు లేదు, ఇప్పటివరకు ఎంతో మంది అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా పట్టించుకునే నాథుడే కనిపించడం లేదనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. సమస్యలపై పలు మార్లు వినతులు నాయకులకు ఇచ్చాం కానీ ఏ అధికారి, నాయకులు మాపై దయ చూపలేదు. వర్షాకాలంలో ఎవరికైనా ఆరోగ్యం బాగా లేదంటే సరైన రోడ్డు మార్గం లేక కావిడి కట్టుకొని తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అలా ఎంతోమందిని తీసుకు వెళ్ళాం కొందరు ప్రాణాలతో తిరిగివచ్చారు. మరికొందరు తిరిగిరాని లోకాలకు వెళ్లారు. మాపై దయచూపి మాకు రోడ్డు వేయగలరని చిన్న పిల్లలు మొదలుకొని పండు ముసలి వరకు అందరు కలిసి రెండు చేతులు జోడించి వేడుకుంటున్నారు. రోడ్డు లేక గతంలో సమయానికి వైద్యం అందక ఎన్నో ప్రాణాలు పోయాయి కరెంటు లేక గత సంవత్సరం పాము కరిచి ఒక మహిళ చనిపోయారు. ముగ్గురు చిన్న పిల్లలు ఆరోగ్యం బాగాలేక సమయానికి హాస్పటల్ కి వెళ్లలేక మార్గం మధ్యలోనే చనిపోయారు. కనీసం ఇప్పుడైనా వర్షాకాలం రాకముందే మా ఎస్టీ కాలనీకి గ్రావెల్ రోడ్డు వేయించ గలరని వేడుకుంటున్న శ్రీరాంపురం ఎస్టి కాలనీ గిరిజనులు. గతంలో రోడ్డు వచ్చిందని హడావుడి చేసి ఐటీడీఏ పీవో మా ఎస్టీ కాలనీకి వస్తున్నారని అటు ఫారెస్ట్ అధికారులు, మండల అధికారులు అందరూ రోడ్డు దాకా వచ్చి ఐటీడీఏ పీవో కోసం ఎదురు చూశాం. కానీ ఎలక్షన్ కోడ్ ఉంది, తర్వాత వస్తాను అని వెనుతిరిగి వెళ్లారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే మీ ఎస్ టి కాలనీకి రోడ్డు వేయిస్తామని అలాగే బాల వెలుగు స్కూలు, అంగనవాడి స్కూల్ కట్టిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఏ అధికారులు ఏ నాయకులు మా ఎస్టి కాలనీలో ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడం చాలా బాధాకరమని ఇకనైనా ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు , నాయకులు చొరవ తీసుకొని మా శ్రీరాంపురం ఎస్టి కాలనీ కి రోడ్డు, కరెంటు, మంచినీటి సదుపాయం, స్కూలు, అంగన్వాడి కేంద్రం కల్పించాలని వేడుకుంటున్నా గిరిజన బిడ్డలు.



# ప్రమాదవశాత్తు ప్రభుత్వ ఉద్యోగి మృతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** సిరికొండ మండల కేంద్రంలో ఇరిగేషన్ విభాగంలో నస్కార్ ఉద్యోగం చేస్తున్న పెరిక సాగర్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై ఎల్ రామ్ తెలిపారు. ఎస్సై అందించిన వివరాల ప్రకారం సిరికొండ మండలం పోతునూరు గ్రామానికి చెందిన పెరిక చిన్న గంగాధర్ కుమారుడు పెరిక సాగర్ ఇరిగేషన్ విభాగంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నాడని గురువారం నుండి తన భర్త సాగర్ కనిపించడం లేదని అతని భార్య స్వరూప ఫిర్యాదు చేయడంతో ఆచూకీ కోసం వెతుకగా శుక్రవారం చిన్నవాల్గొట్, సిరికొండ బైపాస్ రోడ్డు లోని పల్లి దగ్గర బావిలో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడ్డాడని,మృతదేహం లభించినట్లు తెలిపారు.శవం పంచనామా నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన అమరులకు శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ కంపెనీ మౌనం



ఖమ్మం, కొణిజర్ల,**(నేటి శుభోదయ):** కాశ్మీర్ లోని ఉగ్రవాదుల దాడుల్లో దేశానికి చెందిన పౌరులు మృతి చెందటం పట్ల శుక్రవారం శ్రీ బాలాజీ రియల్ ఎస్టేట్ కంపెనీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి ఆధ్వర్యంలో కంపెనీ బృందం మౌనం పాటించారు.శుక్రవారం కంపెనీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మన్ వత్సవాయి రవి టూరిస్టులుగా వెళ్ళిన దేశానికి చెందిన పౌరులను ఉగ్రవాదులు అతి కిరాతకంగా హత్య చేయటం హేమమైన చర్యని ఖండించారు.ఇటువంటి దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని తక్షణమే వారిని ఏ ప్రాంతాల్లో ఉన్నారో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రకృతిని తిలకించి ఆనందించాలని సంతోషంగా వెళ్లి నటువంటి టూరిస్ట్ ల పైన అమాయక ప్రజలైన దేశ పౌరులు పైన విచక్షణ రైతంగా కాల్పులు జరిపి అతి కిరాతకంగా చిన్న పెద్ద తేడా లేకుండా హత్య చేయటందుర్మార్గమైన చర్యని చైర్మన్ ఖండించారు.ఈ సందర్భంగా సమావేశంలో రెండు నిమిషాలు పాటు అమరులైనటువంటి దేశ పౌరులకు నివాళులర్పిస్తూ మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మార్కెటింగ్ డైరెక్టర్ సీనియర్ మేనేజర్ కోర్ టీం బృందం పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ కుమారుడు ఐఏఎస్ సాధించడం వలన

## సన్మానం చేసి అభినందించిన.... పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న జే. గోవిందరావు, హెడ్ కానిస్టేబుల్ (2847) కుమారుడు జే.సాయి చైతన్య యూపిఎస్సి లో 68వ ర్యాంకు సాధించి ఐఏఎస్ కావడం జరిగిందని, ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాదు పోలీస్ క్యాంప్ కార్యాలయం నందు జే.గోవింద్ రావు కుమారుడు జే.సాయి చైతన్య ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్ శాలువాతో సత్కరించి హెడ్ కానిస్టేబుల్ ని అభినందించడం జరిగింది.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది 24/7 విధులు నిర్వహిస్తూ తమ పిల్లలను చక్కని చదువులు చదివించి ఉన్నత స్థాయి అధికారులుగా చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో సిబ్బంది ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత స్థాయి చదువులు చదివించి తమ పిల్లలు భవిష్యత్తును చక్కని మార్గంలో పెట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా డిచ్పల్లి సిఐ మల్లేష్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ( అడ్మిన్ ), తిరుపతి ( వెల్ఫేర్ ) పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షకిల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలి......

## తే.యూ పి డి ఎస్ యూలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** తెలంగాణ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలని పి డి ఎస్ యూ 7 వ రోజు నిరవదిక సమ్మెకు మద్దతు తెలిపి యూనివర్సిటీ మెయిన్ గేట్ ముందు ధర్నా నిర్వహించటం జరిగింది.అనంతరం రాజేశ్వర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా 12 యూనివర్సిటీలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ సేవలను అందిస్తున్నారని , రెగ్యులర్ రిక్రూట్మెంట్లో మొదట కాంట్రాక్ట్ అధ్యాపకులను తీసుకొని మిగతా పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, యూజీసీ పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ అయ్యే వరకు జరిగే పోరాటనికి పి డి ఎస్ యూ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో తే.యూ పి డి ఎస్ యూ నాయకులు అక్షయ్, రామకృష్ణ, యశ్వంత్,హనుమండ్లు, మనోజ్, భీమేశ్,ఆకాష్,అర్జున్ కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం కలిసి పని చేద్దాం

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ ఏప్రిల్ 25 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతూ. ప్రజల కోసం కలిసి పని చేద్దామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి చేరుకున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రామును రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో గుడివాడ డిఎస్పి వి. ధీరజ్ వినీల్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై డీఎస్పీ ధీరజ్ వినీల్ తో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ఆర్ఓబి నిర్మాణ పనులు జరుగుతున్న దృష్ట్యా పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న చర్యలను డీఎస్పీ ధీరజ్ వినీల్, ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఫ్లేఓవర్ నిర్మాణ పనులలో భాగంగా త్వరలో రైల్వే గేట్లు మూసి వెయ్యనున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ఎమ్మెల్యే రాము పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు తన సంపూర్ణ సహకారం ఉంటుందనీ ఎమ్మెల్యే రాము అన్నారు. యువ అధికారి డీఎస్పీగా గుడివాడ రావడం మంచి విషయం అన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం ప్రభుత్వ శాఖల అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటామన్నారు. ప్రజలకు ఇబ్బందులు సృష్టించే అసాంఘిక శక్తుల అణిచివేతకు పోలీసులు తీసుకునే చర్యలకు మద్దతుగా నిలుస్తానని రాము అన్నారు.

# ఉద్యోగుల హామీలను నేరవేర్చండి

## విలేకరుల సమావేశంలో టిజిఈ జేఏసీ చైర్మెన్ మారం జగదీష్

# మావి గొంతెమ్మ కోర్కెలు కావు




ఖమ్మం,**(నేటి శుభోదయ):** ప్రభుత్వ ఉద్యోగులకు చట్టబద్ధంగా అందాల్సిన ఫలాలను అమలు చేయాలని అడుగుతున్నామని, మావి గొంతెమ్మ కోర్కెలు కావని తెలంగాణ ఎంప్లాయిస్,గెజిటెడ్ ఆఫీసర్స్,టీచర్స్,వర్కర్స్, పెన్షనర్స్(టీజీఈ జేఏసీ) చైర్మన్ మారం జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలోని టీఎన్జీఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాల ఉద్యోగుల హక్కుల సాధనకై ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా చైర్మన్ జగదీష్,అంతకు ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ఫస్ట్ తారీకు న జీతాలు ఇవ్వాలని,పెండింగ్ లో ఉన్నా బిల్స్ మంజూరు చేయాలని, డిఎలు, పీఆర్సీని వెంటనే అమలు చేస్తామని ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నియమించిన సబ్ కమిటీ ఇంతవరకు ఉద్యోగ సంఘాలతో సమావేశం కాకపోవడం బాధాకరమన్నారు.డిఎలు 17శాతం పెండింగ్ లో ఉండటంతో ప్రతి ఉద్యోగికి రూ. లక్ష నుంచి రూ.3 లక్షల వరకు నష్టపోవాల్సి వస్తోందని గుర్తు చేశారు. దీనిపై కిందిస్థాయి ఉద్యోగుల్లో తీవ్రమైన ఆవేదన,అసంతృప్తి నెలకొని జేఏసీ నాయకత్వం పై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ లీడర్లు ఇబ్బంది పడే స్థాయికి అసంతృప్తి జ్వాలలు ఎగసిపడు తున్నాయని అన్నారు. ఐదు డిఎలను వెంటనే విడుదల చేసి,బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని అన్నారు.పీఆర్సీ నివేదికను తక్షణమే అమలు చేసి,జీతాల సవరణ కోసం 50 శాతం ఫిట్మెంట్ ప్రకటించాలని చైర్మన్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న హెల్త్ బిల్లులను క్లియర్ చేసి,క్యాష్ లెస్ హెల్త్ కార్డులను అందజేయాలని చెప్పారు.జిపిఎఫ్ రుణాలను వెంటనే మంజూరు చేయాలన్నారు. సరెండర్ లీవ్ బిల్లులను కూడా క్లియర్ చేయాలని కోరారు. సీపీఎస్ ను రద్దు చేసి,ఓల్డ్ పెన్షన్ స్కిం ను పునరుద్ధరణ చేయాలన్నారు. ఈకుబేర్ వ్యవస్థ ను రద్దుచేసి,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర స్థాయిలో ఏప్రిల్ నెల తర్వాత 13.5 లక్షల ఉద్యోగులతో కూడిన 206 సంఘాల భాగస్వామ్యం తో ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో గుంటపల్లి శ్రీనివాసరావు, కస్తాల సత్యనారాయణ, సునీల్ రెడ్డి, వివిధ శాఖల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

# గ్రామాల అభివృద్దే ధ్యేయం



విజయవాడ ఏప్రిల్ 25 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): గన్నవరం నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ ను గురువారం రాత్రి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ పదవతరగతి లో జిల్లా ఫస్ట్ సాధించిన దుర్గ యశ్వంత్(591), ద్వితీయస్థానం సాధించిన నాగేంద్ర (589)లతోపాటు 504 మార్కులు పైన సాధించిన 10 మంది ఇందుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు నిర్మించాలని స్థానికుల వినతి కి సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజీలోతు ఎక్కువగా ఉండటంతో గ్రామస్తులు డ్రైనేజీ లో పడి గాయలపాలవుతున్నారని సమస్య ను పరిష్కరించాలని కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. సమస్య లు తెలుసుకునేందుకు వచ్చానని చెప్పారు. నియోజకవర్గం మొత్తానికి రూ. 22 కోట్లు ఉపాధి నిధులు వస్తే ఈగ్రామానికి రూ. 91 లక్షలు ఇచ్చానని వివరించారు. నియోజకవర్గం లో తాను ఎమ్మెల్యే అయిన తరువాత ఇప్పటి వరకు 6700మందికి ఉద్యోగాలు ఇప్పించానని గుర్తుచేశాసారు. ప్రజలపై తప్పుడు కేసులు పెట్టలేదు పెట్టబోనని భరోసా ఇచ్చారు. మరో 18నెలల్లో మలవల్లి గ్రామంలోని మోడల్ పారిశ్రామిక వాడలో 300 కంపెనీలు రానున్నాయని తద్వారా నిరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కారం అవుతుంది అన్న ఆశాభావం వ్యక్తం చేశారు. తానుఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. మరో సంవత్సర కాలంలో నియోజకవర్గంలో 15వేల మందికి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో నీటి కొరత తీర్చడానికి రెండు చేతి పంపులు కావాలని స్థానికుల కోరగా వెంటనే వెంటనే చేతిపంపులు నిర్మించాలని అధికారులు ఆదేశించారు. విద్యుత్ ప్రమాద బాధతునికి సాయం చేస్తామని ఎస్ ఈ తో ఫోన్లో మాట్లాడి హామీ ఇచ్చారు. వివిధ కంపెనీల సిఎస్సార్ నిధులతో వైద్యశాలల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతిమూడునెలలకు రోగుల వద్దకు వెళ్లి రక్తపరీక్షలు చేయాలని వైద్యసిబ్బందికి అదేసలిచ్చారు . కంద్రిక రోడ్ లో విద్యుత్ తీగలు చేతికి తగులుతున్నాయని, వెంకటరామాపురంలో స్తంబాలు పడిపోయేలా వున్నాయన్న స్థానికుల ఫిర్యాదు పై స్పందించిన యార్లగడ్డ వారం రోజుల్లో సరి చేయాలని విద్యుత్ సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు ఆరుమళ్ళ వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు రాంబాబు, బెనర్జీ, లక్ష్మణ, రాము,తహసీల్దార్ నిర్మలకుమారి ఎండివో జోగేశ్వరావు,ఏవో హరీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మానికొండ గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి రానీయొద్దు

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ ఏప్రిల్ 25 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ప్రస్తుత వేసవి సీజన్లో గుడివాడ ప్రజలు త్రాగునీటి ఎద్దడి ఎదుర్కోకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్స్ ను అధికార యంత్రాంగంతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్త, పాత సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో మోటార్ల ద్వారా నీటిని నింపే ప్రక్రియను పరిశీలించారు.ట్యాంకులో నీటి సామర్థ్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే అదనపు మోటర్లు ఏర్పాటు చేసి,వేగవంతంగా ఎస్.ఎస్ ట్యాంకుల్లో నీటిని నింపాలని అధికారులకు సూచించారు. అనంతరం పట్టణ అభివృద్ధి, శానిటేషన్ మెరుగు, తదితర ప్రజా సమస్యలపై పురపాలక సంఘ కార్యాలయంలో అధికార యంత్రాంగంతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులతో మాట్లాడుతూ శానిటేషన్ మెరుగు, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విలేకరులతో మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడడానికి అనేక రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మున్సిపల్ అధికార యంత్రంగామంతా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు కొత్త ఎస్ఎస్ ట్యాంకుతో పాటుగా, పాత ఎస్ఎస్ ట్యాంక్ అందుబాటులోకి రావడంతో.6.5 మిలియన్ లీటర్ల నీటిని నిల్వ చేసే వేసులుబాటు లభించిందన్నారు. రాబోవు మూడు నెలలు ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. రాబోవు రోజుల్లో గుడివాడలో ట్యాంకర్లు లేకుండా ప్రజలకు త్రాగునీరు అందించడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం, రోడ్ల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. త్వరలో గుడివాడలో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. రాష్ట్రం నుంచే కాక కేంద్రం నుంచి కూడా నిధులు సాధించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నామన్నారు. గుడివాడ అభివృద్ధిపై రాబోవు రోజుల్లో ప్రజలు శుభవార్త వింటారని ఎమ్మెల్యే రాము చెప్పారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ప్రజల సహకారంతో స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు కృషి చేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, అసిస్టెంట్ కమిషనర్ పీ. శ్రీనివాసరావు, ఎ.సి.పీ వి. ఏసుబాబు ,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రసాద్, డీఈలు వరప్రసాద్,సతీష్ చంద్ర,శివాజీ, ఏ. ఈలు షేక్ రఫీ ,రాజేష్,మేనేజర్ జీ.టి నాయుడు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పాతికేళ్ల బిఆర్ఎస్ రజతోత్సవ పండగకు తరలిరండి

## కల్వకుర్తి నియోజకవర్గం నుండి భారీగా తరలివచ్చే విధంగా కృషి చేయాలని ఉప్పల వెంకటేష్ గుప్తాను ఆదేశించిన కేటీఆర్



కడ్తాల్(నేటి శుభోదయ):తెలంగాణ ప్రజా గొంతుకలను ఏకం చేసి తెలంగాణ సాధనలో ముందుండి నడిపించిన బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ మన తెలంగాణ ఇంటి పండు సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా,డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఉప్పల వెంకటేష్ గుప్తా,గంప వెంకటేష్ గుప్తాలు కలుసుకొని భగవద్గీతను అందజేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ జిల్లా,ఎల్కతుర్తిలో జరిగే సభకు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు,నాయకులు,కార్యకర్తలు దండులా కదలి రావాలని గ్రామ -గ్రామాన ప్రచారం చేపట్టినట్లు తెలిపారు.ఈ మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా రజతోత్సవ సభకు సంబంధించిన గోడరాతలు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి బహిరంగ సభకు ఈ నెల 27న ప్రణాళిక బద్ధంగా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.ఈ మేరకు నియోజకవర్గంలో అవసరమైన ప్రదేశాలలో గోడరాతలు రాయిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం నుండి ప్రతి గ్రామం నుంచి బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు,అభిమానులు సొంత పార్టీ పండుగకు దండుగా కదిలి రావాలని కోరారు.కేటీఆర్ కలిసిన వారిలో బి.ఆర్.ఎస్ నాయకులు గోపాల్ నాయక్,ఓరుగంటి వెంకటరెడ్డి,గణేష్,వంశీ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా

# దోమల నివారణ మనందరి లక్ష్యం....




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా స్థాయి ర్యాలీ నీ నిజామాబాద్ పట్టణంలోని స్థానిక దుబ్బ పట్టణ ఆరోగ్య కేంద్రం నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుబ్బ ప్రాంత వీధుల్లో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమల నివారణ పై, మనందరి పంతం దోమల అంతం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం, నీటి నిల్వలను తొలగించండి, మన ఆరోగ్యం మన చేతుల్లో, దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోండి, దోమతెరలను వాడండి, లాంటి నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీనీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం దుబ్బా పట్టణ ఆరోగ్య కేంద్రం యందు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ దోమల వల్ల వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు లాంటి వ్యాధులను అరికట్టాలని సూచించారు. ఆశాలు ,ఏఎన్ఎంలు ప్రతిరోజు గృహ సందర్శనలో ఏ రకమైన జ్వరం అయినా రక్తనమోనాలు సేకరించి, మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని తెలియజేశారు. అదేవిధంగా ఫీవర్ సర్వేను నిర్వహిస్తూ ప్రతి శుక్రవారం నీటి నిల్వలను తొలగించుటకై ఫ్రైడే డ్రైడే ని నిర్వహించాలని, యాంటీ లార్వల్ మెజర్స్ ను క్రమం తప్పకుండా చేస్తూ దోమల నివారణ కై అబెట్ ,టెమీపాస్ లాంటివి స్ప్రే చేయాలన్నారు. జిల్లా కీటక జనీత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ఒక్క మలేరియా కేసు నమోదు కాలేదని మలేరియా నిర్మూలనకై పకడ్బందీ చర్యలు తీసు కుంటున్నామన్నారు. రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి ఒక్క మలేరియా కేసు నమోదు కాని మూడు జిల్లాల్లో నిజామాబాద్ ఒకటి అని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైద్యాధికారినిలు డాక్టర్ శ్రీలత ,డాక్టర్ సుసేన, డాక్టర్ శిఖరా, డాక్టర్ చంద్రకళ, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ మలేరియా అధికారి మహమ్మద్ సలీం, సబ్ యూనిట్ అధికారి గోవర్ధన్, హెచ్ ఇ ఓ లు నటరాజ్, సంతోష్, లింగారెడ్డి, నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకులు శాంతా కుమారి, స్వామి, మధుసూదన్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా అవగాహన ర్యాలీ




ముత్తారం మండల ప్రతినిధి(నేటి శుభోదయ): ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న ఆదేశాల మేరకు ముత్తారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమరేంద్ర రావు వారి సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అడవిశ్రీరాంపూర్ చౌరస్తా మీదుగా, ఎంపీడీవో ఆఫీస్ నుండి గ్రామపంచాయతీ వరకు మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్రావు మాట్లాడుతూ...ఇంటి చుట్టూ నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడాలని, ముఖ్యంగా దోమలు అభివృద్ధి చెందకుండా వారంలో రెండుసార్లు పాత నీరు అంతా పడబోసి మళ్లీ నీరు పట్టుకోవాలని, దోమలు మరియు ఈగల అభివృద్ధిని అరికట్టే చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేసీమని, ఫార్మసిస్ట్ జగదీష్, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, స్టాఫ్ నర్స్ రవళి మరియు ఝాన్సీ, హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాస్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## మంథని పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

( చేరాలరవీందర్, మంథని అర్సీ ఇంచార్జ్)



మంథని, ఏప్రిల్ -25 (నేటి శుభోదయ దినపత్రిక): మంథని పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు గా ఎల్లంకి వంశీదర్, జనరల్ సెక్రటరీ గా కేశెట్టి రమేష్, ట్రెజర్ గా రావికంటి మనోహర్ శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో పెద్దపల్లి జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు నల్మస్ ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ , కొత్త శ్రీనివాస్ గుప్తా , ఓల్లాల నాగరాజ్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ఈరోజు హైదరాబాద్ లోనీ ఆయన నివాసంలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు ముక్తకంఠంతో అందరూ ఈ దాడిని ఖండిస్తూ ఈరోజు శుక్రవారం రోజున చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించాలన్నారు ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోని పర్యటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని కండిస్తున్నాం అని అన్నారు. ఇది అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ.. ఉగ్రవాద దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని బహిరంగంగా కఠినాతి కఠినంగా శిక్షించాలనీ కలలో కూడా ఇలాంటి చర్యలు పాల్పడాలంటే వెన్నులో వణుకు పుట్టే విధంగా శిక్ష అమలు చేయాలన్నారు. కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని భారతదేశాన్ని మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. ఈ దాడిలో చాలా మంది పర్యాటకులు చనిపోయారు. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రవాదానికి మతం ఉండదని చిన్న చీమకు కూడా హాని తలపెట్ట వద్దని ఇస్లాం చెప్తుంది అన్నారు. ప్రభుత్వం ఉగ్రవాదంపై తీసుకునే ఎలాంటి చర్యపైనా అయినా సరే మా మద్దతు ఉంటుంది. మానవత్వం ఉన్నవారు ఎవరైనా సరే ఈ హేయమైన చర్యను ఖండించాల్సిందే అన్నారు

## పని గంటల పెంపుదలను కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను తిప్పికొట్టండి

టియూసిఐ మేడే పిలుపు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియూసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో 139వ మేడే పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే ఉద్యోగ, సాంఘిక భద్రత, తగిన వేతనాలు అందుతున్నాయన్నారు. మిగతా 40 కోట్ల శ్రమజీవులకు సరిపడా వేతనాలు, జీవనభద్రత లేదన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని ఆరోపించారు. మేడే స్ఫూర్తితో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని, పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తూ జిల్లాలో 139వ మేడే జరుపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న జిల్లా నాయకులు కిషన్, సాయన్న, రవి, సాయిబాబా, భాస్కరస్వామి, గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ ప్రెస్ క్లబ్‌ను అందరి ప్రెస్‌క్లబ్‌గా మార్చండి

ఎ. పి. ఎం. పి. ఎ. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్



విజయవాడ ఏప్రిల్ 25 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): విజయవాడ ప్రెస్ క్లబ్ ను ప్రభుత్వం స్వాదీనం ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్రతి ఒక్కరికి సభ్యత్వం కల్పించాలని ఏ. పి. ఎం. పి. ఎ. రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్ ఎన్. టి. ఆర్. జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ను కోరారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశా ను కలిసి విన్నవించారు. ప్రెస్ క్లబ్ అంటే అందరిదీ అని యూనియన్ ది కాదని గుర్తించాలని, ప్రెస్ క్లబ్ స్థాపించింది ఎప్పుడు, ఆ యూనియన్ పుట్టింది ఎప్పుడు నాయకులను తప్పుదోవ పట్టించడం సరికాదన్నారు. దీనిపై విచారించి అందరి ప్రెస్ క్లబ్ గా వినియోగంలోకి తేవాలని శ్రీరామ్ యాదవ్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా ను కోరారు.

# సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తాం

### – మారం జగదీశ్వర్ , ఏలూరి శ్రీనివాసరావు

### ఖమ్మంలో కదం తొక్కిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు



ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ( టిజిఈ జేఏసీ) ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన బైక్ ర్యాలీలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలి, పిఆర్సి వెంటనే అమలు చేయాలి, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని నినాదాలు చేస్తూ ఐడీఓసి నుండి టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన



ఉద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇయర్ మొదట్లోనే నెంబర్ స్టేట్మెంట్ పంపే ముందు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను మినహాయించి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని, ఉద్యోగుల సంక్షేమం బాగుంటేనే ఉద్యోగులు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చురుగ్గా పాల్గొంటారని మారం జగదీశ్వర్ అన్నారు. జేఏసీ కార్యాచరణ అంచలంచెలుగా ప్రకటించడంలోనే ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఉద్దేశం ఉన్నదని అన్నారు.

30 రోజులు నిరంతరాయంగా పనిచేస్తున్న ఉద్యోగులు తమకు రావలసిన న్యాయబద్ధంగా రావలసిన జీతాన్నే అడుగుతున్నామని ఉద్యోగులు తమ సొంత డబ్బులు దాచుకున్న జిపిఎఫ్ లోన్ పెట్టుకుంటే రెండు సంవత్సరాల అయినా రావడంలేదని దీంతో ఉద్యోగ వర్గం తీవ్ర మనోవేదనకు గురవుతుందని జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం వచ్చి 16 నెలలైనా ఇప్పటికీ మంత్రుల పేషీల్లో ఉద్యోగ సంఘ నాయకులని గుర్తించడం లేదని దీనిని బట్టి ఉద్యోగ సంఘాల పై ప్రభుత్వానికి ఎంత చిన్నచూపు ఉందో అర్థమవుతుందని మారం జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ



డియర్‌నెస్ అలవెన్స్ ( డిఏ) చెల్లింపు, బకాయిలతో సహా

5 డీఏ ల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన విధానం రూపొందించాలని, వివిధ శాఖల్లో చెల్లింపు బాకీలున్న పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం త్వరగా టిజిఈ జేఏసీ తో సమావేశము ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని



కోరారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యోగ ర్యాలీ ఉద్యోగ సదస్సుకు హాజరైన ఉద్యోగుల స్పందన చూస్తే ఉద్యోగుల్లో ఎంత అసంతృప్తి ఉందో ప్రభుత్వం గమనించాలని క్రింద స్థాయి ఉద్యోగుల నుండి జేఏసీ నాయకత్వంపై విపరీతమైన ఒత్తిడి ఉందని ఏలూరి అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ అంశంపై వ్యక్తిగత శ్రద్ధ వహించి, ఉద్యోగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మే 4వ తేదీ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తామని ఏలూరి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ మన్నెబోయిన తిరుపతి, ఖమ్మం జిల్లా టిజిఈ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో-చైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు , యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు ,టిజిఇజేఏసీ రాష్ట్ర కో- చైర్మన్ దేవరకొండ సైదులు,రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుంబూరి సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామునూరి రాజేష్, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్,జిల్లా అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామి టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ఎంపీఓస్ అసోసియేషన్ నేతలు మల్లెల రవీంద్ర ప్రసాద్, తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం



అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య,ఎస్జీపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య,పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య, డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్, , ఎస్.టి.ఎఫ్ జి .యాదగిరి, ఎస్టియు దొడ్డ వరప్రసాదరావు , తెలంగాణ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సూరంపల్లి రాంబాబు,టీజీజెఎల్ఏ సెక్రటరీ ఎం తిరుపతిరావు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, ఎస్టిఎఫ్ జనరల్ సెక్రెటరీ ఎస్ కే మన్సూర్, టీజీవోస్ హౌస్ బిల్డింగు సొసైటీ అధ్యక్షులు పి.విజయ్ కుమార్,టి.జి.ఓ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ, శ్రీదేవి టి.జి. పి.ఆర్.టి యు మట్ట శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్కు, వెంకటరమణ, అంజమ్మ డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ బి .తిరుపతిరావు, ఎన్ రమేష్ ,గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎస్వీ ప్రసాద్ కే వేణుగోపాల్ ఐ.జి.ఎస్ రాజు, ఐ. కె. పి. జె. లక్ష్మణరావు, వెంకట రామారావు, అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ భవాని, పద్మ , రఘుపతి విజయ కుమారి మల్లేశ్వరి, నాగమణి, విజయలక్ష్మి,ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే. రమణ పోలీస్ అసోసియేషన్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు సమయానుకూలంగా పరిష్కారం...

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్ భరత లక్ష్మి**

**సమస్యలను వివరించిన బార్ అధ్యక్షుడు సాయరెడ్డి**

**సమస్యలు వెంటనే పరిష్కారం.. జిల్లాజడ్జి**

**నిజామాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం.**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:(నేటి శుభోదయ): న్యాయవ్యవస్థ సాఫీగా విధులు నిర్వహించడానికి బార్ అండ్ బెంచ్ రథ చక్రాలలాంటివని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎన్ భరత లక్ష్మీ తెలిపారు. జ్యాడిషియరీ సమానస్థాయిలో పయనించడానికి అదే స్థాయిలో రెండు చక్రాలు వెళ్ళినప్పుడు మాత్రమే న్యాయసేవలకు పరిపూర్ణత చేకూరుతుందని ఆమె అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని పిపి.గంగారెడ్డి మెమోరియల్ హాల్ లో నిర్వహించిన నిజామాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రధానోపన్యాసం చేశారు. నూతన బార్ కార్యవర్గపు కాలంలో నూతనోత్సావాలే వెల్లివిరియాలని ఆమె ఆకాక్షించారు. జిల్లాకోర్టు అవసరాలకు అనుగుణంగా,వాహనాల రద్దీ,కక్షిదారుల రాకపోకలు పెరిగినందున మరింత ఖాళీ స్థలం కావలసిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ తో మాట్లాడటం జరిగిందని ప్రభుత్వ భూమి జిల్లా న్యాయవ్యవస్థకు చేకూరుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. న్యాయవాదుల సహకారంతో ఓల్డ్ సివిల్, క్రిమినల్ కేసులు,గుర్తించిన కేసులు త్వరితగతిన పరిష్కారం కాగలవని ఆమె అన్నారు. న్యాయవ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచి ముందుకు నడిపించాల్సింది న్యాయవాదులేనని ఆమె పేర్కొన్నారు. తాను నూతనంగానే బదిలీపై వచ్చానని,రాగానే నూతన బార్ అసోసియేషన్ తన సమక్షంలో కొలువుతీరడం శుభసంకేతమేనని జిల్లాజడ్జి భరత లక్ష్మీ వ్యాఖ్యానించారు. తన పదవీకాలంలో బార్ సంపూర్ణ సహాయ,సహకారాలు అందించాలని ఆమె కోరారు. బార్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి మాట్లాడుతూ కోర్టుల సంఖ్య పెరిగిందని దాంతోపాటు మోటారు వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న మూలంగా జిల్లాకోర్టు కు ఆనుకుని ఉన్న విద్యాశాఖ స్థలాన్ని పరిశీలించాలని విన్నవించారు. జిల్లాకోర్టు లో లిఫ్ట్ లు సరిగా పనిచేయని మూలంగా మూడంతస్తుల భవనం ఎక్కడం,దిగడం కష్టంగా ఉన్నదని అన్నారు. సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే పెద్దలు జిల్లాజడ్జి గారేనని ,బార్ అండ్ బెంచ్ సంబందాలలో నూతన అధ్యాయం లిఖించడానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. నూతన బార్ కార్యవర్గానికి ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తానని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి తెలిపారు. బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు కర్తవ్యాలను గుర్తు చేసుకుంటూ కార్యాచరణ తో బార్ అండ్ బెంచ్ కలిసికట్టుగా ఉండి న్యాసేవలు అందిద్దామని అన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లాజడ్జిలు శ్రీనివాస్, ఆశాలత,జూనియర్ సివిల్ జడ్జిలు ఖుష్బూ ఉపాధ్యాయ్ ,గోపికృష్ణ,శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

### కొలువుతీరిన "బార్" నూత కార్యవర్గం....

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ నియమించిన నిజామాబాద్ బార్ అడ్ హాక్ కమీటీ చైర్మన్ ఆకుల రమేష్,సభ్యులు బాస రాజేశ్వర్,నరసింహ రెడ్డి, శ్రీహరి ఆచార్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రధాన అధికారి జె.వెంకటేశ్వర్ ఎన్నికైన బార్ అధ్యక్షుడు సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజ్,ఉపాధ్యక్షులు దిలీప్,సురేష్, సంయుక్త కార్యదర్శి ఝాన్సీరాణి,కోశాధికారి నారాయణ దాసు తదితరులకు ఎన్నికైన అధికారిక ధ్రువపత్రాలు అందజేశారు.

### నూతన జడ్జిలకు స్వాగతం పలికిన" బార్"

నిజామాబాద్ అదనపు(మహిళ కోర్టు) జిల్లాజడ్జి గా నియమితులైన హరీష,సీనియర్ సివిల్ జడ్జిలు గా బదిలీపై వచ్చిన ఉదయ భాస్కర్ రావు,సాయిసుధ లకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ పూలమాలలు అందజేసి స్వాగతం పలికారు. ఆదరించండంలో, ఆదరణ చూపడంలో ఆచరశీలంగా ఉండి న్యాయస్థానాలాల పనితీరుకు బార్ అండగా ఉంటుందని బార్ అధ్యక్షుడు సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజ్ న్యాయమూర్తులకు తెలిపారు

## మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యుని జన్మదిన వేడుకలు

ఏగోలపు సంతోష్ గౌడ్




**మంథని, ఏప్రిల్ -25 ( నేటిశుభోదయ దినపత్రిక): మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు సూర్య దిశ మంథని అర్సీ ఇంచార్జ్ ఏగోలపు సంతోష్ గౌడ్ 43 వ జన్మదిన వేడుకలు మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాస్ అధ్యర్యంలో జర్నలిస్ట్ సభ్యులతో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని సనాతన ధర్మ ప్రచార కార్యదర్శి మేడగొని రాజమౌళి గౌడ్, డివిజన్ కార్య నిర్వాహక అధ్యక్షులు చేరాలరవీందర్,మాదేశి శ్రావణ్ కుమార్, నాంపల్లి శ్రీనివాస్,మంథని లక్ష్మాన్, యాక్టర్ సుభాన్ , ఆకుల రాజు పటేల్, ఆకుల వేణు పటేల్, అసంపల్లి స్వామి, అరిగేల నారాయణ గౌడ్,జర్నలిస్ట్ సభ్యులు పాల్గొన్నారు.**

## జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ను కలిసిన గుడివాడ మున్సిపల్ కమిషనర్



మచిలీపట్నం ఏప్రిల్ 25 ( అజయ్ నారగాని నేటి శుభోదయ): కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ను గుడివాడ నూతన మునిసిపల్ కమీషనర్ ఎస్. మనోహర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ కార్పొరేషన్ లో డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా గుడివాడ మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన మనోహర్ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ను కలిశారు.

# స్పోర్ట్స్ న్యూస్

## చరిత్ర సృష్టించిన యశస్వి జైస్వాల్..

# ఐపీఎల్‌లో తొలి ప్లేయర్‌గా..



రాజస్తాన్ రాయల్స్ క్రికెటర్ యశస్వి జైస్వాల్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఇంత వరకు సాధ్యం కాని రికార్డు సాధించాడు. ఎదుర్కొన్న మొదటి బంతికే మూడుసార్లు సిక్సర్ బాదిన ఏకైక బ్యాటర్‌గా అరుదైన ఘనత సాధించాడు. రాయాల్ చాలెంజర్స్ బెంగళూరు తో మ్యాచ్ సందర్భంగా జైస్వాల్ గురువారం ఈ ఫీట్ నమోదు చేశాడు. ఐపీఎల్-2025లో భాగంగా ఆర్సీబీ- రాజస్తాన్ గురువారం తలపడ్డాయి. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్తాన్.. ఆర్సీబీని తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించింది.

205 పరుగులు

ఓపెనర్లలో ఫిల్ సాల్ట్ (26) ఫర్వాలేదనిపించగా.. విరాట్ కోహ్లి (42 బంతుల్లో 70) దంచికొట్టాడు. దేవదత్ పడిక్కల్ (27 బంతుల్లో 50), టిమ్ డేవిడ్ (15 బంతుల్లో 23), జితేశ్ శర్మ (10 బంతుల్లో 20 నాటౌట్) రాణించారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో బెంగళూరు జట్టు ఐదు వికెట్ల నష్టానికి 205 పరుగుల మేర భారీ స్కోరు సాధించింది.

జైస్వాల్ విధ్వంసకర ఇన్నింగ్స్

ఇక లక్ష్య ఛేదనలో రాజస్తాన్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. రాజస్తాన్ ఇన్నింగ్స్ తొలి ఓవర్ వేసేందుకు ఆర్సీబీ సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ రంగంలోకి దిగగా.. తొలి బంతినే జైసూ సిక్సర్‌గా మలిచాడు. తద్వారా ఐపీఎల్ చరిత్రలో ఎదుర్కొన్న మొదటి బంతికే సిక్స్ కొట్టిన క్రికెటర్ల జాబితాలో ఉన్న జైసూ.. మూడుసార్లు ఈ ఘనత సాధించిన ఏకైక ఆటగాడిగా నిలిచాడు. ఇక ఈ మ్యాచ్‌లో జైస్వాల్ మొత్తంగా 19 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో ఏకంగా 49 పరుగులు రాబట్టాడు. అయితే, జోష్ హాజిల్‌వుడ్ బౌలింగ్‌లో రొమారియో షెఫర్డ్‌కు క్యాచ్ ఇవ్వడంతో అతడి అద్భుత ఇన్నింగ్స్‌కు తెరపడింది. అంతేకాదు.. రాజస్తాన్ బ్యాటింగ్ ఆర్డర్ కూడా పతనమైంది. నితీశ్ రాణా (28), రియాన్ పరాగ్ (22), ధ్రువ్ జురెల్ (47) పోరాడినా.. 20 ఓవర్లలో రాజస్తాన్ 194 పరుగులే చేయగలిగింది. దీంతో ఆర్సీబీ చేతిలో పదకొండు పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

ఐపీఎల్‌లో తొలి బంతికే సిక్సర్లు బాదిన క్రికెటర్లు

1. యశస్వి జైస్వాల్- 3
2. నమన్ ఓజా-1
3. మయాంక్ అగర్వాల్- 1
4. సునిల్ నరైన్- 1
5. విరాట్ కోహ్లి- 1
6. రాబిన్ ఊతప్ప- 1
7. ఫిల్ సాల్ట్- 1
8. ప్రియాన్ష్ ఆర్య- 1.



## పాక్ ఆటగాడికి ఆహ్వానం.. నీరజ్ చోప్రాపై ట్రోలింగ్!.. మా అమ్మ ఏం చేసింది?

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో తనపై వస్తున్న విమర్శలపై భారత స్టార్ జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ పసిడి పతక విజేత నీరజ్ చోప్రా స్పందించాడు. తనకు తన దేశం, దేశ ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశాడు. ఓ అథ్లెట్‌గా మరో అథ్లెట్‌ను తన పేరిట జరిగే ఈవెంట్‌కు రమ్మన్నానే తప్ప.. మరో ఉద్దేశం లేదని పేర్కొన్నాడు.

### నో చెప్పిన అర్షద్

అసలేం జరిగిందంటే.. కాగా మే నెల (24)లో బెంగళూరులోని శ్రీ కంఠీరవ స్టేడియంలో 'నీరజ్ చోప్రా క్లాసిక్ జావెలిన్ ఈవెంట్' జరుగనుంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ స్టార్ ఆటగాడు, ప్యారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణం నెగ్గిన అర్షద్ నదీమ్ ను ఈ టోర్నీలో పాల్గొనాల్సిందిగా నీరజ్ చోప్రా ఆహ్వానించాడు. అయితే, తాను ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌నకు సన్నద్ధమయ్యే క్రమంలో ఈ ఈవెంట్‌కు రాలేకపోతున్నానని అర్షద్ తెలిపాడు. ఇదిలా ఉంటే.. పహల్గామ్‌లో మంగళవారం పర్యాటకులపై ఉగ్రదాడి జరగగా.. భారత క్రీడా లోకం ముక్తకంఠంతో ఈ పాశవిక చర్యను ఖండించిన విషయం తెలిసిందే.

"జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడితో హృదయం విదారకంగా మారింది. బాధితులు, వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా" అని నీరజ్ చోప్రా ట్వీట్ చేశాడు. అయితే, కొంతమంది నెటిజన్లు అతడిని ట్రోల్ చేశారు. ముఖ్యంగా పాక్‌కు చెందిన అర్షద్ నదీమ్‌ను ఈవెంట్‌కు ఆహ్వానించడాన్ని తప్పుబడుతూ ద్రోహి అంటూ నీరజ్‌ను నిందించారు.

విద్వేష విషం చిమ్ముతున్నారు

ఈ నేపథ్యంలో నీరజ్ చోప్రా స్పందిస్తూ.. "సాధారణంగా నేను చాలా తక్కువగా మాట్లాడతాను. అయితే, నాకు తప్పుగా అనిపించిన విషయాలకు వ్యతిరేకంగా మాట్లాడటంలో మాత్రం వెనుకడుగు వేయను. ముఖ్యంగా దేశం పట్ల నా ప్రేమపై సందేహాలు, నా కుటుంబ గౌరవమర్యాదలకు భంగం వాటిల్లే పరిస్థితే వస్తే అస్సలు రాజీపడను.

అర్షద్ నదీమ్‌ను ఈవెంట్‌కు ఆహ్వానించడం గురించి పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. విద్వేష విషం చిమ్ముతున్నారు. అసభ్యంగా తిడుతున్నారు. మా కుటుంబాన్ని కూడా వదలడం లేదు.

ఓ అథ్లెట్‌గా మరో అథ్లెట్ అయిన అర్షద్‌కు నేను ఆహ్వానం పంపాను. అంతేగానీ అందులో వేరే ఉద్దేశాలు ఏమీ లేవు. నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్లో భాగంగా అత్యుత్తమ అథ్లెట్లను దేశానికి రప్పించి.. ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలన్న ఉద్దేశంతో మాత్రమే ఇలా చేశాం.

ఇందుకు సంబంధించి సోమవారమే అంటే.. పహల్గామ్ ఘటన కంటే ముందే సదరు అథ్లెట్లకు ఆహ్వానాలు చేరిపోయాయి. ఆ తర్వాత 48 గంటలకు ఘటన జరిగింది. నా వరకు నా దేశం, నా దేశ ప్రయోజనాలే అత్యంత ముఖ్యం. అన్నింటికంటే వాటికే నా మొదటి ప్రాధాన్యం ఉంటుంది.

### మా అమ్మ తప్పేముంది?

బాధితులు, వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. దేశం మొత్తం వారికి అండగా ఉంటుంది. జరిగిన ఘటనతో నా మనసు ఎంతో బాధపడింది. అంతకంటే ఎక్కువ ఆగ్రహాన్నీ తెప్పించింది. మన దేశం ఇందుకు తగిన సమాధానం చెప్పి.. బాధితులకు న్యాయం చేస్తుందని విశ్వసిస్తున్నా. ఓ క్రీడాకారుడిగా చాలా ఏళ్లుగా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా. అందుకు ఎంతో గర్విస్తున్నా కూడా. కానీ దేశం పట్ల నా ప్రేమను సందేహిస్తూ ఇలాంటి కామెంట్లు రావడం మనసును బాధించింది. నన్ను, నా కుటుంబానికి టార్గెట్ చేస్తున్నవాళ్లు.. మాది ఓ సాధారణ కుటుంబం అనే విషయం అర్థం చేసుకోవాలి. నా మీద మీడియాలో కూడా కొన్ని అసత్య ప్రచారాలు జరుగుతున్నాయి. నేను స్పందించననే భ్రమలో ఉన్నారేమో. మీరు చేసే అబద్ధపు ప్రచారాలు ఎన్నటికీ నిజం కావు. మా అమ్మను ఎందుకు వివాదంలోకి లాగుతున్నారో అర్థం కావడం లేదు. దాదాపు ఏడాది క్రితం తను ఓ తల్లిగా స్పందిస్తూ అమాయకంగా, స్వచ్ఛమైన మనసుతో మాట్లాడిన మాటలను కూడా వక్రీకరిస్తున్నారు. ఆరోజు మా అమ్మను ఎంతో మంది ప్రశంసించారు. మరి ఈరోజు అదే మనుషులు ఎందుకు ఇలా తనను కించపరిచేలా మాట్లాడుతున్నారు. నేను మరింత కఠినంగా శ్రమించి దేశానికి మరింత గొప్ప పేరు తెచ్చేందుకు ఎల్లవేళలా కృషి చేస్తా. జై హింద్ " అంటూ సుదీర్ఘ నోట్ షేర్ చేశాడు. దేశం పట్ల తన ప్రేమను శంకించేవారికి ఇలా గట్టిగానే కౌంటర్ ఇచ్చాడు. కాగా టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిచిన నీరజ్.. ప్యారిస్‌లో రజతంతో సరిపెట్టుకున్నాడు. ఇక ప్యారిస్‌లో అర్షద్ రికార్డు స్థాయిలో 2.97 మీటర్ల దూరం విసిరి పసిడి పతకం అందుకున్నాడు. కాగా నీరజ్- అర్షద్ టోక్యో, ప్యారిస్ విశ్వక్రీడల సమయంలో కలిసి ఫొటోలు దిగుతూ.. క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచారు. ఇక ప్యారిస్‌లో నీరజ్ తృటిలో స్వర్ణం చేజార్చుకున్నా.. అర్షద్ గెలవడం కూడా తమకు సంతోషాన్నిచ్చిందని నీరజ్ తల్లి పేర్కొన్నారు. అర్షద్ కూడా తన కుమారుడి లాంటి వాడేనని.. అతడిని దేవుడు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. అయితే, తాజా ఘటనల నేపథ్యంలో నీరజ్‌తో పాటు అతడి తల్లిని కొంతమంది దారుణంగా ట్రోల్ చేస్తున్నారు.

## క్రెడిట్ మొత్తం వాళ్లకే..

# జట్టులో గొప్ప నాయకులు ఉన్నారు.. కానీ: పాటిదార్



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఎట్టకేలకు సొంతగడ్డపై విజయం సాధించింది. ఐపీఎల్-2025 లో చిన్నస్వామి స్టేడియంలో గురువారం నాటి మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్‌ను ఓడించింది. తద్వారా ఈ సీజన్‌లో హెూం గ్రౌండ్‌లో తొలి గెలుపు నమోదు చేసి విమర్శలకు చెక్ పెట్టింది.

క్రెడిట్ మొత్తం వారికే

ఈ నేపథ్యంలో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ హర్షం వ్యక్తం చేశాడు. విజయానంతరం మాట్లాడుతూ.. "తప్పక గెలవాల్సిన మ్యాచ్ లో మేము సత్ఫలి తం రాబట్టాము. ఈరోజు వికెట్ కాస్త భిన్నంగా ఉంది. అయినా మా బౌలర్లు అద్భుతంగా రాణించారు. ఈ గెలుపులో క్రెడిట్ మొత్తం వారికే దక్కుతుంది. పదో ఓవర్ తర్వాత వారు చూపిన తెగువ అద్భుతం. ఇక ప్రత్యర్థి జట్టు బ్యాటర్లు కూడా ఎంతో చక్కగా బ్యాటింగ్ చేశారు. వాళ్లకు కూడా క్రెడిట్ ఇవ్వాల్సిందే.

గొప్ప నాయకులు ఉన్నారు.. కానీ

మేము వికెట్ల వేటలో ఉన్న వేళ మా మనసు చెప్పినట్లు విన్నాను. పరుగుల ప్రవాహానికి అడ్డుకట్ట వేసినపుడే వికెట్లు కూడా తీయగలుగుతాం. జట్టులో ఎంతో మంది గొప్ప నాయకులు ఉన్నారు. వారిచ్చే సలహాలు, సూచనలు కూడా నన్ను నేను మెరుగుపరచుకునేందుకు దోహదం చేస్తాయి. అయితే, నా ప్రణాళికలకు అనుగుణంగానే నేను ముందుకు వెళ్తాను" అని రజత్ పాటిదార్ చెప్పుకొచ్చాడు.

కోహ్లి, పడిక్కల్ ధనాధన్

కాగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో గురువారం నాటి మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్తాన్ తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్ దిగిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 205 పరుగులు సాధించింది. ఆర్సీబీ బ్యాటర్లలో విరాట్ కోహ్లి (42 బంతుల్లో 70), దేవదత్ పడిక్కల్ (27 బంతుల్లో 50), టిమ్ డేవిడ్ (15 బంతుల్లో 23), జితేశ్ శర్మ (10 బంతుల్లో 20 నాటౌట్) రాణించారు. ఇక లక్ష్య ఛేదనలో రాజస్తాన్‌కు శుభారంభం లభించింది.

జైసూ విధ్వంసం

ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 19 బంతుల్లోనే 49 పరుగులతో దుమ్మురేపాడు. అయితే, జైసూ అవుటైన తర్వాత సీన్ మారిపోయింది. అంతకుముందు.. మరో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 16 పరుగులకే నిష్క్రమించగా.. నితీశ్ రాణా(28), కెప్టెన్ రియాన్ పరాగ్ (22) నిరాశపరిచారు.

చెలరేగిన హాజిల్‌వుడ్

ఆఖర్లో వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ (34 బంతుల్లో 47) విజయంపై ఆశలు పెంచాడు. అయితే, 20 ఓవర్లు ముగిసేసరికి తొమ్మిది వికెట్లు నష్టపోయిన రాజస్తాన్ 194 పరుగుల వద్ద నిలిచిపోయింది. ఫలితంగా 11 పరుగుల తేడాతో ఆర్సీబీ చేతిలో ఓటమిపాలైంది. ఆర్సీబీ బౌలర్లలో జోష్ హాజిల్‌వుడ్ నాలుగు వికెట్ల(4/33) చెలరేగగా.. కృనాల్ పాండ్యా రెండు, భువనేశ్వర్‌కుమార్, యశ్ దయాళ్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక ఈ సీజన్‌లో ఆర్సీబీకి ఆడిన తొమ్మిది మ్యాచ్‌లలో ఇది ఆరో విజయం. ఈ నేపథ్యంలో పన్నెండు పాయింట్లతో పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. మరోవైపు.. తొమ్మిదింట ఏడు ఓడిన రాజస్తాన్ నాలుగు పాయింట్లతో ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది.

వ వాల్గా వ్ం వ్యాచ్ లో ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత క్రికెట్ దిగ్గజం సునిల్ గావస్కర్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. డెబ్బై ఎనిమిదేళ్లుగా ఒక్క మిల్లీ మీటర్ భూమి కూడా చేతులు మారలేదని.. మరో 78 వేల ఏళ్లు గడిచినా పరిస్థితి ఇలాగే ఉంటుందని ఆయన అన్నారు. మరి అలాంటప్పుడు శాంతియుత జీవనం గడవకుండా.. అమాయకుల ప్రాణాలు తీస్తే వచ్చే లాభమే మిటం టూ తీవ్రవాదులకు చురకలు అంటించారు.

### బైసరన్ లోయలో

ఉ?గ్రవాదులు, వారికి మద్దతుగా నిలిచే వారు ఇకనైనా వాస్తవాన్ని గుర్తించి.. ఇలాంటి పిరికిపంద చర్యలను చాలించాలని గావస్కర్ సూచించారు. కాగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై మంగళవారం ఉగ్రదాడి జరిగిన విషయం విదితమే. జమ్మూకశ్మీర్‌లో 'మినీ స్విట్జర్లాండ్'గా పేరుగాంచిన బైసరన్ లోయలో ఉగ్రవాదులు జరిపిన భీకర దాడిలో 26 మంది మృతి చెందారు. బాధితులకు అండగా

ఈ నేపథ్యంలో తీవ్రవాదుల చర్యను క్రీడాలోకం ముక్తకంఠంతో ఖండించింది. ఇలాంటి క్లిష్ట సమయంలో మనమంతా ఒక్కటిగా ఉండి... బాధితులకు అండగా నిలవాల్సిన అవసరముందని పలువురు క్రీడాకారులు అభిప్రాయపడ్డారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లి, బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, మహ్మద్ సిరాజ్, సురేశ్ రైనా, హర్భజన్ సింగ్, పార్థివ్ పటేల్, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, అనీల్ కుంబ్లే, రవిశాస్త్రి, శ్రీవత్స గోస్వామి, టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ బాక్సర్ విజేందర్ సింగ్, స్టార్ షట్లర్ పీవీ సింధు, సైనా నెహ్వాల్, జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా, షూటర్ అభినవ్ బింద్రా, బాక్సర్ నిఖత్ జరీన్, పీఆర్ శ్రీజేశ్ తదితరులు ఉగ్రవాదుల దాడిని ఖండించారు. అంతేకాదు.. పాకిస్తాన్‌తో క్రీడా సంబంధాలు ఎప్పటికీ పునరుద్ధరించకూడదని పలువురు ప్లేయర్లు పేర్కొన్నారు. ఇక ఈ ఘటనపై సునిల్ గావస్కర్ టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడుతూ.. "ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితులు, వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. భారతీయులందరిపై దీని ప్రభావం ఉంటుంది.

### మరో 78 వేల ఏళ్లు గడిచినా ఇదే పరిస్థితి

దుశ్చర్యలకు పాల్పడేవారిని, వారికి మద్దతునిచ్చే వారిని నేను ఒకే ఒక్క ప్రశ్న అడగాలనుకుంటున్నా.. ఇలాంటి పనుల వల్ల మీరు ఏం సాధించారు? ఇకపై ఏం సాధిస్తారు.గత 78 ఏళ్లుగా ఒక్క మిల్లీ మీటర్ భూభాగం కూడా చేతులు మారలేదు. మరో 78 వేల ఏళ్లు గడిచినా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాదు. మరి అలాంటపుడు శాంతి యుతంగా జీవిస్తూ.. దేశాభివృద్ధిపైన దృష్టి పెట్టడం మంచిది కదా! దయచేసి ఇకనైనా పిరికిపంద చర్యలు మానుకుని.. బుద్ధిగా ఉండండి" అని ఉగ్రవాదులకు హితవు పలికారు.

## మీరేం సాధించారు?.. మరో 78 వేల ఏళ్లైనా ఇదే పరిస్థితి: గావస్కర్ ఫైర్




## ఐపీఎల్ చీర్ గర్ల్స్‌కు జీతం ఎంత ఉంటుందో తెలుసా?

: ఐపీఎల్‌లో చీర్ లీడర్లు (గర్ల్స్) లక్షల రూపాయలు సంపాదిస్తారు. కానీ ఒక మ్యాచ్‌కు చీర్లీడర్‌కు ఎంత డబ్బు వస్తుందో తెలుసా? వారికి అంపైర్ కంటే ఎక్కువ డబ్బు వస్తుందా లేక తక్కువనా, రండి తెలుసుకుందాం.

అంపైర్ లేదా చీర్లీడర్లు ఎవరికి ఎక్కువ డబ్బు వస్తుంది?

ఐపీఎల్‌లో ప్రతి సంవత్సరం అన్ని జట్లు చీర్లీడర్లను నియమిస్తాయి. దీనికి లక్షల రూపాయలు ఖర్చవుతాయి. కానీ ఫ్యాన్స్ ఒక మ్యాచ్‌కు చీర్లీడర్లకు ఎంత డబ్బు వస్తుందో తెలుసుకోవాలనుకుంటారు. అలాగే అంపైర్‌కు వారి కంటే తక్కువ లేదా ఎక్కువ డబ్బు వస్తుందా? అనే దాన్ని కూడా తెలుసుకుందాం.

ఒక మ్యాచ్‌లో ఎంత సంపాదన?

ఐపీఎల్‌లో చీర్లీడర్లు 2 నుంచి 4 లక్షల రూపాయల వరకు సంపాదించవచ్చు. రిపోర్టుల ప్రకారం.. ఒక మ్యాచ్‌కు వారికి 12,000 నుంచి 25,000 రూపాయల వరకు చెల్లిస్తారు.

### కేకేఆర్ అత్యధిక డబ్బు ఇస్తుంది

కోల్‌కతా నైట్ రైడర్స్ తన చీర్లీడర్లకు అత్యధిక డబ్బు ఇస్తుంది. కేకేఆర్ ఒక మ్యాచ్‌కు చీర్లీడర్‌కు 25,000 రూపాయలు చెల్లిస్తుంది. ఈ లెక్కన చూస్తే మొత్తం సీజన్‌లో వారికి 3.2 లక్షల రూపాయల వరకు వస్తాయి.

### చీర్లీడర్లకు ఇతర ఖర్చులు

ఇంకా చీర్లీడర్లకు ట్రావెల్, ఫుడ్ ఇతర ఖర్చులను జట్టు భరిస్తుంది.ఒక మ్యాచ్‌కు అంపైర్‌కు ఎంత డబ్బు వస్తుంది? అంపైర్‌లకు ఒక మ్యాచ్‌కు అంపైర్‌లకు 3.4 లక్షల రూపాయల జీతం లభిస్తుంది. ప్లేఆఫ్‌లలో 5 లక్షల రూపాయలు, ఫైనల్‌లో 7 లక్షల రూపాయలు చెల్లిస్తారు. అంపైర్‌లకు చీర్లీడర్ల కంటే ఒక మ్యాచ్‌కు గణనీయంగా ఎక్కువ డబ్బు లభిస్తుంది.





# సినిమా చిత్రం




## మూవీ రివ్యూ : సారంగపాణి జాతకం

**తెలుగులో తెలుగుదనంతో సినిమాలు తీసే.. మంచి అభిరుచి ఉన్న దర్శకుల్లో ఇంద్రగంటి మోహనకృష్ణ ఒకరు.**

**మూవీ రివ్యూ : సారంగపాణి జాతకం**

**'సారంగపాణి జాతకం' మూవీ రివ్యూ**

**నటీనటులు: ప్రియదర్శి-రూప కొడవయూర్-వెన్నెల కిషోర్-నరేష్-అవసరాల శ్రీనివాస్-హర్ష చెముడు-తనికెళ్ల భరణి-శివన్నారాయణ-రాజా చెంబోలు-వడ్లమాని శ్రీనివాస్-ప్రదీప్ రుద్ర తదితరులు**

**సంగీతం: వివేక్ సాగర్**

**ఛాయాగ్రహణం: పి.జి.విందా**

**నిర్మాత: శివలెంక కృష్ణప్రసాద్**

రచన-దర్శకత్వం: ఇంద్రగంటి మోహనకృష్ణ తెలుగులో తెలుగుదనంతో సినిమాలు తీసే.. మంచి అభిరుచి ఉన్న దర్శకుల్లో ఇంద్రగంటి మోహనకృష్ణ ఒకరు. ఓవైపు కమెడియన్ గా రాణిస్తూనే.. మరోవైపు కథానాయకుడిగానూ మంచి సినిమాలు చేస్తున్న ప్రియదర్శి ప్రధాన పాత్రలో ఇంద్రగంటి రూపొందించిన చిత్రం.. సారంగపాణి జాతకం. చక్కటి ప్రోమోలతో ఆకట్టుకున్న ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.

కథ: సారంగపాణి ఒక కార్ షోరూంలో సేల్స్ మన్. తనకు ఆఫీసులో మంచి పేరుంటుంది. అతను ఎంతో ఇష్టపడే మైథిలి తనే వచ్చి సారంగపాణికి ఐలవ్యూ చెబుతుంది. దీంతో అతను గాల్లో తేలిపోతాడు. ఇరు కుటుంబాల అంగీకారంతో వీరి పెళ్లికి రంగం సిద్ధమవుతుంది. కానీ జాతకాల పిచ్చి ఉన్న సారంగపాణి.. ఒక జ్యోతిష్యుడు చెప్పిన మాటతో పెళ్లికి బ్రేక్ వేసేస్తాడు. తానొక హత్య చేస్తానని చేతి రేఖలో ఉందని నమ్మి దానికి తనొక పరిష్కార మార్గం ఎంచుకుంటాడు. ఆ మార్గంలో వెళ్లేసరికి అతడికి లేని పోని సమస్యలు మొదలవుతాయి. ఇంతకీ అతను ఎంచుకున్న ఆ మార్గం ఏంటి.. అందులో అతను అనుకున్నది సాధించాడా.. చివరికి మైథిలితో అతడి పెళ్లి జరిగిందా లేదా అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ:

'సారంగపాణి'లో కీలకమైన ఓ పాత్ర పేరు.. అహోబిలం. ఆయన నడిపే హోటల్ పేరు.. 'అహోటల్'. ఆ అహోబిలాన్ని టెర్రస్ మీది నుంచి తోసి చంపేయమని హీరోకు చెబుతూ.. "అదిగో అహో..బిలంలో పడ్డానికి రెడీగా ఉన్నాడు" అంటుంది ఓ పాత్ర. 'సారంగపాణి జాతకం'లో ఇంద్రగంటి మోహనకృష్ణ చమత్కారం ఎలా ఉంటుందో చెప్పానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. తెలుగు ఎంత అందమైన.. అద్భుతమైన భాషో.. దాని మీద పట్టుంటే మాటలతో ఎంత గారడీ చేయొచ్చో చెప్పడానికి 'సారంగపాణి జాతకం' ఓ గొప్ప ఉదాహరణ. ఐతే కానీ ఈ సినిమాలో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గది ఆ మాటల గారడీ మాత్రమే కావడమే ప్రతికూలాంశం. కథలో కూడా బలమైన విషయం ఉండి.. ప్రేక్షకుడి అంచనాకు అందని కథనం తోడై ఉంటే.. 'సారంగపాణి జాతకం' చాలా ప్రత్యేకమైన సినిమా అయ్యుండేది. చాలా చిన్న పాయింట్ పట్టుకుని మరీ సాగదీయడం వల్ల ఈ సినిమా పూర్తి సంతృప్తినివ్వదు. కానీ కథాకథనాల సంగతి వదిలేసి.. ఏమాత్రం అసభ్యత లేకుండా.. పూర్తిగా తెలుగుదనంతో కూడా కూడిన చక్కటి హాస్య సన్నివేశాలు చూడాలనుకుంటే మాత్రం 'సారంగపాణి జాతకం' మంచి ఛాయిస్. 'సారంగపాణి జాతకం' అని టైటిల్ పెట్టి.. హీరోను జాతకాల పిచ్చోడిగా చూపించారంటేనే.. ఈ కథ ఎలా సాగొచ్చు అన్నదానిపై ఒక అంచనా వచ్చేస్తుంది. జాతకాల మీద అతి నమ్మకంతో లేని పోని కష్టాలు కొని తెచ్చుకుని.. చివరికి లెంపలేసుకోవడంతో ఈ కథకు శుభం కార్డు పడుతుందని ఈజీగా చెప్పేయొచ్చు. ఈ అంచనాకు భిన్నంగా ఏమీ కథను నడిపించలేదు ఇంద్రగంటి మోహనకృష్ణ. సాఫీగా సాగిపోతున్న జీవితాన్ని జాతకాల పిచ్చితో హీరో నరకప్రాయం చేసుకుంటుంటే.. చూడ్డానికి చికాగ్గానే అనిపిస్తుంది. కానీ పాత్రల తాలూకు ఈ మూర?త్వాన్నే ఆసరాగా చేసుకుని కామెడీ పండించడానికి అవకాశముంటుంది. ఇంద్రగంటి అదే చేశాడు. తన జాతకంలో హత్య చేసే రేఖ ఉందని.. తనకు తానుగా ఓ దుష్టసంహారం చేసి ఈ సమస్య నుంచి బయటపడాలని హీరో చేసే ప్రయత్నాలు ఫన్నీగా అనిపిస్తాయి. తన జాతకంలో ఉన్న దోషాన్ని కవర్ చేయడం కోసం హీరో వేసే ఎత్తుగడలు.. అవి బెడిసికొట్టి అతను పడే పాట్ల నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను బాగానే నవ్విస్తాయి. ఐతే ఒక దశ దాటాక హీరో ప్రవర్తన శ్రుతి మించడం.. అతడి మూర?త్వం పరాకాష్టకు చేరడంతో ప్రేక్షకులకు ఉక్కపోత తప్పదు. ద్వితీయార్ధంలో సన్నివేశాలు మరీ సిల్లీగా.. ఇల్లాజికల్ గా సాగుతాయి. అక్కడక్కడా కామెడీ పండినా సరే.. సన్నివేశాలు లాజిక్ కు మరీ దూరంగా సాగడంతో ద్వితీయార్ధంలో కామెడీ అనుకున్నంతగా పండలేదు. ప్రతి సన్నివేశంలోనూ సంభాషణల్లో చాతుర్యానికి లోటు లేకపోయినా.. ఒక జోక్ అర్థం చేసుకునేలోపే ఇంకో జోక్ వచ్చి పడుతున్నా.. కథ మాత్రం మరీ రొటీన్ గా.. కొంత కృత్రిమంగానూ తయారై.. లాజిక్ పూర్తిగా కొండెక్కేయడంతో ఇబ్బంది తప్పదు. చివరి అరగంటలో ముఖ్య పాత్రలన్నింటినీ ఒక చోటికి తెచ్చేసి కామెడీ ఆఫ్ ఎర్రర్స్ తో నవ్వించడానికి ఇంద్రగంటి ప్రయత్నించాడు. కొంత నవ్వుకున్నప్పటికీ.. తెరంతా మరీ కంగాళీగా తయారై మిశ్రమానుభూతి కలుగుతుంది. కథలోని ట్విస్టును.. ముగింపును ఊహించడం కష్టమేమీ కాదు. ముందే చెప్పుకున్నట్లు ఇందులో ఇంద్రగంటి సంభాషణల చాతుర్యం మాత్రం వేరే లెవెల్. ఆస్వాదించిన వాడికి ఆస్వాదించినంత అన్నట్లుంటాయి డైలాగులు. కామెడీ పేలిపోయే స్థాయిలో లేదు కానీ.. ఓ మోస్తరుగా నవ్వులు పండాయి. ఫ్యామిలీ అంతా చూసి ఎంజాయ్ చేయగలిగే క్లీన్ కామెడీతో సినిమా సాగడం ప్లస్. కథాకథనాలు బలహీనమైనప్పటికీ.. ఇది ఓసారి చూడ్డానికి ధోకా లేని టైంపాస్ కామెడీనే.

నటీనటులు: ప్రియదర్శి రూపంలో ప్రధాన పాత్రకు సరైన నటుడినే ఎంచుకున్నాడు ఇంద్రగంటి. పాత్రను అర్థం చేసుకుని అందుకు తగ్గట్లుగా బాగా నటించాడు ప్రియదర్శి. తన ఫిల్మోగ్రఫీలో ఇది మరో ప్రత్యేకమైన పాత్ర అని చెప్పొచ్చు. స్వతహాగా కమెడియన్ కాబట్టి.. కామెడీ టచ్ ఉన్న పాత్ర చేయడంలో అతనేమీ ఇబ్బంది పడలేదు. రూప కొడవయూర్ కూడా బాగా చేసింది. ఇంద్రగంటి మార్కు హీరోయిన్ పాత్రలో ఆమె సులువుగా ఒదిగిపోయింది. హీరోతో సమానమైన స్క్రీన్ టైం ఉన్న పాత్రలో వెన్నెల కిషోర్ అదరగొట్టాడు. ఈ మధ్య కాలంలో కిషోర్ బాగా నవ్వించిన పాత్రల్లో ఇదొకటి. అవసరాల శ్రీనివాస్ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో రాణించాడు. తనికెళ్ల భరణి కనిపించిన కాసేపు తన ప్రత్యేకతను చాటుకున్నారు. నరేష్.. వడ్డమాని శ్రీనివాస్.. హర్ష చెముడు.. వీళ్లంతా కామెడీ విషయంలో తలో చేయి వేశారు. రాజా చెంబోలుది మామూలు పాత్రే.

సాంకేతిక వర్గం: వివేక్ సాగర్ రెండు పాటల్లో తన ముద్రను చూపించాడు. 'సారంగా..' పాట వినసొంపుగా.. హుషారుగా సాగింది. ఇంకో పాట కూడా బాగుంది. ఐతే పాటలకు అంత ప్రాధాన్యమున్న కథ కాదిది. వివేక్ నేపథ్య సంగీతం సినిమా శైలికి తగ్గట్లుగా సాగింది. పి.జి.విందా విజువల్స్ కంటికి ఇంపుగా కనిపిస్తాయి. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. చిన్న సినిమా అనే ఫీలింగ్ రాకుండా రిచ్ గా తీశారు నిర్మాత. ఇక ఇంద్రగంటి కథా రచయితగా నిరాశపరిచినా.. సంభాషణల్లో మాత్రం మెరుపులు మెరిపించాడు. "వాడు ఆల్ఫా మేల్ ఏంటమ్మా.. అల్పుడైతేనూ".. లాంటి చమక్కులు సినిమాలో బోలెడున్నాయి. మనసు పెట్టి విని ఆస్వాదించకపోతే..

సన్నివేశాల వేగంలో కొట్టుకుపోయే మెరుపులు చాలానే ఉన్నాయి. ఐతే ఇంద్రగంటి ఎంచుకున్న కథే మరీ పలుచగా అనిపిస్తుంది. చిన్న పాయింట్ పట్టుకుని మరీ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. కథలో పెద్దగా మలుపులు లేకపోవడం మైనస్. కానీ కామెడీ సన్నివేశాలను.. డైలాగులను ఎంజాయ్ చేయడం మొదలుపెడితే కథ సంగతి పెద్దగా పట్టింపు ఉండకపోవచ్చు.

చివరగా:

సారంగపాణి జాతకం.. సగటు కథలో సరదాగా కాసేపు

రేటింగ్- 2.5/5






## వరుణ్ డిజాస్టర్ మూవీ.. వెబ్ సిరీస్ గా వస్తుందా?

టాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ తేజ్ గురించి అందరికీ తెలిసిందే. మెగా కాంపౌండ్ నుంచి వచ్చిన ప్రిన్స్.. తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. వైవిధ్యమైన ప్రాజెక్టులకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచారు. కానీ కొంత కాలంగా సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఎందుకో గానీ.. ఆయన సినిమాలు క్లిక్ అవ్వడం లేదు. గత ఏడాది రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన వరుణ్.. అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయారు. అందులో ఒకటైన మట్కా సినిమాలో ఆయన వివిధ భిన్నమైన రోల్స్ లో సందడి చేశారు. బాక్సాఫీస్ వద్ద సినిమా డిజాస్టర్ గా మారినా.. వరుణ్ తేజ్ మాత్రం తన లుక్స్ అండ్ యాక్టింగ్ టాలెంట్ తో అలరించారని చెప్పాలి. అయితే మట్కా మూవీ కోసం ఇప్పుడెందుకు చర్చ అనుకుంటున్నారా? నిజానికి.. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా ఆయన తాను నటిస్తున్న మట్కా కింగ్ వెబ్ సిరీస్ షూటింగ్ ను పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఓ కేక్ తో పాటు రెడ్ క్లాత్ ఉన్న పిక్ ను షేర్ చేశారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవ్వనున్న ఆ సిరీస్ కు సైరత్ ఫేమ్ నాగరాజ్ మంజులే దర్శకత్వం వహిస్తున్నారు. సిద్ధార్థ్ రాయ్ కపూర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే మట్కా కింగ్ సిరీస్.. ముంబయిలో గ్యాంబ్లింగ్ బ్యాక్ డ్రాప్ తో తీస్తున్నట్లు తెలుస్తోంది. 60స్ కాలం నాటి కథతో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో మట్కా కింగ్ సిరీస్ కథాంశం.. వరుణ్ మట్కా స్టోరీలా అనిపిస్తుందని చెప్పాలి. అయితే అప్పుడు డిజాస్టర్ అయిన మట్కా మూవీ.. ఇప్పుడు ఓటీటీలో సిరీస్ రూపంలో తీసుకొస్తున్నారా అని నెటిజన్లు క్వశ్చన్ చేస్తున్నారు. మట్కా స్టోరీ లైన్ తీసుకుని కొత్తగా తీశారేమోనని ఇంకొందరు మూవీ లవర్స్ కామెంట్స్ పెడుతున్నారు. అయితే నాగరాజ్ మంజులే మంచి టాలెంట్ ఉన్న డైరెక్టర్ అన్న విషయం తెలిసిందే. బెస్ట్ అవుట్ పుట్ ఇవ్వడానికి ట్రై చేస్తుంటారు. విజయ్ వర్మ తన యాక్టింగ్ తో ఎప్పుడూ మెప్పిస్తుంటారు. ఆయనతోపాటు సిరీస్ లో గుల్షన్ గ్రోవర్, కృతికా కమ్రా, సాయి తమ్హంకర్ సహా పలువురు ఉన్నారు. మరి మట్కా కింగ్ వెబ్ సిరీస్ ఎలా ఉంటుందో.. ప్రేక్షకులను మెప్పిస్తుందో లేదో వేచి చూడాలి.




## శివనామస్మరణ తో ఇండియా మోతెక్కాల్సిందే!








శివయ్యపై సినిమాలు కొత్తేం కాదు. శివుడిపై నాటి రోజుల్లో ఎన్నోహిట్ చిత్రాలున్నాయి. ఆ తర్వాత కాలంలో ట్రెండ్ కు తగ్గట్టు శివయ్యపై సినిమాలొచ్చాయి. అయితే ఇప్పుడు మరింత అడ్వాన్స్ గా శివనాస్మరణను టాలీవుడ్ ఎన్ క్యాష్ చేసుకుంటుంది. పౌరాణిక-ఫాంటసీ చిత్రాలు ట్రెండ్ గా మారడంతో? శివయ్యను ఎక్కువగా హైలెట్ చేస్తున్నారు. ఇటీవలే తమన్నా నటించిన - ఓదెల2 - అలాంటి కాన్సెప్ట్ తోనే తెరకెక్కింది. అలాగే - శివం భజే - శివుడు కీలకంగా రూపొందింది. ఈ రెండు ఈ మధ్య కాలంలో రిలీజ్ అయి మంచి ఫలితాలు సాధించాయి. తాజాగా పాన్ ఇండియాలో శివ నామస్మరణకు రంగం సిద్ధమవుతోంది. మంచు విష్ణు ప్రతిష్టాత్మకంగా - కన్నప్ప - ప్రాజెక్ట్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. మంచు ఫ్యామిలీకి ఈ సినిమా ఓ డ్రీమ్ ప్రాజెక్ట్. ఎంతో కాలంగా కన్నప్ప తీయాలని ప్లాన్ చేసుకుని చిరవిగా ఈ ఏడాది రిలీజ్ కి రెడీ అవుతోంది. ఇందులో శివుని భక్తుడు కన్నప్ప కథ ఆధారంగా తెరకెక్కింది. భారీ కాన్వాస్ పై రూపొందుతున్న చిత్ర మిది. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, మోహన్ బాబు, మధు ప్రీతి ముకుందన్ లాంటి స్టార్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాకు పాజిటివ్ బజ్ మొదలైంది. సిజీ పనులు ఆలస్యమవుతోన్న నేపథ్యంలో రిలీజ్ డిలే అవుతోంది. జూన్ 27న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అలాగే పాన్ ఇండియాలో నటసింహ బాలకృష్ణ నటిస్తోన్న %-%అఖండ2 - మరింత ప్రతిష్టాత్మకంగా రిలీజ్ అవుతుంది. బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తోన్న చిత్రంలో బాలయ్య అఘోరిపాత్రలో విశ్వరూపం చూపించబోతున్నారు. ప్రత్యేకంగా కుంభమేళా కూడా కలిసి రావడంతో? అక్కడ సన్నివేశాలు సినిమాకు హైలైట్ గా ఉంటాయని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. అఘోర పాత్రలో బాలయ్య నట విశ్వరూపం చూపిస్తారని అంచనాలు భారీగా ఉన్నాయి. అలాగే సుధీర్ బాబు హీరోగా నటించిన జటాధర కూడా శివుడి కాన్సెప్ట్ ని ఆధారంగా చేసుకునే తెరకెక్కించారు. ఇంకా యంగ్ హీరోలు సాయి శ్రీనివాస్ నటిస్తోన్న - హైంధవ -, అరవింద్ కృష్ణ నటిస్తోన్న - ఎ మాస్టర్ పీస్ - శివుడి కథ ఆధారంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.

## ఆ రూ.2500 చెక్ బౌన్స్ : నాని

నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'హిట్ 3' సినిమా విడుదలకు సిద్ధం అయింది. శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్ 1, హిట్ 2 సినిమాలు సక్సెస్ అయిన నేపథ్యంలో హిట్ 3 పై అంచనాలు భారీగా ఉన్నాయి. మొదటి హిట్‌లో విశ్వక్ సేన్ నటించగా, రెండో హిట్‌లో అడవి శేష్ నటించారు. ఆ రెండు సినిమాలను మించి, కంటెంట్ విషయంలో నెవ్వర్ బిఫోర్ అనే విధంగా హిట్ 3 ఉంటుందనే నమ్మకంను దర్శకుడు శైలేష్ కొలను ఇటీవల ఒక సందర్భంగా చెప్పుకొచ్చాడు. ఈ సినిమాలో హీరోగా నటించడంతో పాటు నాని ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరించడం విశేషం. అందుకే ఈ సినిమాపై అంచనాలు మరింత ఉన్నాయి. హిట్ 3 సినిమా షూటింగ్ ప్రారంభం అయిన సమయంలో విడుదల చేసిన వీడియోతో అంచనాలు ఆకాశానికి పెరిగిన విషయం తెల్సిందే. హిట్ ప్రాంచైజీలో మరిన్ని సినిమాలు వచ్చే విధంగా, ప్రతి ప్రాంచైజీ సినిమాపై అంచనాలు పెంచే విధంగా హిట్ 3 ఉంటుంది అంటూ మేకర్స్ బలంగా చెబుతున్నారు. నాని ఈ సినిమాలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గానే కాకుండా, ఇప్పటి వరకు కనిపించని వైవిధ్యభరిత పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ సన్నివేశాలు ఎక్కువ అయ్యాయని, హింస మరీ ఎక్కువ ఉందని స్వయంగా చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. హిట్ 3 పై చాలా నమ్మకంతో ఉన్న నాని ఆ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాని మాట్లాడుతూ... హిట్ 3 లో విశ్వక్ సేన్, అడవి శేష్ ఉన్నారా? లేరా? అనే విషయాలను చెప్పలేను. కానీ సినిమాలో చాలా సస్పెన్స్ ఎలిమెంట్స్ ఉంటాయి. కొన్ని సస్పెన్స్ ఎలిమెంట్స్‌కి షాక్ అవుతారు. హిట్ 3 అందరికీ నచ్చే విధంగా ఉంటుందని నాని చెప్పుకొచ్చాడు. మెగాస్టార్ చిరంజీవి గారు నన్ను నమ్మి.. నా బ్యానర్‌లో సినిమాను చేసేందుకు ఒప్పుకోవడం గొప్ప విషయం. ఆయన ప్రశంసలు నాకు ప్రపంచంలోనే అతి పెద్ద అవార్డ్. ఆయన సినీ కెరీర్ 75 శాతం పూర్తి అయిన తర్వాత నేను ఇండస్ట్రీలో అడుగు పెట్టాను. అలాంటి గొప్ప నటుడు నన్ను నమ్మడంను ఎప్పటికీ మరచిపోలేను అన్నాడు. యాంకర్ సుమతో జరిపిన చిట్ చాట్‌లో నాని ఇంకా పలు విషయాలను చెప్పుకొచ్చాడు. అష్టా చమ్మా సినిమాతోనే నేను ఇండస్ట్రీలో అడుగు పెట్టలేదు. అంతకు ముందు నుంచే నేను ఏడు ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నాను. ఆ కష్టం చాలా ఉంటుంది. నాకు ఇండస్ట్రీలో వచ్చిన మొదటి శాలరీ రూ.4000 లు. అంతకు ముందు ఒక సినిమాకు వర్క్ చేసినందుకు గాను రూ.2500 చెక్ ఇచ్చారు. ఆ చెక్‌ను బ్యాంక్‌లో వేసిన సమయంలో బౌన్స్ అయింది. నా మొదటి పారితోషికంకు సంబంధించిన ఆ బౌన్స్ చెక్ ఇప్పటికీ నా వద్ద ఉంది. ఆ చెక్ ద్వారా డబ్బులు రాకున్నా నాకు అదో గుర్తుగా ఉందని నాని సరదాగా చెప్పుకొచ్చాడు. ఇండస్ట్రీలో తాను అందుకున్న మొదటి శాలరీ రూ.4000 లు కాగా, నిర్మాతగా తాను ఇచ్చిన మొదటి చెక్ ఎంత అంటే మాత్రం నాని గుర్తు లేదని సమాధానం దాటవేశాడు. హిట్ 3 తర్వాత నాని 'ది ప్యారడైజ్' సినిమాతో ప్రనేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆ సినిమా గురించి ప్రశ్నించిన సమయంలో నాని స్పందిస్తూ... అది చాలా డిఫరెంట్ సినిమా. ఇప్పటి వరకు అలాంటి సినిమా రాలేదని కచ్చితంగా చెప్పగలను అన్నాడు. ఈ రెండు సినిమాలతో నాని ఇండస్ట్రీలో పది మెట్లు పైకి ఎక్కుతాడని అభిమానులు చాలా నమ్మకంగా ఉన్నారు.



## శ్రీవల్లి లేని పుష్పని జనాలు చూస్తారా..?

సుకుమార్ అల్లు అర్జున్ కాంబినేషన్ లో వచ్చిన పుష్ప రెండు భాగాలు రికార్డులు సృష్టించాయి. పుష్ప 1 ఒక రేంజ్ లో సక్సెస్ కాగా పుష్ప 2 పాన్ ఇండియా రికార్డులు కొల్లగొట్టింది. అల్లు అర్జున్ పూనకాలు తెప్పించే పర్ఫార్మెన్స్ పార్ట్ 1 కే నేషనల్ అవార్డ్ వచ్చేలా చేయగా పుష్ప 2 సినిమాతో కూడా మరోసారి అవార్డ్ గ్యారెంటీ అనిపించేశాడు. ఇక పుష్ప రెండు భాగాల్లో రష్మిక కూడా అదరగొట్టేసింది.శ్రీవల్లి పాత్రలో అమ్మడి యాక్టింగ్ సూపర్ అనిపించేసింది. ముఖ్యంగా పుష్ప 2 లో ఒక లెంగ్త్ డైలాగ్ లో అదరగొట్టేసింది రష్మిక. అంతేనా సాంగ్స్ లో అల్లు అర్జున్ కి ధీటుగా డ్యాన్స్ తో ఇంప్రెస్ చేసింది రష్మిక. ఐతే పుష్ప 2 చివర్లో పాత్రలన్నిటినీ ముగించేశాడు సుకుమార్. ఫ్యామిలీని మొత్తం బ్లాస్టింగ్ లో లేపేశారు. కేవలం పుష్ప రాజ్ ఒక్కడే మిగులుతాడు.మిగతా కథ అంతా అంటే పార్ట్ 3 అంతా కూడా అల్లు అర్జున్ ఒక్కడే నడిపిస్తాడు. పుష్ప పార్ట్ 3 ర్యాంపేజ్ లో శ్రీవల్లి కూడా ఉండటం కష్టమని చెప్పొచ్చు. సో హీరోయిన్ పాత్ర మూడో భాగం లో ఉండే ఛాన్స్ లేదు. ఒకవేళ పుష్ప 3 లో కొత్త హీరోయిన్ ని ఎవరినైనా తీసుకుంటాడా అన్నది తెలియాల్సి ఉంది. పుష్ప 3 విషయంలో సుకుమార్ ఆలోచన ఏంటి అతను ఏం చేయాలని అనుకుంటున్నాడు అన్నది తెలియాల్సి ఉంది. పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ అట్లీ తో సినిమా లాక్ చేసుకున్నాడు. ఈ సినిమా రెండేళ్లలో పూర్తి చేసి ఆ తర్వాత పుష్ప 3 కి రెడీ అయ్యేలా షెడ్యూల్ ప్లాన్ చేసుకున్నాడు. పుష్ప 2 టైం లోనే పుష్ప 3 కి దాచిన రష్ అంతా అలానే ఉంది. ఈలోగా సుకుమార్ కూడా రాం చరణ్ తో ఒక సినిమా ప్లానింగ్ లో ఉన్నాడు. మరి పుష్ప 3 కోసం ఆడియన్స్ ని వెయిటింగ్ చేయించేలా ఉన్నారు ఈ టీం. ఆమధ్య ఒక ఈవెంట్ లో 2028 లో పుష్ప 3 వస్తుందని నిర్మాత అన్నారు. కానీ అది సాధ్యం అయ్యే పరిస్థితి కనిపించట్లేదు.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499